సాహితీ గత వారంరోజులపై విహంగ వీక్షణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-10-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 255, పేజీలు : 10+4 వెల : 6.50




## పూల పండుగకు ముస్తాబైన తెలంగాణ

6లో

నేటినుంచి 9 రోజులు బతుకమ్మ సంబురాలు

---

## పోల్ పోరు

### రాహుల్, ప్రియాంక 18న కొండగట్టు రాక



### ఆంజనేయస్వామి దర్శనానంతరం ప్రచారానికి శ్రీకారం

**మల్యాల (జగిత్యాల జిల్లా) ప్రభాత వార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేడి రగులుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వానికి జాతీయ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పర్యటనకు ముహుర్తం ఖరారైనట్లు తెలిసింది. ఈనెల 18న రాహుల్‌తో పాటుగా ప్రియాంక గాంధీ సైతం రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం పాల్గొనేందుకు వస్తున్నట్లు ఇందుకు వేదికగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి వారి ఆలయానికి వచ్చి స్వామివారి సన్నిదీలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం అక్కడి నుండే పార్టీ ప్రచార కార్యక్రమానికి పచ్చ జెండా ఊపనున్నట్లు తెలిసింది. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీ ఎఐసిసి కార్యదర్శి సుశాంకమిస్టర్‌తో పాటుగా ≫2



### కాంగ్రెస్‌కు పొన్నాల రాజీనామా

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ మొట్టమొదటి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య శుక్రవారం పార్టీ ప్రాథమిక సభ్యత్వంకు రాజీనామా చేశారు. అవమానాలు ఎన్నో ఎదుర్కొన్నా ఇక భరించ లేకపోతున్నా అంటూ భావోద్వేగంతో విలేకరులకు రాజీనామాలేఖను విడుదల చేశారు. అభ్యర్థుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపిస్తూ ఆయన పార్టీని వీడారు. - వివరాలు '6'లో

### ముహూర్తం చూసి ముందుకు..

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీలో పోటీ చేసే రాజకీయ పార్టీల అభ్యర్థులు, నేతలు ఆధ్యాత్మిక బాట పడుతున్నారు. ఇప్పటికే టికెట్లు ఖరారైన అభ్యర్థులు గెలుపొందేలా అనుగ్రహించాలని... టికెట్ల రేసులో ఉన్న నేతలు అధిష్టానం తమకే టికెట్ ఇవ్వాలని తమ ఇష్ట దైవాలను ప్రార్థిస్తున్నారు. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించగా, వారంతా దైవ దర్శనాలకు క్యూ కడుతున్నారు. కొందరు తిరుపతి వెంకన్న దగ్గరికి వెళుతుండగా మరికొందరు తమకు సెంటిమెంట్‌గా భావించే దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా గెలిపించు దేవుడా..గెలిచిన తరువాత వచ్చి మొక్కులు తీర్చుకుంటా అని వేడుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థుల పేర్లను ప్రకటించిన సమయంలో పార్టీ అధినేత, సిఎం కెసిఆర్ అభ్యర్థులు గెలిచే అవకాశాలను బట్టి అవసరమైతే మార్పులు చేర్పులు ఉంటాయని ప్రకటించారు. దీంతో తమకు టికెట్ ఖారారైనప్పటికీ ఎన్నికల నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో, ఒకవేళ నియోజకవర్గంలో తమకు వ్యతిరేకంగా ఏమైనా మార్పులు జరిగితే టికెట్ ఉంటుందో ఊడుతుందో అనే టెన్షన్‌లో ఉన్నారు. అందుకే మనోధైర్యం కోసం ఇష్టదైవాల వద్దకు వెళ్లి పూజలు చేస్తున్నారు. మంత్రి ≫2

### హాలీవుడ్ హీరో మైఖేల్ డగ్లస్‌కు సత్యజిత్‌రే అవార్డు

5లో

---

### ఇసి ఆదేశాలతో కొత్త సిపిలు, కలెక్టర్లు

# హైదరాబాద్ కొత్వాల్‌గా సందీప్ శాండిల్య



హైదరాబాద్ సిపి సందీప్ శాండిల్య

వరంగల్‌కు అంబర్ కిశోర్ ఝా, నిజామాబాద్‌కు కల్మేశ్వర్

జిల్లాలు, కమిషనరేట్లకు కొత్త ఐపిఎస్‌ల నియామకం



వరంగల్ సిపి అంబర్ కిశోర్ ఝా



నిజామాబాద్ సిపి కల్మేశ్వర్

**హైదరాబాద్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** హైదరాబాద్ నూతన పోలీసు కమిషనర్‌గా తెలంగాణ పోలీసు అకాడమి డైరక్టర్‌గా వున్న సందీప్ శాండిల్యా శుక్రవారం రాత్రి బాధ్యతలు చేబట్టారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన సి.వి ఆనంద్‌ను బుధవారం రాత్రి సర్కారు ఆకస్మికంగా బదిలీ చేయడం తెలిసిందే. ఆయన స్థానంలో సందీప్ శాండిల్యాను నియమిస్తూ శుక్రవారం సాయంత్రం చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. వెంటనే సందీప్ శాండిల్యా పోలీసు అకాడమి డైరక్టర్ బాధ్యతలను అక్కడి అధికారులకు అప్పగించి నేరుగా బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్‌కు చేరుకున్నారు. అక్కడ ఆయనకు సిటీ సాయుధ బలగం గార్డులు పోలీసు మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అదనపు పోలీసు కమిషనర్లు విక్రం సింగ్ మాన్, (శాంతి భద్రతలు), విశ్వప్రసాద్ (స్పెషల్ బ్రాంచి), పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళా హన్నా నూతన్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం సందీప్ శాండిల్యా కమాండ్ కంట్రోల్ లోని 17వ అంతస్తులో గల కొత్వాల్ కార్యాలయానికి చేరుకుని ఇంఛార్జి కొత్వాల్‌గా వున్న విక్రం సింగ్ మాన్ నుంచి బాధ్యతలు చేబట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ పోలీసు విభాగంతో తనకు మంచి అనుబంధం వుందని, తాను ఇక్కడ దక్షిణ మండల డిసిపిగానూ, నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్)గానూ పనిచేసినట్లు తెలిపారు.

**జిల్లాలు, కమిషనరేట్లకు కొత్త ఐపిఎస్‌ల నియామకం**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు హైదరాబాద్ సహా రాష్ట్రంలోని మూడు పోలీసు కమిషనరేట్ల కమిషనర్లను బదిలీ చేసిన ప్రభుత్వం వారి స్థానాల్లో ఎన్నికల సంఘం సిఫార్సుల మేరకు శుక్రవారం నాడు కొత్త వారిని నియమించింది. వరంగల్ కమిషనర్‌గా అంబర్ కిషోర్ ఝాను నియమించగా నిజామాబాద్ కమిషనర్‌గా కల్మేశ్వర్ సింగన్వార్ నియమితులయ్యారు. అంబర్ కిషోర్ ఝా ఇటీవలే హోంగార్డుల విభాగం నుంచి రాచకొండ పరిపాలనా విభాగం జాయింట్ సిపిగా బదిలీ కాగా కల్మేశ్వర్ సింగన్వార్ సైబరాబాద్ సిసిఎస్ డిసిపిగా వున్నారు. కాగా వీరితో పాటు సంగారెడ్డి ఎస్‌పిగా హైదరాబాద్‌లోని దక్షిణ.. తూర్పుమండల డిసిపిగావున్న చెన్నూరురూపేష్‌ను నియమించారు. కామారెడ్డి ఎస్‌పిగా సిధూ శర్మను, జగిత్యాలకు సన్‌ప్రీత్ సింగ్‌ను, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్‌పిగా హర్షవర్ధన్‌ను, నాగర్ కర్నూలు జిల్లా ఎస్‌పిగా గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్‌పిగా రితిరాజ్. మహబూబాబాద్ ఎస్‌పిగా డాక్టర్ పాటిల్ ≫2

---

### అభ్యర్థులే దొరకని కాంగ్రెస్

# ఎన్నికల్లో గెలుస్తుందా?



## డబ్బిచ్చినవారికే ఆ పార్టీలో టిక్కెట్లు

### బిఆర్ఎస్‌కు 88 సీట్లు రావచ్చు

### కెసిఆర్ 100 చోట్ల ప్రచారం చేస్తారు

### బిజెపికి 110 సీట్లలో డిపాజిట్లు రావు

### పొన్నాల వస్తానంటే ఇంటికి వెళ్లి ఆహ్వానిస్తా

### మీడియాతో మంత్రి కెటిఆర్ చిట్‌చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు13:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే లేరని, అలాంటి పార్టీ ఈ ఎన్నికల్లో గెలుస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతుంటే హాస్యాస్పదంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. మా అభ్యర్థులు 114 మంది ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారని, మిగతా ఐదుగురు అభ్యర్థుల పేర్లను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. కానీ కాంగ్రెస్‌కు 40 చోట్ల అభ్యర్థులే లేరు... అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ 70 చోట్ల గెలుస్తామని ఎలా చెబుతోందని ప్రశ్నించారు. శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన కెటిఆర్.. పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. పాత రంగారెడ్డి కలిపి 29 సీట్లు... ఇక్కడ 25 చోట్ల కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేరని, కాంగ్రెస్‌లో డబ్బులు ఇచ్చిన వారికే టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి టిక్కెట్లు ఇస్తున్నారని విమర్శించారు. ఈ మధ్య కూకట్‌పల్లి సీటు కోసం రూ.15 కోట్లు అడిగారని ఓ కాంగ్రెస్ నేత తనతో చెప్పారని కెటిఆర్ తెలిపారు. గతంలో తాను చెప్పినట్లే కర్ణాటకలో అక్రమ డబ్బు జమ అవుతోందని, అక్కడ స్క్వేర్ ఫీటుకు 500 వసూల్ చేస్తున్నారని, తెలంగాణకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న రూ.42 కోట్లు కాంగ్రెస్ కార్పొరేటర్ ఇంట్లో దొరికనట్లు తెలిపారు. రూ.8 కోట్లు ఇప్పటికే కొడంగల్ చేరినట్లు సమాచారం ఉందన్నారు. కాంగ్రెస్ సిద్ధాంత ప్రాతిపదికన ఎన్నికలు కొట్లాడటం లేదని, సిఎం కెసిఆర్ ఈసారి కూడా వంద స్థానాల్లో ప్రచారం చేస్తారని, నేను జిహెచ్‌ఎంసీ,సిరిసిల్లతో పాటు కామారెడ్డిలో ప్రచారం చేస్తానని తెలిపారు. మేనిఫెస్టోలో రైతులు, మహిళలు, దళితులు, గిరిజనులు, బిసిలు, మైనారిటీలు, పెన్షనర్ల ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తామని వివరిం చారు. అట్టడగు వర్గాలకు బిఆర్ఎస్ ఊత కర్రలా ≫2

## సడక్‌బంద్‌కు కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధం

3లో

---

# దేవుని మాన్యాలకు దిక్కెవరు?



### కబ్జాదారుల చెరలో కోట్ల విలువైన భూములు

### రాష్ట్రంలో 87235 ఎకరాల దేవాలయ స్థలాలు

### 13 వేలకు పైగా ఎకరాలు అన్యాక్రాంతం

### స్వాధీనం చేసుకోవాలని ట్రిబ్యునళ్లు తీర్పిచ్చినా దేవాదాయ శాఖ నిర్లక్ష్యం

### ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటే పరిరక్షణ సాధ్యమే

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** భక్తులను రక్షించే దేవుని మాన్యాలే అన్యాక్రాంతమవుతున్నాయి. దేవాలయాల పేరిటఉన్న వేలాది ఎకరాలు ప్రైవేటు వ్యక్తుల పాలిట వరంగా మారుతున్నాయి. దేవునిపై భక్తితో భక్తులు దానం చేసిన ఎకరాల కొద్దీ భూములు కొందరు బడా వ్యక్తులకు నైవేద్యమవుతున్నాయి. ప్రైవేటు వ్యక్తుల కబ్జా చెర నుంచి దేవాలయాల భూములను కాపాడాల్సిన దేవాదాయశాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా... రాష్ట్రవ్యాప్తంగా రూ.కోట్ల విలువైన భూములు ఉన్నప్పటికీ దేవాలయాలకు ఎలాంటి ఉపయోగం లేని పరిస్థితి నెలకొంది. అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 87,235 ఎకరాల దేవాలయ భూములు ఉన్నాయి. ఇందులో 24 శాతం అంటే దాదాపు 13 వేల ఎకరాల ఆక్రమణలకు గురయ్యాయి. ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చిన భూములను కూడా తిరిగి స్వాధీనం చేసుకోలేదు. దేవాలయ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన ట్రిబ్యునళ్లు సైతం అనుకూలంగా తీర్పులు ఇచ్చినప్పటికీ వాటిని కూడా ఆలయాల స్వాధీనంలోకి తీసుకురావడంలో దేవాదాయ శాఖ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇటీవల తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం ఒకసారి రెవెన్యూ రికార్డులలో దేవాలయ భూములుగా నమోదైతే అవి ఎప్పటికీ దేవాలయ భూములేనని స్పష్టమైన తీర్పు ఇచ్చింది. ఆ భూములకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరిపినా కొనుగోలుదారులు నష్టపోతారని స్పష్టం చేసింది. ఈ భూములపై ఎవరికీ ఎలాంటి హక్కులు సంక్రమించవనీ, తెలిసీ తెలియక జరిగిపోయినా దేవాదాయ శాఖ తన భూములను ఎప్పటికైనా దేవాదాయ శాఖ కొనుగోలుదారుల నుంచి స్వాధీనం చేసుకునే హక్కు కలిగి ఉంటుందని ఆదేశాలు జారీ చేసింది. కాగా, కొన్ని దశాబ్దాలుగా దేవాలయాల భూములను సాగు చేసుకుంటున్న పేద ≫7

---

### డిఎస్సీ పరీక్షలు వాయిదా

### ఎన్నికల తర్వాతే తదుపరి తేదీలు!

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయుల భర్తీ కోసం నవంబర్‌లో నిర్వహించనున్న డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్‌సీ) పరీక్షలు వాయిదా పడ్డాయి. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఉన్నందున ఈ పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు పాఠశాల విద్య శాఖ ప్రకటించింది. నవంబర్ 3న నోటిఫికేషన్‌ను జారీ చేయనుండగా.. 30న పోలింగ్ జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నవంబర్ 20నుంచి 30వరకు జరగనున్న డీఎస్‌సీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్టు పాఠశాల విద్య శాఖ డైరక్టర్ శ్రీదేవసేన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తదుపరి పరీక్షలను నిర్వహించే తేదీలను నిర్ణీత కాలంలో ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 5089 ఉపాధ్యాయుల పోస్టులకు డిఎస్‌సీ నిర్వహించాలని నోటిఫికేషన్‌ను జారీ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ≫2

---

## 60 మంది కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు!





### 15 తర్వాత ఒకేసారి జాబితా విడుదల

**హైదరాబాద్, అక్టోబరు13,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలతో పొత్తులు ససేమిరా అంటున్నది. భారత్ జోడోయాత్ర, కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో బలపడటంతో ఒంటరిగానే సత్తా చూపుతామని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటి సమావేశంలో తొడగొట్టినారు.

ఇప్పటికే కాంగ్రెస్‌లో నాయకులందరికి అవకాశాలు దక్కడంలేదని పొత్తులు వుంటే అరకొర స్థానాలకు కోతపడితే ఇన్నాళ్లు కష్టడిన నేతల మనోభావాలు దెబ్బతింటుందని స్థానిక నాయకత్వం వాదించింది. వామపక్షాలతో విషయంలో స్క్రీనింగ్ కమిటీలో చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకొంటామని కాంగ్రెస్ అదిష్ఠానం తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు హామి ఇస్తున్నది. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ శనివారం ఉభయ కమ్యూనిస్టు నేతలతో పొత్తుల విషయమైచర్చలు జరపడానికి ముహూర్తంఖరారుచేశారు. న్యూఢిల్లీలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సమావేశం శుక్రవారం జరిగింది. ఏఐసిసి ప్రసిడెంట్ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన సిఇసి భేటి అయింది.

సమావేశంలో రాహుల్ కెసి వేణుగోపాల్, మురళీధరన్, తెలంగాణ ఇంచార్జీ మాణిక్‌ఠాక్రే టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, మధుయాష్కీ తదితర నాయకులు హాజరైనారు. వివాద రహితంగా స్క్రీనింగ్ కమిటీ రూపొందించిన ఒకే అభ్యర్థిత్వం కలిగిన 60 నియోజక ≫2

---

### పోటీ పరీక్షల వాయిదాతో విద్యార్థిని ఆత్మహత్య

### రంగంలోకి దిగిన పోలీసులు

**హైదరాబాద్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఓ విద్యార్థినీ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడ్డ కారణంగా విద్యార్థినీ ఆత్మహత్య చేసుకున్నట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు, స్థానికులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అశోక్‌నగర్‌లోని బృందావన్ గర్ల్స్ హాస్టల్‌లో గ్రూప్స్ లో సిద్ధమవుతున్న వరంగల్ జిల్లాకు చెందిన ప్రవల్లిక(23) పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడిన నేపథ్యంలో మానసిక వేదనకు, వత్తిడికి గురైన ఆమె తాను ఉంటున్న హాస్టల్‌లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న వందలాది మంది తోటి విద్యార్థులు ఆమె ఉంటున్న హాస్టల్ వద్దకు చేరుకుని పెద్దపెట్టున ధర్నాకు దిగారు. కెసిఆర్ డౌన్, కెటిఆర్ డౌన్ డౌన్ అంటూ బిఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గతంలో గ్రూప్-1 పరీక్షలను ఇదే విధంగా వాయిదా వేశారని, మళ్లీ ప్రభుత్వం అనుసరించిన విధానాల మూలంగానే తిరిగి గ్రూప్-2 పరీక్షలను ≫2

---



శుక్రవారం గాజాపై ఇజ్రాయెల్ బాంబుదాడి దృశ్యం

# 'భాస్వర' బాంబులు!

### గాజాపై దాడులను ముమ్మరం చేసిన ఇజ్రాయెల్

### ఆరు రోజుల్లో ఆరువేలుపైగా బాంబులు ప్రయోగం

### బందీలను నరికి చంపుతున్న హమాస్ దళాలు

### పోరు తీవ్రతపై ఆందోళనలో పలు దేశాలు

**టెల్‌అవీవ్, అక్టోబరు 13:** గాజాపై వైమానిక దళం భీకర దాడులు చేస్తోంది. ఆరు రోజుల వ్యవధిలో ఆరువేలకు పైగా బాంబులు గాజాపై జారవిడిచినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. హమాస్ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తోంది. ఇప్పటివరకు గాజాలోని 3,600 హమాస్ స్థావరాలపై దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ వైమానిక దళం ఒక ప్రకటనలో పేర్కొంది. ఆరురోజుల్లో నాలుగువేల టన్నుల బరువున్న ఆరువేల బాంబులను గాజాపై జారవిడిచినట్లు తెలిపింది. మరోవైపు యుద్ధంలో ఇజ్రాయెల్ వైట్ పాస్ఫరస్ బాంబులు ఉపయోగిస్తోందని ≫2



బాగ్దాద్‌లోని తహ్రీర్ స్క్వేర్‌వద్ద ఇజ్రాయిల్ వ్యతిరేక ఆందోళనకారులు భారీగా జరిపిన ప్రదర్శన దృశ్యం

# సడక్‌బంద్‌కు కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధం

### నేడు అఖిలపక్షం రాస్తారోకో

**హైదరాబాద్, అక్టోబరు13,ప్రభాతవార్త :** టీఎస్‌పీఎస్సీ అవినీతి అక్రమాలను నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం చేపడుతున్న సడక్‌బంద్ కు కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధమైనారు. సడక్ బంద్ కోసం పద్నాలుగు నాలుగు కేంద్రాలను గుర్తించారు. మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్ మార్గంలో మహబూబ్‌నగర్, జడ్చర్ల, షాద్‌నగర్,శంషాబాద్ కేంద్రాలు వుంటాయి. వరంగల్ నుంచి హైదరాబాద్ రహదారిలో వరంగల్, స్టేషన్‌ఘన్‌పూర్, జనగాం,ఆలేరు,భువనగిరి,ఘట్‌కేశ్వర్‌లో రాస్తారోకో పాయింట్లు వుంటాయి. రామగుండం హైదరాబాద్ రహదారిపై రామగుండం పెద్దపల్లి, కరీంనగర్, సిద్దిపేట, గజ్వేల్, శామీర్‌పేట్ తూమ్‌కుంటలో రాస్తారోకో కేంద్రాలునెలకొల్పుతారు. ఖమ్మం నుంచి హైదరాబాద్ మార్గంలో రాస్తారోకో కేంద్రాలు ఖమ్మం, కూసుమంచి, సూర్యాపేట, నక్రేకల్ నార్కట్‌పల్లి, చిట్యాల చౌటుప్పల్ హయత్‌నగర్ లో ఏర్పాటుచేశారు. ఉదయం పదిన్నరనుంచి పన్నెండున్నర గంటల నిరసనలు చేపడుతారు. యువత కుల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనేవకాశం వుంది. కాంగ్రెస్‌శ్రేణులుకూడా నిరసనలో పాల్గొం టారు. టీఎస్‌పీఎస్సీ పాలకమండలిని చైర్మన్ తో సహా వెంటనే రద్దుచేసి తొలగించాలని పీసీసీ సీని యర్ ఉపాధ్యక్షుడు మల్లురవి డిమాండ్ చేశారు.

# విద్యార్థిని ఆత్మహత్య

>> కూడా వాయిదా వేయడం జరిగిందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ జాయింట్ పోలీసు కమిషనర్ డాక్టర్ గజరావు భూపాల్, సెంట్రల్ జోన్ డిసిపి ఎం.వెంకటేశ్వర్లు, చిక్కడపల్లి ఏసిపి ఎం.యాదగిరి, సెంట్రల్ జోన్ ఏసిపి (ట్రాఫిక్) ఎన్.బి.రత్నం, చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్ తదితరులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని తరలించే సమయంలో విద్యార్థులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, పోటీ పరీక్షలు నిర్వహిం చడంలో విఫలమైన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రద్దు చేసి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపీఎస్సీ)కి అప్పగించాలని లేదా టీఎస్‌పీఎస్సీకి కొత్త బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# కొండగట్టు రాక

>> రాష్ట్ర పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పర్సనల్ సెక్రటరీ ఉదయ్‌తో పాటు సెక్యూరిటీ కొండగట్టుకు రావడంతో వారికి స్థానిక కాంగ్రెస్ శ్రేణులు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపించారు.రాహుల్, ప్రియాంక గాంధీ పర్యటన సందర్భంగా నాచుపల్లి జెఎన్‌టియు సమీపంలో గల హెలిప్యాడ్, రూట్ మ్యాప్ సర్వేను జరిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ పట్టుదలతో ఉందని, అందులో భాగంగానే తెలంగాణలో మొట్టమొదటిగా రాహుల్ గాంధీ పర్యటన లో కొండగట్టు అంజన్న ఆశీర్వాదం తీసుకుని అక్కడ నుండే ప్రచారానికి శ్రీకారం చూడతారని భావిస్తున్నారు. అయితే అంజన్నను దర్శించుకున్న అనంతరం జగిత్యాల పట్టణంలో భారీ రోడ్‌షో బహిరంగ సభ ఉంటుందని తెలిసింది.

# ఎన్నికల్లో గెలుస్తుందా?

>> ఉంటుందని, ఇదే సమయంలో ఆర్థిక క్రమశిక్షణలో మేమే ముందున్నామన్నారు. ఎన్నికల నిర్వహణలో ఇసి స్వతంత్రంగా పనిచేస్తుందని భావిస్తున్నామన్నారు. అధికారుల బదిలీలను సాధారణ బదిలీలుగానే చూస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నేను వ్యక్తిగతంగా సిరిసిల్లలో ఒక్కరకు డబ్బు,మద్యం పంపిణీ చేయొద్దని నిర్ణయించుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ 2004,2009 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని పేర్కొ న్నారు. మేము 95శాతంవరకు మా మేనిఫెస్టోలోని హామీలు నిలబెట్టుకున్నా మన్నారు. రాష్ట్రాన్ని ఎవరు ముందుకు తీసుకెళ్లగలుగుతారనే అంశంపైనే ఎన్ని కలు జరుగుతాయన్నారు. మేము తొమ్మిదన్నరేళ్లుగా చేసిన అభివృద్ధి పనుల గురించి చెబుతున్నామన్నారు. ప్రొగ్రెస్ రిపోర్టు లాగా ప్రజలకు అన్నీ వివరిస్తున్నామన్నారు. మా కంటే మెరుగైన నమూనా కాంగ్రెస్,బీజేపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. నీతి ఆయోగ్,ఆర్బీఐ రిపోర్టుల అన్నీ సూచీల్లో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని పేర్కొన్నారు. 2018 ఎన్నికల్లో ఎల్బీనగర్లో ఈ ఎన్నికల్లో కూడా 88 సీట్లు మా పార్టీకి రావచ్చని, హుజూరాబాద్‌లో కూడా మేమే గెలుస్తున్నామన్నారు. ఈటల రాజేందర్ గజ్వేల్‌లోనే కాదు... మరో 50చోట్ల పోటీ చేసినా అభ్యంతరం లేదన్నారు. మల్లుల 119 సీట్లలో పోటీ చేసినా.రాహుల్‌గాంధీ, మోదీ ఇక్కడికొచ్చి పోటీ చేసినా అభ్యంతరం లేదన్నారు. ఈ ఎన్నికల్లో మమ్మల్ని గెలిపించేది ప్రజలేనని, అధికారులు కాదన్నారు. అధికారులు బదిలీలను బదిలీలుగా గానే చూస్తున్నామన్నారు. ప్రజలు ఓటేసేటప్పుడు సిఎం ఎవరంటారనే చూస్తారు. కెసిఆర్ పాలనా తీరుపైనే ప్రజలు తీర్పు ఇస్తారు. మేము చేసింది చెప్పుకుంటామని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు.

**పొన్నాల బిఆర్ఎస్‌లో చేరతానంటే ఇంటికెళ్లి ఆహ్వానిస్తా..**

పొన్నాల లక్ష్మయ్య బీఆర్‌ఎస్‌లో చేరతానంటే ఆయన ఇంటికి రేపే వెళ్లి ఆహ్వానం పలుకుతానని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. త్వరలో చాలా మంది ప్రముఖులు బీఆర్‌ఎస్‌లో చేరతారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన తర్వాత గాంధీభవన్‌కు తన్నుకుంటారని ప్రస్తావించారు. కాంగ్రెస్‌లో సిఎం పదవికి ఇద్దరు నేతల మధ్య అంగీకారం కుదిరినట్టు నాకు సమాచారం ఉందని,గతంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడినట్లే ఇప్పుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని కెటిఆర్ సెటైర్లు వేశారు. రాహుల్‌గాంధీ లీడర్ కాదు రీడర్... రాసిచ్చింది చదువుతారు అని ఎద్దేవా చేశారు. ఈ ఎన్నికలు తెలంగాణ ఆత్మగౌరవానికి,ఢిల్లీ... గుజరాత్ అహంకారానికి మధ్య పోటీ పేర్కొన్నారు. అమిత్ షా అబద్దాలకు హద్దే లేదని, మాపై వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలన్నారు. బీజేపీని వారి నాయకత్వమే సీరియస్‌గా తీసుకోవడం లేదన్నారు. ఆ పార్టీ ఈసారి కూడా 110 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోవడం ఖాయమన్నారు. బీజేపి సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందని పేర్కొన్నారు. బిజెపితో మాకు పొత్తుంటే ఇన్ని మైనారిటీ విద్యాసంస్థలు ఎందుకు పెడతాం, మోదీని ఎందుకు తిడతాం అని ఒ ప్రశ్నకు సమాధానం చెప్పారు. రేవంత్ అక్రమాలపై కేంద్రంలోని బీజేపి ఐటీ,ఈడీ దాడులు ఎందుకు చేయటం లేదని కెటిఆర్ ప్రశ్నించారు.

# సందీప్ శాండిల్య

>> సంగ్రాంను, నారాయణపేట్ ఎస్పీగా యోగేష్ గౌతంను, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా హైదరాబాద్‌లోని దక్షిణ..పశ్చిమ మండల డిసిపీగా వున్న కిరణ్ ఖారేను, సూర్యాపేట్ ఎస్పీ గా హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపీగా వున్న రాహుల్ హెగ్డేను నియమించారు. అయితే హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ నుంచి బదిలీ అయిన ఐదుగురు అధికారులస్థానాల్లో ఇంకా కొత్తవారిని నియమించలేదు. వరంగల్ కమిష నర్గా నియమితులైన అంబర్ కిషోర్ ఝా ఇంతకు ముందు వరంగల్ ఎస్పీగానూ పనిచేసిన అనుభవం వుంది.

**నాలుగు జిల్లాలకు కొత్త కలెక్టర్లు, నాలుగు శాఖలకు కొత్త బాస్‌లు**

రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ వేళ వేటు పడిన అధికారుల స్థానంలో ఇసి ఆదేశాలకు అనుగుణంగా.. అధికారుల బదిలీకి సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రం పంపిన ప్యానెల్ నుంచి అధికారులను ఎంపిక చేసిన ఇసి... ఆయుకు సంబంధించిన జాబితాను వెల్లడించింది. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. ఎక్సైజ్, వాణిజ్య పన్నులు,ఎండోమెంట్స్ స్పెషల్ సిఎస్‌గా సునీల్ శర్మ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్‌గా జ్యోతి బుద్ధ ప్రకాశ్, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీప్రసాద్, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా క్రిస్టినా చొంగ్తు పేర్లను ప్రకటించింది. రంగారెడ్డి కలెక్టర్‌గా భారతి హోలికేరీ, మేడ్చల్ కలెక్టర్‌గా గౌతం, యాదాద్రి కలెక్టర్‌గా హనుమంత్,నిర్మల్ కలెక్టర్‌గా ఆశీష్ సాంగ్వాన్ నియమించింది. బదిలీ అయిన వాళ్లు శుక్రవారంనాడు సాయంత్రం 4 గంటల లోపు బాధ్యతలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. ఈ మేరకు అధికారులంతా బాధ్యతలు తీసుకున్నారు.



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన జి-20 పార్లమెంటరీ స్పీకర్ల సదస్సుకు హాజరైన ప్రతినిధులు

# కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు!

>> వర్లా జాబితాను కేంద్ర ఎన్నికల కమిటీ శుక్రవారం బిఫోరం ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. అభ్యర్థుల పేర్లు నియోజకవర్గం వివరాలు మాత్రం బహిర్గతం చేయలేదు. ఆదివారం తరువాత బస్సుయాత్రకు ముందు జాబితాను ఒకేసారి ప్రకటిస్తామని స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్ విలేకరులకు తెలిపారు. ఒక నియోజకవర్గం కోసం ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్న నియోజకవర్గాలలో అభ్యర్థుల సామర్థ్యం పూర్తి స్థాయిలో మదింపు చేస్తారు. కొత్తగా పార్టీలో చేరేవారి గెలుపు అంశం కూడా తీసుకొని టికెట్లు కేటాయిస్తామని మురళీధరన్ తెలిపారు. క్లిష్టమైన అసెంబ్లీ నియోజకవర్గాలలో స్క్రీనింగ్ కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థుల జాబితాను సిఇసి పరిశీలించి ఎవరికైతే టికెట్టు దక్కదో వారికి స్పష్టమైన హామీ ఇచ్చి ఎలాంటి అసమ్మతి లేకుండా చేసేందుకు సమన్వయ కమిటీకి బుజ్జగించే బాధ్యతలు అప్పగిస్తారు.ఒకేసారి జాబితా ప్రకటించాలని కొంత మంది కాంగ్రెస్ సిఇసి వేదికపై అంటే కొంత మంది దశలవారిగా ప్రకటించాలని కోరారు. ఏదీ ఏమైనా బస్సుయాత్రకు ముందే జాబితాను పూర్తిగా ప్రకటించాలని నిర్ణయించారు.

**జానా నేతృత్వంలో సమన్వయ కమిటీ**

కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె. జానారెడ్డి నాయకత్వంలో సమన్వయకమిటీని మంగళవారం ప్రకటించారు. బుధవారం నుంచి జానారెడ్డి, మాణిక్యరావ్‌ఠాక్రే, దీపాదాస్ మెహత మీనాక్షి నటరాజన్‌లు అవకాశాలు కల్పించబడలేని నాయకులతో చర్చిస్తున్నారు. జాబితా ప్రకటన ముందే అవకాశాలు కోల్పోతున్నవారిని మానసికంగా సిద్ధం చేయడంతో పాటు వారికి స్పష్టమైన హామీలను కూడా ఇస్తున్నారు.

# ఉగ్రవాదమే అసలైన సమస్య

### జి20 దేశాల పార్లమెంటరీ స్పీకర్ల సమావేశంలో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** 2001 నాటి పార్లమెంట్‌పైఉగ్రదాడిని గుర్తు చేశారు ప్రధాని మోదీ. ప్రపంచం మొత్తం ఉగ్రవాదంతో బాధపడుతోందని చెప్పారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఉగ్రవాద నిర్వచనంపై ఏకాభిప్రాయం సాధించకపోవడం బాధాకరమని అన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి మనం ఎలా కలిసి పనిచేయాలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్లమెంటులు ఆలోచించాలని ప్రధానిమోదీఅన్నారు.ఈ మేరకు ఢిల్లీలో 9వ జి20 పార్లమెంట్ స్పీకర్ల సమ్మిట్ ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. భారత్ సరిహద్దులో ఉగ్రవాదంతో ఎన్నో ఏళ్లుగా పోరాడుతోందని చెప్పిన ప్రధాని మోదీఉగ్రవాదంతో ప్రపంచం మొత్తం అతిపెద్ద సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. మానవత్వానికి ఇది వ్యతిరేకమని చెప్పారు. ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంపై స్పందించిన మోదీ ఘర్షణలు, నిర్బంధాలు సరైన ప్రపంచాన్ని సృష్టించబోవని తెలిపారు. పార్లమెంటరీ విధానాల పట్ల ప్రధాని మోదీ స్పందించారు. ప్రపంచం పార్లమెంటరీ విధానాలసంగమమని అన్నారు. ఈ విధానాలు మరింత బలోపేతమవుతున్నాయని చెప్పారు. జి20 అధ్యక్ష బాధ్యతల నేపథ్యంలో ఏడాదంతా మనం సంబరాలు చేసుకున్నామని గుర్తుచేశారు. భారత్ 17 సార్వత్రిక ఎన్నికలను నిర్వహించిందని, 300 సార్లు రాష్ట్ర ఎన్నికలు జరిపినట్లు స్పష్టం చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:13/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 472315
2nd Prize Rs.7000/- 61994
3rd Prize Rs.3500/-
07801 16484 21867 23357 31072
68305 80233 89139 94340 95215
4th Prize Rs.200/-
1948 2463 2837 3770 4271 5261 7014
7430 8577 9443
5th Prize Rs.100/-
1808 2454 2530 4342 6559 6643 7941
8514 8796 9185
6th Prize Rs.50/-
0153 1646 3001 4335 5795 7478 8849
0168 1764 3046 4638 5817 7529 9109
0249 1772 3246 4651 6057 7545 9127
0276 1775 3304 4787 6070 7677 9294
0325 1827 3599 4813 6390 7707 9746
0630 1833 3605 4821 6401 7868 9783
0727 2035 3642 4906 6658 8008 9818
0909 2083 3740 4922 6756 8283 9911
1020 2101 3755 5015 6795 8285 9913
1021 2152 3947 5018 6949 8333 9973
1108 2190 3986 5185 6983 8588
1229 2242 3997 5192 7104 8604
1245 2283 4135 5298 7188 8751
1339 2417 4150 5596 7234 8774
1618 2623 4168 5601 7272 8788

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 652829
2nd Prize Rs.7000/- 36708
3rd Prize Rs.3500/-
09531 27843 29477 52872 56148
58181 59543 75412 83084 87928
4th Prize Rs.200/-
0349 0791 1960 3428 3475 3993 5703
6033 6139 9902
5th Prize Rs.100/-
0891 2091 2139 3483 3949 3965 6364
6910 7205 9819
6th Prize Rs.50/-
0110 2203 3486 4700 5928 7386 9133
0232 2217 3549 4701 6075 7609 9335
0369 2261 3656 4729 6165 7673 9367
0508 2359 3664 4895 6172 7824 9415
0773 2406 3708 4984 6224 8307 9519
0786 2523 3739 5010 6254 8473 9695
0949 2616 3758 5088 6528 8483 9842
1055 2665 3968 5122 6693 8494 9898
1096 2843 3977 5185 6738 8529 9911
1243 2938 4078 5382 6749 8615 9985
1441 3056 4175 5491 6785 8840
1522 3155 4253 5630 6902 8927
1590 3263 4380 5729 7107 8960
1804 3281 4478 5810 7254 8970
1927 3358 4524 5825 7346 8995

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:13/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 932241
2nd Prize Rs.7000/- 94069
3rd Prize Rs.3500/-
12061 20799 39851 41810 69956
70877 72695 91165 93333 95867
4th Prize Rs.200/-
0281 1869 4932 5296 5795 6095 6906
7819 8924 9834
5th Prize Rs.100/-
0602 0817 1690 1925 3093 4021 4379
6222 7790 9051
6th Prize Rs.50/-
0302 2092 3377 5238 6284 7575 8520
0480 2263 3484 5298 6354 7580 8598
0637 2266 3548 5326 6444 7587 8685
0674 2269 4012 5372 6462 7646 8879
0744 2282 4079 5434 6706 7671 9024
0903 2293 4094 5508 6763 7686 9394
0996 2428 4207 5519 6764 7842 9501
1074 2463 4221 5770 6839 8109 9510
1249 2573 4431 5916 7100 8126 9583
1295 2608 4574 5936 7123 8137 9590
1450 2717 4635 5973 7124 8183
1589 2791 4640 6043 7126 8256
1683 2972 4809 6075 7364 8437
1708 2994 4991 6189 7546 8441
1767 3336 5199 6225 7549 8451

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 268493
2nd Prize Rs.7000/- 99711
3rd Prize Rs.3500/-
25647 31531 55794 74681 74925
78508 81852 85373 90021 90512
4th Prize Rs.200/-
1151 1761 2355 3998 4242 4389 4546
6809 8583 8597
5th Prize Rs.100/-
1682 1919 3039 3355 4087 6784 7443
8344 8704 8963
6th Prize Rs.50/-
0087 2206 3414 4982 6027 7691 9329
0163 2434 3667 4991 6066 7752 9361
0241 2644 3934 5091 6191 7839 9625
0311 2732 4293 5210 6480 8094 9708
0590 2812 4314 5215 6505 8126 9806
0776 2846 4326 5378 6546 8283 9808
0841 2914 4407 5427 6571 8343 9835
1053 2925 4505 5493 6576 8624 9861
1183 3007 4550 5527 6705 8644 9895
1194 3137 4552 5687 6995 8709 9993
1473 3185 4588 5705 7140 8842
1805 3242 4593 5738 7417 9076
1820 3318 4646 5874 7541 9094
1897 3353 4961 5911 7555 9251
2018 3372 4981 6012 7620 9264

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:13/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 521507
2nd Prize Rs.7000/- 07648
3rd Prize Rs.3500/-
19074 22859 46882 59292 63549
65791 76869 88670 89044 90846
4th Prize Rs.200/-
1720 2147 6582 7300 7580 8147 8996
9221 9238 9393
5th Prize Rs.100/-
0046 0673 3800 4926 5788 5893 6906
8014 9184 9537
6th Prize Rs.50/-
0205 2243 3657 4765 6468 7431 8433
0597 2245 3681 4813 6475 7463 8609
0657 2401 3775 4993 6509 7516 8626
0664 2481 3806 5156 6524 7660 8857
0946 2513 3861 5448 6624 7753 8869
1285 2531 3895 5560 6690 7791 8929
1538 2844 3938 5826 6729 7801 8937
1552 2929 4048 5847 6758 7976 9343
1679 2990 4171 5924 6910 8076 9724
1876 3056 4182 6047 7061 8209 9986
1932 3101 4259 6078 7126 8311
1957 3194 4325 6134 7156 8328
2016 3254 4364 6237 7291 8330
2206 3333 4732 6387 7327 8414
2227 3562 4757 6463 7354 8426

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 417476
2nd Prize Rs.7000/- 22305
3rd Prize Rs.3500/-
01345 01945 23172 35010 36850
63010 66688 70215 93472 95987
4th Prize Rs.200/-
0671 2151 2267 3527 6120 6429 6954
7434 7661 9449
5th Prize Rs.100/-
0510 4314 4415 4578 5864 6797 6808
7676 8169 9364
6th Prize Rs.50/-
0040 2098 3766 5353 6900 7789 9305
0222 2321 3774 5366 6903 7956 9328
0302 2388 3785 5466 6995 7989 9491
0448 2441 3805 5526 7062 8085 9517
0479 2732 3806 5570 7069 8142 9581
0855 2928 4019 5681 7198 8206 9691
0903 2967 4214 5926 7206 8374 9696
0953 3044 4232 6082 7306 8507 9717
0981 3063 4529 6094 7334 8535 9775
1018 3253 4536 6140 7365 8614 9802
1216 3305 4538 6281 7377 8737
1512 3327 4764 6515 7446 8841
1612 3650 4792 6741 7573 8971
1853 3743 4834 6844 7618 9042
1931 3750 5107 6899 7665 9258

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:13/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 584324
2nd Prize Rs.7000/- 20473
3rd Prize Rs.3500/-
05274 06225 23091 25981 40316
44917 45826 53870 83835 97738
4th Prize Rs.200/-
0065 0906 1629 2397 5173 5840 6611
7058 7519 7833
5th Prize Rs.100/-
0452 0535 1933 1974 3292 3520 4373
5462 5514 8826
6th Prize Rs.50/-
0000 1280 3158 4503 5627 6986 8784
0005 1304 3185 4573 5847 7208 8828
0026 1366 3493 4671 6048 7209 8940
0308 1541 3565 4723 6072 7293 8950
0400 1763 3592 4797 6166 7312 9100
0450 1813 3615 4842 6186 7425 9110
0459 1992 3664 4914 6355 7596 9267
0626 2275 3705 5016 6377 7780 9499
0676 2499 3737 5017 6541 8114 9586
0739 2755 3841 5051 6708 8139 9639
0810 2850 4115 5111 6823 8195
1023 2984 4284 5247 6868 8206
1051 3008 4345 5487 6877 8547
1100 3049 4392 5532 6881 8766
1167 3094 4496 5595 6949 8769

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 685295
2nd Prize Rs.7000/- 23658
3rd Prize Rs.3500/-
11495 13848 17796 34290 39752
47552 79580 81847 93083 94782
4th Prize Rs.200/-
0064 0449 0677 2187 3419 4251 6229
6523 6815 9827
5th Prize Rs.100/-
0880 1367 1545 1617 1744 2254 5710
6681 8505 8835
6th Prize Rs.50/-
0152 0985 2483 3975 5729 7748 9082
0183 1104 2592 4185 5842 7850 9091
0199 1272 2769 4274 5857 7899 9169
0213 1450 2981 4316 5860 7965 9190
0404 1558 3050 4759 6275 7992 9194
0427 1680 3180 4888 6289 8032 9223
0447 1886 3308 4905 6404 8071 9327
0542 1917 3323 4946 6406 8093 9461
0589 1923 3409 5000 6411 8251 9562
0650 2030 3418 5088 6468 8389 9767
0848 2044 3567 5275 6693 8402
0862 2057 3594 5405 6719 8493
0927 2111 3607 5451 6860 8610
0957 2204 3611 5534 7315 8811
0971 2318 3630 5606 7588 9035

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:13/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 823210
2nd Prize Rs.7000/- 75631
3rd Prize Rs.3500/-
01238 02765 04779 30942 41168
42641 55704 62653 75825 78332
4th Prize Rs.200/-
2273 2453 3474 5800 5916 7093 7415
8603 9148 9672
5th Prize Rs.100/-
0484 1286 1687 2217 2485 3020 6548
7095 8571 9572
6th Prize Rs.50/-
0007 1134 2865 4149 5777 7668 8678
0318 1145 2951 4271 5786 7730 8993
0364 1223 3088 4276 5835 7769 9123
0381 1310 3107 4564 6161 7792 9161
0382 1374 3258 4680 6198 7854 9325
0388 1456 3275 4717 6260 7928 9526
0392 1536 3344 4771 6434 7947 9779
0439 1567 3555 4839 7012 7956 9905
0503 1573 3619 5044 7146 8006 9922
0517 1584 3688 5072 7173 8172 9925
0633 1686 3794 5343 7302 8350
0695 2318 3951 5408 7442 8408
0751 2384 4079 5546 7455 8442
0805 2423 4122 5579 7476 8598
0999 2642 4129 5749 7498 8676

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 152377
2nd Prize Rs.7000/- 42475
3rd Prize Rs.3500/-
09456 13045 23752 41826 45099
47498 48086 69910 82824 95507
4th Prize Rs.200/-
0449 1696 2587 3606 4815 5064 6094
7711 9402 9746
5th Prize Rs.100/-
0471 2103 5276 5866 6458 6783 6920
7157 7434 9929
6th Prize Rs.50/-
0071 0990 2745 4116 5902 7523 9148
0109 1111 2879 4264 5991 7569 9519
0179 1237 2884 4442 6145 7598 9552
0214 1313 2972 4454 6203 7654 9592
0222 1347 2973 4503 6317 7716 9629
0234 1424 3030 4582 6325 7836 9703
0369 1427 3209 4899 6339 7861 9787
0437 1472 3408 4970 6383 8001 9852
0455 1489 3519 5213 6647 8049 9876
0510 1583 3563 5258 6678 8121 9999
0563 1636 3795 5567 6701 8261
0583 1995 3842 5624 6703 8316
0604 2021 3887 5805 6819 8467
0750 2314 3952 5815 6991 8604
0981 2434 3994 5825 7377 8759

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:13/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 742139
2nd Prize Rs.7000/- 18410
3rd Prize Rs.3500/-
29633 31427 53160 64188 64314
64795 64895 75380 86615 97140
4th Prize Rs.200/-
1780 1925 2984 5020 5991 6170 7780
8001 8593 9681
5th Prize Rs.100/-
0726 1933 2552 3083 3703 4297 6022
6806 7010 7337
6th Prize Rs.50/-
0069 1863 2851 4765 6434 7690 8724
0140 2094 2918 4819 6620 7781 8897
0556 2112 2951 4836 6815 7806 9186
0605 2157 2978 4862 6836 7815 9281
0713 2159 3070 5053 6873 7837 9410
1080 2231 3584 5276 6903 7838 9451
1117 2356 3880 5298 6971 7860 9526
1163 2389 3997 5346 6986 7873 9660
1309 2402 4042 5754 7072 7991 9672
1477 2559 4060 5861 7149 8170 9797
1672 2624 4130 6006 7192 8353
1733 2634 4379 6053 7248 8384
1748 2642 4442 6280 7449 8412
1812 2799 4578 6326 7588 8420
1850 2834 4628 6342 7658 8623

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 241916
2nd Prize Rs.7000/- 52939
3rd Prize Rs.3500/-
17627 28397 39831 41646 52305
63491 64812 74829 85587 96900
4th Prize Rs.200/-
0760 1942 2387 5728 6600 7529 8758
8860 9195 9570
5th Prize Rs.100/-
0369 0390 2923 5443 5835 7083 7735
8441 9478 9698
6th Prize Rs.50/-
0052 1554 2918 5099 6166 7381 8760
0180 1633 3456 5104 6197 7418 9146
0270 1678 3487 5107 6237 7572 9177
0398 1707 3536 5262 6280 7622 9273
0465 1797 3645 5281 6282 7668 9358
0480 2058 3775 5313 6369 7816 9399
0491 2162 3934 5483 6574 7928 9410
0811 2219 4050 5484 6609 8169 9735
0888 2311 4376 5534 6723 8203 9769
1004 2461 4453 5605 6767 8331 9915
1025 2472 4498 5619 6786 8336
1099 2596 4525 5685 6813 8346
1137 2654 4655 5807 6837 8476
1443 2714 4784 5814 6968 8572
1451 2816 4899 6071 7003 8603

# డిఎస్సీ పరీక్షలు వాయిదా

>> అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అప్పటి నుంచి ఎన్నికల విధుల్లో ఉండే అధికారులు డిసెంబర్ 3న జరిగే కౌంటింగ్ వరకు అదే విధుల్లో కొనసాగుతారు. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డీఎస్‌సీ పరీక్షలను నిర్వహించడం కష్టంగా ఉండనున్న నేపథ్యంలో పరీక్షలను వాయిదా వేయాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఇప్పటికే నవంబర్ 2, 3 తేదిల్లో నిర్వహించాలని ప్రకటించిన గ్రూప్-2 పరీక్షలను టీఎస్‌పీఎస్‌సీ వాయిదా వేసి వచ్చే ఏడాది జనవరి 6, 7 తేదిల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో నవంబర్ 20 నుంచి 30 వరకు నిర్వహించాల్సిన డీఎస్‌సీ పరీక్షలను కూడా వాయిదా వేయాలని నిర్ణయించారు. పరీక్షలను వాయిదా వేసిన నేపథ్యంలో తిరిగి ఎప్పుడు నిర్వహించేది తరువాత ప్రకటిస్తామని తెలిపినప్పటికీ ఎప్పుడనేది స్పష్టత ఇవ్వలేదు. ఫిబ్రవరిలో జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సెప్టెంబర్ 20 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 21 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. పరీక్షకు 2 లక్షల నుంచి 2.50 లక్షల మంది దరాస్తు చేసే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ముహూర్తం చూసి ముందుకు..

>> ఎర్రబెల్లి దయాకరరావు సతీసమేతంగా తిరుమల వేంకటేశ్వరస్వామిని యాదాద్రిలో లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు.అలాగే, జనగామ టికెట్ దక్కించుకున్న బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వరరెడ్డి తన ఇష్టదైవం కొమురవెల్లి మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థిగా పేరు ఖరారైన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తిరుమలకు సతీసమేతంగా కాలినడకన చేరుకుని వెంకన్న దర్శనం చేసుకున్నారు. ఇక కాంగ్రెస్, బిజెపి ఇంకా అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగే తమ పార్టీల అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు. దీంతో ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి టికెట్లు ఆశిస్తున్న నేతలు పార్టీ టికెట్ తమకే దక్కాలని ఆలయాల బాట పట్టారు. మరోవైపు నవంబరు 3న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే రోజు నుంచి నవంబర్ 10 వరకు నామినేషన్లు సమర్పించ వచ్చు. అయితే, ఇప్పటికే టికెట్లు ఖరారైన, టికెట్ తమకే వస్తుందన్న నేతలు మంచి ముహూర్తాల కోసం అన్వేషిస్తున్నారు. ఏ రోజు నామినేషన్ వేయాలి? ఏ సమయంలో రిటర్నింగ్ ఆఫీసుకు వెళ్లాలి వంటి వివరాలను తెలుసుకుంటున్నారు.

# 'భాస్వర' బాంబులు!

>> న్యూయార్క్‌కు చెందిన హ్యూమన్ రైట్స్ వాచ్ అనే సంస్థ ఆరోపించింది. ఇవి పౌరులపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ సైన్యం మాత్రం గాజాలో వైట్ పాస్ఫరస్ బాంబులు ప్రయోగించలేదని తెలిపింది. అక్టోబరు 10న లెబనాన్‌పై, 11న గాజాపై ఇజ్రాయెల్ ప్రయోగించిన ఆయుధాలకు సంబంధించిన విడియోలకు పరిశీలించామని, వాటిలో వైట్ పాస్ఫరస్ ఆనవాళ్లు ఉన్నాయని హ్యూమన్ రైట్స్ వాచ్ తెలిపింది. గతంలో 2008-09లో గాజాపై ఉపయోగించిన వైట్ పాస్ఫరస్ బాంబులను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నామని 2013లో ఇజ్రాయెల్ ప్రకటించింది. తాజాగా మరోసారి ఇజ్రాయెల్ వీటిని గాజాపై ప్రయోగించిందని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది.

**హమాస్ చేతుల్లో ఉత్తర కొరియా ఆయుధాలు?**

హమాస్ ఉగ్రవాదులు ఉపయోగిస్తున్న ఆయుధాలు ఉత్తర కొరియా సరఫరా చేసిందనే వార్తలు వచ్చాయి. అయితే వీటిని ఉత్తరకొరియా ఖండించింది. ఇజ్రాయెల్‌పై రాకెట్లతో మెరుపుదాడి మొదలుపెట్టిన హమాస్ ఉగ్రవాదులు.. వందల మందిని పొట్టనబెట్టుకున్న విషయం విదితమే. దీంతో గాజా కేంద్రంగా ఉన్న హమాస్‌పై ఇజ్రాయెల్ ప్రతిదాడులు చేస్తున్నప్పటికీ.. తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది. ఈ క్రమంలో హమాస్ వినియోగిస్తోన్న ఆయుధాలు ఉత్తర కొరియా సరఫరా చేసిందనే వార్తలు వచ్చాయి. పలువురు సైనికరంగ నిపుణులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తీకరించారు. అయితే.. వీటిని ఉత్తర కొరియా ఖండించింది. సంక్షోభం నిందను మూడో దేశంపై తోసేసేందుకు అమెరికా చేసిన యత్నాల్లో ఇదో భాగమని పేర్కొంది. ఇజ్రాయెల్‌పై జరుపుతోన్న దాడులకు హమాస్ మిలిటెంట్లు ఉత్తర కొరియా ఆయుధాలను ఉపయోగిస్తున్నారంటూ కొందరు సైనిక నిపుణులు ఇటీవల ఆరోపించారు.

**'చేతులకు సంకెళ్లు వేసి చంపేశారు'**

గత శనివారం ఇజ్రాయెల్‌లోకి చొరబడిన హమాస్ ఉగ్రవాదులు.. వందల మందిని బందీలుగా చేసుకుని వారిని అతిదారుణంగా చంపేశారని ఐడిఎఫ్ ప్రకటించింది. 'మహిళలు, పిల్లల చేతికి సంకెళ్లు వేసి వారి నుదిటిపై కాల్పులు జరిపి చంపేశారు. చిన్నారుల తలలు నరికి చంపినట్లు మా వద్ద ఆధారాలున్నాయి' అని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్) అధికార ప్రతినిధి జొనాథన్ క్రానికస్ ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇజ్రాయెల్‌లో బ్లింకెన్**

అమెరికా విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్ గురువారం ఇజ్రాయెల్ చేరుకున్నారు. గురువారం రాత్రి ఆయన అధ్యక్షుడు ఇసాక్ హెర్జాగ్‌తోనూ, ఇతర నేతలతోనూ భేటీ అయ్యారు. శుక్రవారం వెస్ట్‌బ్యాంకులో పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్‌తో, ఆ తర్వాత జోర్డాన్ రాజుతోనూ భేటీ అయ్యారు. పాలస్తీనా యుద్ధంలో తమ దేశానికి చెందిన 25 మంది ఇప్పటి వరకూ మరణించారని అమెరికా ప్రకటించింది. వెస్ట్‌బ్యాంకులో ఇద్దరు పాలస్తీనా వాసులు మరణించారని ప్రభుత్వం ప్రకటించింది. గురువారం పాలస్తీనా మృతుల అంత్యక్రియల సందర్భంగా ఇజ్రాయెలీలు కాల్పులు జరిపారని తెలిపింది.

## వారం - వర్జ్యం

తేది : 14-10-2023, శనివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
**అమావాస్య** రా. 11.24, హస్త
సా. 4.23, వ.రా. 1.00-2.43,
దు.ఉ. 6.00-6.47
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం ఉ. 9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. చర్చల్లో పురోగతి సాధిస్తారు. వాహన యోగం.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వ్యాపారంలో లాభాలు పొందుతారు.

**మిథునం :** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కారమవుతాయి. ఆదాయం తగ్గుతుంది.

**కర్కాటకం :** అరుదైన ఆహ్వానాలు. వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.

**సింహం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కన్య :** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. కొత్త విషయాలు తెలుసుకొంటారు.

**తుల :** వృత్తివ్యాపారాలు లాభిస్తాయి. కాంట్రాక్టులు దక్కుతాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం :** చేపట్టిన కార్యక్రమాలు నిదానంగా సాగుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**ధనుస్సు :** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వస్తు లాభం.

**మకరం :** కుటుంబ సభ్యులతో ఏర్పడిన విరోధాలు తొలుగుతాయి. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** వ్యాపారాలు లాభిస్తాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం :** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో., హైదరాబాద్

## పాలస్తీనాకు సంఘీభావం.. విద్యార్థుల అరెస్టు



అంబేద్కర్ విగ్రహం ఎదుట పాలస్తీనాకు మద్దతు ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 13, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా పాలస్తీనా, ఇజ్రాయెల్, హమాస్ ఉగ్రవాదులకు మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో కొంత మంది విద్యార్థులు శుక్రవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద పాలస్తీనాకు మద్దతుగా ప్రదర్శన చేస్తూ నినాదాలు చేశారు. పాలస్తీనాకు సంఘీభావంగా విద్యార్థినులు ప్రదర్శన చేశారు. గాజాపై బాంబు దాడి చేసిన ఇజ్రాయెల్ ఖండిస్తూ నినాదాలు చేశారు. పాలస్తీనా లాంగ్ లీవ్ అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. దీంతో నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ వాహనంలో తీసుకువెళ్లారు.

## సింగరేణి పవర్‌ప్లాంట్‌లో హైడ్రోజన్ ఉత్పత్తి ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌కు చెందిన థర్మల్ పవర్ ప్లాంట్‌లో హైడ్రోజన్ ఉత్పత్తి ప్రారంభమైంది. విద్యుత్ ఉత్పత్తిలో వేడెక్కిన కొన్ని యంత్రాలను చల్లబర్చేందుకు హైడ్రోజన్ వాయువును వినియోగించడం జరుగుతుందని సింగరేణి అధికారులు తెలిపారు. అందుకోసం ఎస్టీపీసీ ప్రాంగణంలో హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేశారు.

## పిఎం కిసాన్ రైతులకు రూ.2 వేల పెంపు!

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** దేశంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది. గత ఎన్నికలకు ముందు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద రైతులకు ఏడాదికి 6 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయాన్ని మోదీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే సారి వచ్చే పార్లమెంట్ ఎన్నికల వేళ ఆ మొత్తాన్ని మరో 2 వేల రూపాయలకు పెంచాలనే దాన్ని 8 వేల రూపాయలు చేసే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం ప్రస్తుతం ఇస్తున్న 6 వేల రూపాయలను విడతకు 2 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తోంది. పీఎం కిసాన్ కింద 2 వేల రూపాయలకు పెంచినట్లయితే కేంద్రంపై అదనంగా మరో 20 వేల కోట్ల రూపాయల చొప్పున భారం పడుతుందని అంచనా.

## శంషాబాద్ విమానాశ్రయంలో కావూరి కుమార్తె శ్రీవాణి అరెస్టు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** మాజీ ఎంపి కావూరి సాంబశివరావు కుమార్తె కావూరి శ్రీవాణిని మహారాష్ట్ర పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. మహారాష్ట్రలో శ్రీవాణిపై చీటింగ్ కేసు నమోదై వుంది. ఈ కేసులో ఆమె కొంతకాలంగా పరారీలో వున్నారు. దీనిపై ఆ రాష్ట్ర పోలీసులు కొంతకాలంగా ఆమె కోసం గాలిస్తున్నారు. కాగా గురువారం రాత్రి శ్రీవాణి హైదరాబాద్ నుంచి దుబాయ్ వెళ్లేందుకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాగా దీనిపై ముందుగానే సమాచారం వున్న విమానాశ్రయ పోలీసులు ఆమెను ఫ్లైట్ ఎక్కకుండా అడ్డుకున్నారు. అనంతరం అదుపులోకి తీసుకుని శంషాబాద్ పోలీసులకు అప్పగించి దీనిపై మహా రాష్ట్ర పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మహారాష్ట్ర పోలీసులు హుటాహుటిన బయలుదేరి శుక్రవారం ఉదయం హైదరాబాద్‌కు చేరు కుని శంషాబాద్ పోలీసుల కస్టడీలో వున్న శ్రీవాణిని అదుపులోకి తీసుకుని నేరుగా రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచి పిటి వారంట్‌పై వెంటనే మహారాష్ట్రకు తరలించారు. కాగా ఈ ఘటన ఏపితో పాటు తెలంగాణ రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది.

## సిసిఎస్‌కు చిక్కిన వాహనాల దొంగలు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలలో వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను సిసిఎస్ స్పెషల్ జోన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఆరు లక్షల విలువైన 11 ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డి సిపి శిల్పవల్లి శుక్రవారం మీడియాకు వెల్లడించారు. బాలానగర్‌లోని ఫతేనగర్‌కు చెందిన పిట్టల నాను, దూలపల్లికి చెందిన పార్థి రాములు తోడు దంగలు, వీరిద్దరు దూ లపల్లిలో అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడుతూ వాటి మాంసాన్ని అమ్ముతూ అలా వచ్చిన డబ్బులతో జల్సా చేస్తుంటారు. దీంతో పాటు జంట నగరాలు, శి వార్లలో ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తూ వాటిని తక్కువ ధరకు అమ్ముతుంటారు. ఇలా వీరిద్దరు ఇప్పటి వరకు పది టివిఎస్ (ఎక్స్ఎల్) వాహనాలను దొంగిలించారు. వీరి గురించి సమాచారం అందుకున్న సిసిఎస్ స్పెషల్ జోన్ ఇన్‌స్పెక్టర్ బిక్షపతి నేతృత్వంలోని పోలీసు బృందం గురువారం రాత్రి పట్టుకుంది. ఈ సందర్భంగా వీరి వద్ద పది టివిఎస్ (ఎక్స్ఎల్) వాహనాలను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం కెపి హెచ్‌బి పోలీసులకు అప్పగించారు. కాగా మరో ఘట నలో మేడ్చల్‌లోని కౌకూర్‌కు చెందిన షేక్ జహంగీర్ అనే పాత నేరగాడిని అరెస్టు చేసి అతని వద్ద ఒక ద్విచక్ర వాహనాన్ని జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితుడిని తదు పరి విచారణ నిమిత్తం బొల్లారం పోలీసులకు అప్పగించారు.

# పంట రుణాల మాఫీకి ఎన్నికల బ్రేక్?

### ఆన్‌గోయింగ్‌తో ఇబ్బంది లేదంటున్న అధికారులు
### ఆందోళనలో అన్నదాతలు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యం లో వ్యవసాయ రుణాల మాఫీ ప్రక్రియకు బ్రేక్ పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇప్పటికే అమలవుతున్న దళిత బంధు పథకాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఇప్పుడు రుణ మాఫీకి కూడా అవాంతరాలు ఎదురుకానున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందే రుణ మాఫీని దశల వారీగా తెలంగాణ సర్కార్ అమలు చేస్తున్నందున ఇది ఎన్నికల కోడ్ పరిధిలోకి రాదని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే రుణ మాఫీ కార్యక్రమంలో ఆన్ గోయింగ్ ప్రాసెస్ కావడం వల్ల మాఫీకి ఎటువంటి ఇబ్బంది లేదని అంటున్నారు. అయితే రుణాల మాఫీ ఇప్పుడు చేయడం వల్ల దాని ప్రభావం ఎన్నికలపై పడుతుందని మరికొందరు అధికారులు అంటున్నారు.
గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు రుణాలను మాఫీ చేస్తామని అధికారపార్టీ మేనిఫేస్టోలో పేర్కొంది. కానీ అప్పటి నుండి రుణ మాఫీని దశల వారీగా అమలు చేస్తూ ఇప్పటి వరకూ సాగదీస్తూ వచ్చింది. ఈ ఏడాది ఎన్నికల ముందు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయడం ప్రారంభించింది. వ్యవసాయ శాఖ అధికారుల వివరాల ప్రకారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే సమయానికి రాష్ట్రంలో ఇంకా 7.15 లక్షల మంది రైతులకు సంబంధించి పంట రుణాలను మాఫీ చేయాల్సి ఉంది. ఇందుకు గాను 6,400 కోట్ల రూపాయలు జమ చేయాల్సి ఉంటుందని చెప్పింది. సాంకేతిక కారణాల వల్ల కొంద మంది రైతులకు అందాల్సిన సొమ్ములు బ్యాంకుల నుండి వెనక్కి వచ్చాయని వివరించింది. అర్హులైన ప్రతీ ఒక్కరికీ రుణ మాఫీ సొమ్ము అందుతాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని పేర్కొంది. కాగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా 12,617 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో పంట రుణాల బకాయిలకు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. రుణ మాఫీ కింద ఇంత వరకూ 22.46 లక్షల మంది రైతుల లబ్ది పొందారని వెల్లడించింది. మరో పక్క ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా రుణాలు మాఫీకాని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము పంటలపై తీసుకున్న రుణాలు మాఫీ అవుతాయా లేదా అనేదానిపై అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు బ్యాంకుల వద్దకు వెళ్లి ఆరా తీస్తుండగా, ప్రభుత్వం నిధులు ఎప్పుడు విడుదల చేస్తే అప్పుడు రుణాలు మాఫీ అవుతాయని సమాధానం ఇస్తున్నారని చెబుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో అసలు నిధులు విడుదల అవుతాయ లేదా అనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తిరుమల సిద్ధం

### రేపటి నుంచి వాహన సేవలు
### నేడు అంకురార్పణతో శ్రీకారం



**తిరుమల, అక్టోబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి:** అఖిలాండ కోటిబ్రహ్మాండ నాయ కుడు... కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామికి నవరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సకల ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం ఇప్పటికే తిరుమల గిరులను సర్వాంగసుందరంగా విద్యుద్దీపాలతో, పుష్పాలతో అలంకరించారు. భక్తులను స్వాగతిస్తూ స్వాగత తోరణాలు సిద్ధం చేశారు. వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే నవరాత్రి బ్రహ్మో త్సవాలకు తొలిఘట్టంగా శనివారం రాత్రి అంకురార్పణతో మొదలుకానున్నాయి. సకల దేవతలను ఆహ్వానిస్తూ తిరుమలేశుని సర్వసేనాధిపతి విశ్వక్సే నులవారు ఆలయ మాఢవీధుల్లో ఊరేగుతూ ఆలయంలోనికి చేరుకుంటారు. దీంతో నవరాత్రి బ్రహ్మోత్స వాలకు శ్రీకారం పడుతుంది.
నవరాత్రి బ్రహ్మోత్స వాల్లో ధ్వజా రోహణం, అవరోహణం ఉండవు. తొలివాహనంగా ఆదివారం రాత్రికి పెద్దశేషవాహన సేవతో మొదలై చివరగా అక్టోబర్ 23వతేదీ సోమవారం ఉదయం చక్రస్నానంతో ఉత్స వాలు ముగుస్తాయి. ఆలయ మాఢవీధుల్లో భక్తుల మధ్య భగవంతుని వాహనసేవలు నిర్వహిస్తుండటంతో దసరా సెలవులు ప్రారంభంతో భారీగా భక్తులు తిరుమలకు చేరుకోనున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అధికారయంత్రాంగం అన్ని రకాల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు.
ఆలయ మాఢవీధుల్లో ఉండే భక్తులకు గ్యాలరీలు, తాగునీరు, అన్నప్రసాదాలు, మజ్జిగ, వైద్యసేవలు అన్నీ అందుబాటులో ఉంచారు. నేటి సాయంత్రం జరిగే అంకురార్పణతో మొదలవుతున్నాయి. సాయంత్రం శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సే నులు ఆలయానికి నైరుతిమూలలో వున్న వసంతమండపానికి ఛత్రఛామర మంగళవాయిద్యాలతో వెళతారు. అక్కడ పుణ్యాహవచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమన్నును సేకరించి మృత్స ంగ్రహణంచేస్తారు. ప్రదక్షిణగా ఆలయంలోనికి చేరుకుంటారు. నవధాన్యాలతో అంకురార్పణం జరుగుతుంది. బ్రహ్మోత్స వాలు జరిగే తొమ్మిదిరోజులు అన్ని ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు, ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాగి జావ

### దసరా తరువాత నుంచి అమలు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని విద్యార్థులకు దసరా తరువాత నుంచి మరో శుభవార్తను అందించనున్నారు. ఇప్పటికే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం సాయంత్రం సమయంలో రాగి జావ అందించాలని నిర్ణయించారు. అయితే దీన్ని గతంలో ఉదయం పూట అందించాలని నిర్ణయిం చారు. కానీ ఉదయం అల్పాహారంను ఇవ్వాలని ఇప్పటికే గత శుక్రవారం రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం అల్పాహారం పథకాన్ని ప్రారంభించారు. మిగిలిన అన్ని పాఠశాలల్లో కూడా దసరా సెలవుల తరువాత నుంచి ప్రారంభించనున్నట్టు విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో గతంలో ఉదయం పూట ఇవ్వాలనుకున్న రాగి జావను కాస్త సాయంత్రం ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మధ్యాహ్న భోజనం సాయంత్రం రాగ జావను అందించనున్నారు. అల్పాహారం పథకం రాష్ట్రంలోని 27వేల స్కూల్స్‌లోని సుమారు 23 లక్షల మంది విద్యార్థులకు అందించనున్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా కేంద్ర ప్రభుత్వం కేవలం 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకే అందిస్తుండగా.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 9, 10వ తరగతి విద్యార్థులకు తన సొంత నిధుల నుంచి అందిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో మండుతున్న ఎండలు

### 3 నుండి 4 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు
### 15 నుండి రాష్ట్రంలోకి ఈశాన్య రుతుపవనాలు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఓ వైపు మాడు పగిలేలా ఎండలు, మరో వైపు తీవ్రమైన ఉక్కపోతతో జనాలు విలవిల్లాడుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులు ఎందుకు మారుతున్నాయి, ఎం డలు ఎందుకు మండి పోతున్నాయ, ఉష్ ణ్ గ్రతలు పెరుగడానికి కారణం ఏమిటనేదానిపై వాతావరణ శాఖ అధికారులు స్పందిం చారు. నైరుతి రుతుపవనాల తిరోగమనం వల్లే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకుంటున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి శ్రావణి తెలిపారు. అందువల్లే పగటి ఉష్ణోగ్రతల్లో పెరుగుదల చోటు చేసుకుంటోందన్నారు. సాధారణం కంటే మూడు నుండి నాలుగు డిగ్రీల వరకూ ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.
అయితే నవంబరు మొదటి వారం నుండి శీతాకాలం ప్రారంభం కానుందని, అప్పటి వరకూ ఇదే తరహా ఉష్ణోగ్రతలు ఉండనున్నాయని వెల్లడించారు. పొడి వాతావరణం కారణంగానే ఉష్ణోగ్రత ఎక్కువగా ఉందన్నారు. హైదరాబాద్‌తో పాటు, పరిసర ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీనికి అర్బన్ ప్రభావం ప్రధాన కారణంగా చెప్పారు. అందుకే ఎండ వేడి, ఉక్కపోత ఎక్కువగా ఉంటుందని వాతా వరణ శాఖ తెలియచేసింది. పొడి వాతావరణం, మేఘాలు లేని వాతావరణం కారణంగా ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో సాధారణ ఉష్ణోగ్రతలు 31 నుండి 33 డిగ్రీలు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 36 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. అక్టోబరు మొదటి వారం నుండి రెండో వారం వరకూ నైరుతి రుతుపవనాలు పూర్తిగా తిరోగమిస్తాయి. నైరుతి రుతుపవనాలు తిరోగమించి ఈ నెల 15వ తేదీ నుండి ఈశాన్య రుతుపవనాల ఆగమనం జరుగుతుందని శ్రావణి పేర్కొన్నారు. అంటే నవంబరు నెల మొదటి వారం వచ్చేంత వరకూ నప్రజలకు ఈ ఎండ వేడి, ఉక్కపోత బాధలు తప్పనిసరి కానున్నాయి.

## ఐడిబిఐ వాటా విక్రయ ప్రక్రియ వేగవంతం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఐడీబీఐ)లో వాటా విక్రయానికి సంబంధించిన ప్రక్రియను రిజర్వ్ బ్యాంక్ వేగవంతం చేసింది. ఈ నెలాఖరుకల్లా ఐడీబీఐ బ్యాంక్ కొనుగోలు దారులను పరిశీలించే కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు బ్యాంక్ అధికవర్గాలు వెల్లడించాయి. రిజర్వ్ బ్యాంక్ నుండి కూడా సంబంధిత క్లియరెన్స్‌లు వస్తే తద్వారా బ్యాంకులో మెజారిటీ వాటా విక్రయ ప్రక్రియ జోరందుకుంటుందని తెలిపారు. ఈ మేరకు కేంద్రంతో జరిగిన చర్చల్లో నెలాఖరు నాటికి పూర్తి చేసేందుకు అంగీకరించినట్లు తెలియవచ్చింది.
దీని వల్ల వచ్చే ఏడాది జనవరి నుండి మార్చి నెల మధ్యలో బిడ్‌లను ఆహ్వానించేందుకు అనుమతించే అవకాశాలు ఉన్నాయి.
అనంతరం 2024 మార్చి నెల చివరి నాటికి ఐడీబీఐ వాటా విక్రయాన్ని ముగించాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లు సమాచారం. కాగా ఐడీబీఐ బ్యాంకులో ఎల్ఐసీకి ప్రస్తుతం 49.24 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 45.48 శాతం వాటాలు ఉన్నాయి.
ప్రైవేటీకరణలో భాగంగా 30.48 శాతం ఎల్ఐసీ వాటా, 30.24 శాతం కేంద్ర ప్రభుత్వ వాటాలను విక్రయించనున్నారు. ఈ వాటాల విక్రయం తర్వాత కేంద్ర ప్రభుత్వానికి 15 శాతం, ఎల్ఐసీకి 19 శాతం వాటాలు మిగిలిఉంటాయని బ్యాంకు అధికారవర్గాలు పేర్కొన్నాయి.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad
**O.A. No. 222 of 2023**
Between
HDFC Bank Ltd., ...Applicant
AND
M/s. Well Stark Energy Pvt. Ltd. & Ors ...Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **M/s. Well Stark Energy Pvt. Ltd.,** Rep by its Director Mr. V. Naga Babu Office at # 1-8-450-1 & A-49, Ashirwad Building, Near Main Road, Indian Air Lines Colony, Street No.3, Begumpet, Hyderabad - 500003.
2. **Mr. V. Naga Babu,** S/o. Koteswara Rao, R/o. H. No. 8-3-229/E/38, Venkatagiri, Near Main Road, Yousufguda, Hyderabad - 500045. **Also at:** Mr. V. Naga Babu, C/o. 1-8-450-1 & A-49, Ashirwad Building, Near Main Road, Indian Air Lines Colony, Street No.3, Begumpet, Hyderabad - 500003.
3. **Mr. V. Koteswara Rao,** S/o. Harinarayana, R/o. H. No. 1-23-562/1/1, Rajev Nagar, Road No. 1, Bhu Devi Nagar, Alwal, Lotukunta, Hyderabad - 500015. **Also at:** Mr. V. Koteswara Rao, C/o. 1-8-450-1 & A-49, Ashirwad Building, Near Main Road, Indian Air Lines Colony, Street No.3, Begumpet, Hyderabad - 500003.
3. **Ms. K. Devi Sai Varalakshmi,** D/o. Pedakapu, R/o. H. No. 1-23-562/1/1, G K Colony, AP Residential School Street, Tirumalagiri, Hyderabad - 500015. **Also at:** Ms. K. Devi Sai Varalakshmi, C/o. 1-8-450-1 & A-49, Ashirwad Building, Near Main Road, Indian Air Lines Colony, Street No.3, Begumpet, Hyderabad - 500003.
...Defendant/s
Please take the Summons in the above **O.A. No. 222/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 60,15,232.24/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** daily newspaper and posted the matter to **22.11.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **22.11.2023 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the day **9th of October, 2023.**
(By order of the Court)
**Signature of the Officer Authorised to issue Summons**


# వాహన తనిఖీల్లో పట్టుబడిన రూ.72 లక్షలు



వివరాలు వెల్లడిస్తున్న డిసిపి సాయిశ్రీ

**హైదరాబాద్(ఎల్.బి.నగర్), అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలలో సరైన ఆధారాలు చూపకుండా నగదును తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మహేశ్వరం ఎస్ఓటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చైతన్యపురి పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్బీనగర్ జోన్ డిసిపి సాయిశ్రీ, సిఐ నాగార్జునతో కలిసి వారు వివరాలు వెల్లడించారు. దిల్‌సుఖ్‌నగర్ రాజధాని థియేటర్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బిరధార్ సిద్దేశ్వర్, బి.శంకర్‌రెడ్డి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వారి వాహనాన్ని తనిఖీ చేయగా రూ.60 లక్షల నగదు వారి దగ్గర లభ్యమయింది. నగదుకు సంబంధించి సరైన ఆధారాలు వెల్లడించకపోవడంతో నగదు స్వాధీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. లభ్యమైన నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ జోన్ పరిధిలో ఇటీవల జరిగిన వాహనాల తనిఖీలలో సుమారు కోటి రూపాయలపైన నగదు లభ్యమైనట్లు డిసిపి వెల్లడించారు.

### అంతిరెడ్డిగూడ జంక్షన్ వద్ద రూ.7 లక్షల 55వేలు పట్టివేత

**నందిగామం :** ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో నందిగామ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎస్.సురేష్ నేతృత్వంలో నందిగామ పోలీసులు ముమ్మర తనిఖీలను వేగవంతం చేశారు. మండల కేంద్రమైన నందిగామ పరిధిలోని అంతిరెడ్డి గూడ వెళ్లే జంక్షన్ టీపాయింట్ వద్ద పాత జాతీయ రహదారిపై జరిపిన వాహన తనిఖీల్లో ముగ్గురు వ్యక్తుల నుండి రూ .7 లక్షల 55వేలు పట్టుకున్నట్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెల్లడించారు. నగదుకు సంబంధించిన పూర్తి ఆధారాలతో ధ్రువపత్రాలు సమర్పిస్తే నగదును సదురు వ్యక్తులకు అందజేస్తామన్నారు. తనిఖీల్లో ఎఎస్ఐ గోపాల్, ఎస్ఐ కృష్ణకుమార్, కానిస్టేబుళ్ల శ్రీకాంత్, శ్రీశైలం, మహిళా కానిస్టేబుల్ నాగేశ్వర్‌లు ఉన్నారు.

### ద్విచక్రవాహనదారుని నుంచి రూ.3 లక్షలు స్వాధీనం


ఘట్‌కేసర్ పోలీసులు సీజ్ చేసిన నగదు

**ఘట్‌కేసర్:** ఘట్‌కేసర్ పోలీసులు వాహన తనిఖీలో భాగంగా శుక్రవారం ఓవ్యక్తి నుంచి రూ.3 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ చౌరస్తాలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి బైక్‌పై రావడంతో ఆపి బ్యాగును చూసారు. బైక్ (టిఎస్08 ఈఆర్-8625)లో అతను ఏలాంటి ఆధారాలు లేకుండా డబ్బులు తరలిస్తుండగా పోలీసులు ప్రశ్ ంచి సీజ్ చేశారు. పంచనామా నిర్వహించిన అనంతరం నగదును మేడ్చల్ జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదును తీసుకువెళ్లేవారు ఆధారాలు వెంట ఉంచుకోవాతనొ లేకుంటే సీజ్ చేయడం జరుగుతుందన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

### పోలీసుల తనిఖీలో 2,10,400 నగదు సీజ్

**కొమురవెల్లి :** చేర్యాల పోలీసు సర్కిల్ పరిధిలో శుక్రవారం పోలీసుల తనిఖీలలో రూ.2,10,400 నగదు పట్టుబడింది. మద్దూరు మండలం లద్నూర్ చెక్ పోస్టు వద్ద పోలీసుల తనిఖీలో ఒక వ్యక్తి నుంచి రూ.93,400 ఎలాంటి అధారాలు లేకుండా తీసుకెళ్తుండగా సీజ్ చేశారు. కొమురవెల్లి గ్రామ శివారులో చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి నుంచి ఒక లక్ష 17 వేలు ఎలాంటి అధారాలు లేకుండా తీసుకెళ్తుండగా సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. స్వాధీనం చేసుకున్న డబ్బులను జిల్లా ఖజాన కార్యా లయానికి పంపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎవరైనా సరే డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు తప్పని సరిగా ఉండాలన్నారు. మాడల్ కోడ్ అఫ్ కండక్ట్, డబ్బులకు సంబంధించిన ధ్రువపత్రాలు చూపించి రిలీజ్ చేసుకోవచ్చునని తెలిపారు.


**ఈశాన్య రైల్వే** — టెండర్ ప్రకటన నం: 13 తేది: 13.10.2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా టెండర్లకు ఆహ్వానం

భారత రాష్ట్రపతి తరఫున, ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, ఈశాన్య రైల్వే, గోరఖ్‌పూర్ -273012 వారు, ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా ఈ దిగువ ఐటమ్‌ల సరఫరా నిమిత్తం టెండర్లు ఆహ్వానిస్తున్నారు. ఐటమ్‌ల పూర్తి వివరణ మరియు ఇతర నిబంధనలు www.ireps.gov.in పై అందుబాటులో ఉన్నాయి.

| ఐటమ్ నం. | టెండర్ నం. | గడువు నాటికి | స్టోర్స్ యొక్క సంక్షిప్త వివరణ | సేకరణకు రిజర్వ్‌డ్ అయిన దీన్ నుండి |
|---|---|---|---|---|
| 1 | 22231300A | 20/11/23 | ఫ్లెక్స్ బాల్ కేబుల్ పొడవు (L)-4024mm వగైరా | -- |
| 2 | 22232187A | 20/11/23 | గ్యాంగ్‌వే బ్రిడ్జి మౌంటింగ్ వగైరా | -- |
| 3 | 22231169 | 14/11/23 | అడాప్టర్ (నేరో జా) క్లాస్ 'E' 6"x11" వగైరా | RDSO |
| 4 | 22232186A | 14/11/23 | లోపల డస్ట్‌బిన్ వగైరా | -- |
| 5 | 22231491A | 13/11/23 | ఫ్లెక్స్ బాల్ కేబుల్ పొడవు (L)-2333mm వగైరా | -- |
| 6 | 33230014A | 10/11/23 | మెటల్ ఆక్సైడ్ గ్యాప్‌లెస్ వగైరా | CORE |
| 7 | 22221813A | 09/11/23 | 1600 HP DEMU కొరకు ఎయిర్ ఫిల్టర్ వగైరా | -- |
| 8 | 22231545 | 07/11/23 | కాన్‌స్టంట్ పోలీయూరిథేన్ కొరకు కిట్ | RDSO |
| 9 | 22221469B | 06/11/23 | హైట్ అడ్జస్ట్‌మెంట్ కొరకు ప్యాకింగ్ వగైరా | -- |
| 10 | 24235011 | 06/11/23 | N-32 ట్యాప్ ఛేంజర్ (GR) వగైరా | CLW |
| 11 | 33231088A | 03/11/23 | జాయింట్‌లెస్ గ్రూవ్ కాపర్ కాంటాక్ట్ వగైరా | CORE |
| 12 | 24230169 | 03/11/23 | ఈక్వలైజర్ (మోడిఫైడ్) నాన్ మెటాలిక్‌తో వగైరా | CLW |
| 13 | 21235010 | 30/10/23 | సరఫరా, స్థాపన మరియు కమిషనింగ్ వగైరా | -- |
| 14 | 21235011 | 30/10/23 | సరఫరా, స్థాపన మరియు కమిషనింగ్ వగైరా | -- |
| 15 | 28220723C | 26/10/23 | ఫాగ్ సిగ్నల్ డిటొనేటింగ్ వగైరా | -- |
| 16 | 24235012 | 25/10/23 | సరఫరా, స్థాపన మరియు కమిషనింగ్ వగైరా | -- |
| 17 | 29235076A | 23/10/23 | ఫైబర్ లేజర్ కట్టింగ్ మెషీన్ వగైరా | -- |

CPRO/S-79 — ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్ మేనేజర్, గోరఖ్‌పూర్.

రైలులో బీడీ / సిగరెట్ కాల్చవద్దు

వార్త

మాట మానవత్వానికి ప్రతీక,
నిశ్శబ్దత దైవత్వానికి సంకేతం.
-థామస్ కార్లైల్

# కమ్ముకొస్తున్న కాలుష్యమేఘాలు

కాలుష్యనివారణకై పాలకులు ఆచరణ యోగ్యంకాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ సమస్యను రోజురోజుకు జటిలంచేస్తున్నారు. ఫలితంగా దేశంలో ఎన్నో నగరాలు, పట్టణాల్లో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. కోట్లాది మంది పౌరులు అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఒక నిర్దిష్టమైన విధానం లేకపోవడం, ఉన్న చట్టాలను అమలు చేయలేకపోవడంతో కాలుష్యం అంతకంతకు పెరిగిపోతున్నది. రానురాను మనిషి మనుగడకే ప్రమాదం తీసుకొచ్చే పరిస్థితులు ముంచుకొస్తున్నాయని పర్యావరణ ప్రేమికులు హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా మానవుడు ప్రకృతిపై చేస్తున్న విధ్వంసం అంతకురెట్టింపు స్థాయిలో తిరగబడి ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. తమలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనట్లంటా అన్నట్లుగా ప్రకృతి వ్యవహరిస్తుండడంతో పరిస్థితి రాను రాను దారుణంగా తయారవుతున్నది. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా అటు వాయుకాలుష్యం, ఇటు నీటికాలుష్యం అంతకంతకు విజృంభిస్తున్నది. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడంలో కీలకపాత్ర వహించే అడవులపై మానవుడు చేస్తున్నవిధ్వంసం అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా పరిశీలించినా దాదాపు రెండు వందల కోట్ల మందికిపైగా అటవీ వనరులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. భూతాపాన్ని పెంచే కార్బన ఉద్గారాలను పన్నెండు నుంచి ఇరవైశాతం తగ్గించడంలో అడవుల పాత్ర కీలకం వహిస్తున్నదనేది వాస్తవం. ప్రాణవాయువు అధికశాతం అందించడంతోపాటు ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తున్న అడవుల విస్తీర్ణం నానాటికీ తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. మొత్తం ప్రపంచంలోని అటవీ విస్తీర్ణం దాదాపు ఐదువందల తొంభైకోట్ల హెక్టార్లలో యేటా పది, పదిహేనుకోట్ల హెక్టార్ల అటవీ ప్రాంతం కోతలతోపాటు రకరకాల కారణాలతో తగ్గిపోతున్నది. భారతదేశానికి సంబంధించి 1952 నివేదిక ప్రకారం దేశభూభాగంలో ముప్ఫైమూడు శాతం విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. ఎత్తైన పీఠభూమి ఉన్న ప్రాంతాల్లో అరవై శాతం మైదానా భూముల్లో ఇరవైశాతం ఖచ్చితంగా ఉండాలనే నిబంధనలు ఘోషిస్తున్నాయి. కానీ ఈశాన్య భారతంలో మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఛత్తీస్‌గడ్, అండమాన్ నికోబార్ ప్రాంతాల్లో కొంతమేరకు ఈ లక్ష్యాలకు అనుగుణంగా అడవులు విస్తరించి ఉన్నాయి. కానీ దేశవ్యాప్తంగా చూస్తే 2019 నాటి నివేదిక ప్రకారం దేశంలో అటవీ విస్తీర్ణం 21.67 శాతానికి తగ్గిపోయింది. తెలంగాణలో కేవలం 18.36శాతం కాగా ఆంధ్రప్రదేశ్‌లో 17.78 శాతం మాత్రమే ఉంది. కేరళలో మొత్తం 54.42 శాతం, అరుణాచల్‌ప్రదేశ్‌లో 79.63 శాతం, మేఘాలయలో 76.33శాతంతో ఉన్న ఆయా రాష్ట్రాలు ముందున్నాయి. మొత్తం మీద దేశవ్యాప్తంగా పరిశీలిస్తే అడవుల విస్తీర్ణం రానురాను తగ్గిపోతున్నది. దీంతో భూతాపం పెరిగిఅధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇవే పరిస్థితులు కొనసాగితే వాతావరణంలో అతిభయంకరమైన మార్పులు చోటు చేసుకుంటాయని ఒక్క మానవుడికే కాదు మొత్తం ప్రాణకోటి మనుగడకే ప్రమాదం సంభవించే పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ విపత్తులను దృష్టిలో ఉంచుకొనే ముందు ముందు తీసుకోవాల్సిన చర్యలు చర్చించేందుకే ఐక్యరాజ్యసమితి ఎన్నోసార్లు ప్రపంచస్థాయిలో సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నది. 2015 పారిస్‌లో జరిగిన వాతావరణ ఒప్పంద సదస్సులో సగటున ఉష్ణోగ్రతల పెరుగుదల, పారిశ్రామికీకరణకు ముందుకంటే రెండు డిగ్రీలు సెంటిగ్రేడ్ తక్కువ ఉండేలా ప్రపంచదేశాలు పట్టుదలతో కృషి చేయాలని నిర్ణయించాయి. ఈ ఒప్పందం ప్రకారం భారత్‌లో 2030 నాటికి మూడువందల కోట్ల టన్నులబొగ్గుపులుసు వాయువుకు సమానమైన ఉద్గారాలను తగ్గించడానికి వీలుగా అటవీ విస్తీర్ణం చేపట్టాలని నిర్ణయించారు. అందుకు దేశంలో అటవీ విస్తీర్ణం ప్రస్తుతం ఉన్న దానికంటే మరో పన్నెండు శాతం పెరిగి ముప్ఫైమూడు శాతానికి చేరాలి. కానీ ఆ స్థాయిలో చర్యలు లేవు. తగ్గడం లేదు. 2015 నుంచి 2019 నాటికి అటవీ విస్తీర్ణం కేవలం 0.33 శాతమే నమోదైంది. మరొకపక్క అడవుల నరికివేత యధేచ్ఛగానే జరుగుతున్నది. ముప్ఫైమూడు శాతానికి ఎప్పటికి చేరుకుంటుందో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఒకపక్క కోట్లాది మొక్కలు నాటుతూ విస్తీర్ణం పెంచేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఆశించిన మేరకు ప్రయోజనం చేకూర్చడం లేదు. ఇక నగరాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. ప్రపంచ జనాభాలో దాదాపు సగానికిపైగా నగరాల్లోనే ప్రస్తుతం నివసిస్తున్నది. 2050నాటికి నగరాల జనాభా మరో మూడువందల కోట్లమంది జమపడతారని అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం సుమారు రెండు శాతమే అయినప్పటికీ ఆర్థిక రథానికి కావలసిన చోదకశక్తిని ఆ నగరాలే అందిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా స్థూలదేశీయోత్పత్తిలో దాదాపు అరవై శాతం కేవలం ఆరేడువందల పట్టణ కేంద్రాల్లోనే జరుగుతుందంటే నగరాలు, పట్టణాల ప్రాంతాలు ఎంత ప్రాధాన్యత ఉందో అర్థంచేసుకోవచ్చు. మరొకపక్క అరవై నుంచి డెబ్భైశాతం వరకు ఇంధన వనరులన్నీ వినియోగించుకోవడంతోపాటు కర్బన ఉద్గారాలలో 75శాతం దాకా నగరాలే వెలువరిస్తున్నాయి. అందుకే ఆ నగరాల్లో ఊపిరి అందని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భారతదేశంలో పట్టణీకరణ ఊహించనివిధంగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణాలప్రాంతాల్లో జనాభా 28.61 కోట్లు కాగా ఇప్పుడది దాదాపు నలభై కోట్లకుపైగా చేరుకున్నది. రానురాను పరి స్థితి విషమిస్తున్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్ప టికైనా సమస్యతీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలు ప్రకటించి అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.



మానవత్వం విజయం పొందాలంటే సాత్విక శక్తి అవసరం.

బాబా సాహెబ్



మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు మానవత్వాన్ని కోల్పోతాడు.

ఇలియట్

# ఇంకెంతకాలం ఈ వాచావాత్సల్యం

**రైతులను దగా చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్న నకిలీ వ్యాపారాన్ని టాడా వంటి చట్టాలు ప్రయోగించి నిరోధించాలి. రాజకీయాలకు అతీతంగా ఆశ్రితపక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్ట వేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షపాతం అంటూ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలంగడిపితే రైతులకు న్యాయం జరగదు. ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉంటాయి. వ్యవసాయ రంగం సంక్షోభంలోనే కూరుకుపోతూ ఉంటుంది. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమేననే విషయాన్ని విస్మరించరాదు. రైతుల సంక్షేమం కోసమే చేశామని చెప్పుకుంటున్న చట్టాలే వారిని సంహరిస్తుంటే చూస్తూ ఉండడం భావ్యంకాదు.**

దామెర్ల సాయిబాబా

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాట లేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు ఇందుకు అద్దంపడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడంలేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకున్నా దేశంలో రైతుల పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతులు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నారు. ' నీ చేతన్, నా చేతన్ వరమడిగిన కుంతిచేత, వాసవిచేతన్...అరయంగా కర్ణులీడిగే ఆర్వురి చేతన్..' అన్నట్లు రైతుల ఈ దుస్థితికి ఎంతోమంది, మరెన్నో విభాగాలతోపాటు ప్రకృతిచేస్తున్న విన్యాసాలు కూడా కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ రైతులపట్ల పగబట్టి పంతంపూని దెబ్బమీద దెబ్బ కొడుతున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో వరదల బీభత్సంతో అల్లాడిపోతే మరికొన్ని చుక్కనీటి కోసం ఆర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టి, కుంభవృష్టి వరుణదేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో సాగునీటి సంగతి దేవుడెరుగు. తాగునీటికి కటకటలాడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఈసారి దేశవ్యాప్తంగా దాదాపు ఐదువందల జిల్లాల్లో కరవుఛాయలు కన్పిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాల మీదనో బతకాలని దేశంలో ఏ రైతు కోరుకోవడం లేదు. కోరుకోరు కూడా. వారికి న్యాయబద్ధంగా రావాల్సింది, కావాల్సింది వారికి సకాలంలో అందిస్తేచాలు. కానీ ఆ బాధ్యతను నిర్వహించడంలో పాలకులు విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఆ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు, వ్యవసాయరంగం కుదేలుకావడానికి కారణమవుతున్నాయి. ఆ విషయాలన్నీ విస్మరించి ఏదో చేస్తామని అంటూ ప్రకటించడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటుధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహార మందులు. మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నాణ్యమైన విత్తనాలు సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించాలి. ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులకు చెప్తూనే ఉన్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. నాసిరకం విత్తనాల విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోవడంపై తాజాగా మంగళవారం తెలంగాణా హైకోర్టు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విత్తనాల కోసం రైతులు ప్రవేటు వ్యాపారులపై ఆధారపడాల్సి వస్తుందని, వారిపై ప్రభుత్వ నియంత్రణ లేదంటూ అందిన ఓలేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వాజ్యంగా పరిగణనలోకి తీసుకొంది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ ఎన్‌వి శ్రవణ్‌కుమార్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. రాష్ట్రంలో రైతులు అధిక దిగుబడులు వస్తాయనే ఆశతో ప్రైవేటు వ్యాపారుల మాటలు నమ్మి విత్తనాలు కొనినష్టపోతున్నారని ఆ లేఖలో పెర్కొన్నారు. ఆ ఉత్తరంలోని అంశాలను పరిశీలించిన ధర్మాసనం ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి, వ్యవసాయరంగ ముఖ్యకార్యదర్శికి, రాష్ట్ర పోలీసు డెరెక్టర్ జనరల్ తోపాటు మరికొందరి ఉన్నతాధికారులకు నోటీసులు ఇచ్చింది. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రాను రాను తీవ్ర రూపం దాల్చుతున్నది. తలతాకట్టుపెట్టి అప్పోసప్పో చేసి మొత్తం పెట్టుబడిపెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో, లేక నకిలీవో అని తేలితేరైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీ పెట్టుబడికి అప్పుతెచ్చే మార్గంలేక మరోతోవలేక ఆత్మాభిమానం చంపుకొని అప్పులవారి ముందు తలవంచుకోలేక, అన్నదాతలు బలవన్మరణాలకు గురవుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరు కాదు దేశవ్యాప్తంగా వేలాది మంది నేలతల్లిని నమ్ముకున్న



హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఇప్పుడు ఈ ప్రభుత్వాలు వచ్చినతర్వాత మొదలు కాలేదు. గత రెండుమూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తుంది తప్ప తగ్గడం లేదు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తిరైతులు, మిర్చిరైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్నిరకాల రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వ్యవసాయాన్ని ఇంతగా సంక్షోభంలోకి నెడుతున్న ప్రధాన కారణాల్లో ఒకటైన ఈ నకిలీ విత్తనాలను నిర్మూలించేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా, కేసులు పెడుతున్నా అవి ఆగడంలేదు. చట్టంలోనే లోపంఉంది. విత్తన చట్టం అన్నదాతల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టి వేయలేం. వాస్తవంగా ఆయా రాష్ట్రాల వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనా సేకరించి పరీక్షిస్తే తప్ప విత్తనాల అక్రమ వ్యాపారం బయటపడే అవకాశం లేదు. అవసరం మేరకు ప్రయోగశాలలు లేకపోవడం, అవినీతి చోటుచేసుకోవడంతో క్షేత్ర స్థాయిలో సమస్యలు పీడిస్తున్నాయి. విత్తన నాణ్యత నిర్ధారణ పరీక్షలు మొక్కుబడిగా మారాయి. కేంద్రప్రభుత్వం అనుమతి లేకుండా పర్యావరణానికి విఘాతం కల్పించే 'హెర్బిసైట్ టాల రెంట్' (హెచ్‌టి) పత్తివిత్తనా లను తెలంగాణ, ఏపి, గుజరాత్, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో యధేచ్ఛగా అమ్ముతున్నారు. ఈ విత్తనాలు విత్తిన తర్వాత కలుపు మొక్కలు లేకుండా చేయడానికి 'గ్లైఫోసెట్' అనే విషపూరిత రసాయనాన్ని వాడడంతో ఆ ప్రాంతంలో 'హెచ్‌టి' పత్తిమొక్కలు తప్ప మిగతా అన్నిమొక్కలు నల్లగామారి కనుమరగవుతాయి. ఈ రసాయనాన్నివాడితే పర్యావరణానికి తీవ్ర విఘాతం కలిగిస్తుందనే ఉద్దేశ్యంతో హెచ్‌టి పత్తివిత్తనాలను కేంద్రప్రభుత్వం అనుమతించడం లేదు. అయినా కొన్ని ప్రైవేట్ కంపెనీలు ఏదోఒక పేరుపెట్టి అమ్ముకుంటున్నారు. యేటా లక్షలాది ఎకరాల్లో సాగవుతున్నా పట్టించుకునేవారు లేరు. ఇకపోతే అన్నింటికంటే ముఖ్యమైంది, మూలమైంది గిట్టుబాటుధర. వ్యవసాయరంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమిసంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కేంద్ర పెద్దలు పెంచిన డీజిల్ ధర వ్యవసాయరంగంపై తీవ్రప్రభావం చూపుతున్నది. గతంలోగంటకు ట్రాక్టర్‌కు దుక్కిదున్నేందుకు ఆరేడువందల నుండి ఇప్పుడు పధ్నాలుగు వందల వరకు చేరిపోయింది. కూలీల రేట్లు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. గ్రామీణ ఉపాధి హామీపథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగాన్ని కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో ఎంతో కష్టపడి సాగుచేసినా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతుధరకు అమ్మినా ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. సాగు చేస్తే నష్టంవస్తుందనే ఆలోచనలతో వ్యవసాయానికి మంగళంపాడుతున్నారు. కాడి కిందపెడుతున్నారు. ఇక నిషేధించిన ఎన్నో క్రిమిసంహారక మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. కేసులు పెట్టినా చట్టంలోని లొసుగులను ఆసరా చేసుకొని ఈ కేసుల నుంచి సులభంగా బయటపడుతున్నారు. అందుకే చట్టమన్నా, అధికారులన్నా నకిలీ వ్యాపారుల్లో భయంభక్తి లేకుండాపోతున్నది. ఇందులో కొందరి రాజకీయ నాయకుల హస్తం ఉండడంతో అధికారులు కూడాచర్యలు తీసుకోవడానికి వెనుకా ముందు ఆలోచించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విత్తన చట్టాన్ని మరింత పటిష్టంచేస్తూ రూపొందించిన ప్రతిపాదనలు ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాదాపు అటకెక్కించారనే చెప్పొచ్చు. అది పార్లమెంటు ఆమోదం పొంది చట్టరూపం దాల్చకుండా ఈ నకిలీ వ్యాపారులే అడ్డుపడుతున్నారనే ప్రచారానికి బలం చేకూరేలా పాలకపెద్దల ధోరణులు ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్రం ఈ విత్తన చట్టానికి విముక్తి కల్పించాలి. రైతులను దగా చేస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్న నకిలీ వ్యాపారాన్ని టాడా వంటి చట్టాలు ప్రయోగించి నిరోధించాలి. రాజకీయాలకు అతీతంగా ఆశ్రితపక్షపాతం లేకుండా కొరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్ట వేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షం అంటూ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలంగడిపితే రైతులకు న్యాయం జరగదు. ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉంటాయి. వ్యవసాయ రంగం సంక్షోభంలోనే కూరుకుపోతూ ఉంటుంది. ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన ఆహారోత్పత్తులు వారి 'చెమట' పుణ్యమేననేవిషయాన్ని విస్మరించరాదు. రైతుల సంక్షేమం కోసమే చేశామని చెప్పుకుంటున్న చట్టాలే వారిని సంహరిస్తుంటే చూస్తూ ఉండడం భావ్యంకాదు. ●

# ప్రమాణాల అమలుపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రపంచ లేదా అంతర్జాతీయ ప్రమాణాల దినోత్సవం ప్రతిసంవత్సరం అక్టోబరు 14న నిర్వహించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజినీర్స్ (ఎఎస్ఎంఈ) ఇంటర్నేషనల్ ఎలక్ట్రో టెక్నికల్ కమిషన్ (ఐఈసి) ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ) ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజినీరింగ్ టాస్క్‌ఫోర్స్ (ఐఈటిఎఫ్) వంటి ప్రమాణాల అభివృద్ధిసంస్థలలో వినియోగదారులు, నియంత్రకాలు, పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ రోజు ఉద్దేశ్యం. వేలాది మంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపుకుంటారు. 1946 అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. దానికి గుర్తుగా అక్టోబరు 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపబడుతుంది. ఒకసంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రామాణిక సంస్థ ఏర్పడినప్పటికీ 1970 వరకు మొదటి ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపుకోలేదు.




ప్రస్తుతం ఈ సంస్థలో 125 సభ్యదేశాలున్నాయి. ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగదారులలో అవగాహన పెంచుతారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేర్వేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ 2014 అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజు ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది. 1947లో భారతదేశంలో బ్యూరోఆఫ్ ఇండియాన్ స్టాండర్డ్స్ చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసనబద్ధమైన సంస్థగామార్చారు. అప్పటినుంచే ఐఎస్ఐ ముద్ర ప్రకటితమైనది. ఈముద్రగల వస్తువులు నాణ్యతకలిగినది. 1947లో భారతీయ ప్రమాణాలసంస్థ మొదటి రెండు విభాగాలను ఏర్పాటుచేసింది. ఒకటి బట్టలకు, రెండవది ఇంజినీరింగ్‌కు సంబంధించినది. ఈసంస్థ నిర్ణయించిన తొలి ప్రమాణి ఏమిటో తెలుసా!మన జాతీయ పతాకం ఎంతపొడవు, వెడల్పు ఉండాలన్నది ఈసంస్థ నిర్ణయించింది. 1951లోఆనాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూసంస్థ కార్యాలయంలో స్వీకరించారు. అంతేకాదు మెట్రిక్ విధానాన్ని దేశంలో1955లో ప్రవేశపెట్టారు. తర్వాత తూనికలు, కొలతల పరిమాణాన్ని, చట్టాన్ని ఆమోదించింది. కాలక్రమంలో టెలికమ్యూనికేషన్స్, టీకాలు, నూనెగింజలు, తాగునీరు, పాడిపరిశ్రమ వంటివి కూడా ఈసంస్థ పరిధిలోకి చేర్చారు. ఐఎస్ఐ మార్కుసంస్థ అనుమతిలేనిదే ఎవరూ వాడకూడదు. అన్ని సాంకేతిక పరీక్షలు, తనిఖీలు నిర్వహించిన దరిమిలా ఒక సంవత్సరానికి ఐఎస్ఐలైసెన్స్ ఇస్తుంది. ప్రతి సంవత్సరం రెన్యువల్‌చేసుకోవాలి. ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణసంస్థలు ఈ రోజునే ప్రారంభించాయి. కనుక ఈరోజున స్టాండర్డ్స్‌డేగా జరుపుకుంటారు. ●

# కార్పొరేట్ విషసంస్కృతికి చరమగీతం పలకాలి..

గడీల సుధాకర్ రెడ్డి

మానవ సమాజ పురోగమనానికై, హేతుబద్ధ అభ్యుదయ జీవనానికై సుఖమయ క్రమబద్ధ జీవనానికై మనం అనేక వ్యవస్థలు ఏర్పాటు చేసుకున్నాం. ఆర్థిక వ్యవస్థ, విద్యా వ్యవస్థ, వైద్యవ్యవస్థ, రవాణా వ్యవస్థ, వ్యవసాయ వ్యవస్థ, సాంకేతిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ మొదలగునవి ముఖ్యమైనవి. ఏర్పాటు చేసుకున్న వ్యవస్థలన్నీ మానవ జాతి పురోగమనానికే అనేది నగ్నసత్యం. వీటన్నింటిని నడిపించేది రాజ్యాంగం. కింగ్ ఆఫ్ ఆల్ సిస్టమ్స్ ఈజ్ పొలిటికల్ సిస్టమ్. పొలిటికల్ సిస్టమ్ సరిగా నడవాలంటే నైతిక విలువలతో కూడిన విద్య అత్యవసరం. నైతికత లేని ఏ వ్యవస్థ అయినా మానవ జాతి అధోగతికి రహదారులు వేస్తుంది. ఇప్పుడునైతికత లోపం అన్నివ్యవస్థలలోపతాక స్థాయికి చేరుకుని అనేక అంతరాలు, అపసవ్య పోకడలు, వక్రమార్గాలు, అవినీతి, అన్యాయం, దుర్మార్గం, అమానుషత్వం చెలరేగి సగటు మనిషి జీవితం కడు దైన్యస్థితిలో కొట్టుమిట్టాడేలా చేస్తున్నాయి. అనవసరమైన ఆడంబరాల వెంపర్లాటలో భాగంగా బహుళాంతస్తుల భవన నిర్మాణాలకై, కార్లు, కలర్ టీవీలు, ఖరీదైన కంప్యూటర్ల కొనుగోలుకు ప్రపంచీకరణ సృష్టిస్తున్న ప్రతి చెత్త వస్తువుల కొనుగోలుకై తహతహలాడుతూ వస్తు, ధన వ్యామోహంలో మునిగి తేలుతూ అక్రమార్జనకు ఆజ్యంపోస్తున్నారు. నిరాడంబర సంతృప్తికర జీవనం వెళ్లదీయాల్సిన చోట అధిక ధనసముపార్జన ఆశలసౌధంలో అసంతృప్తితో అతలాకుతలమవుతున్నాడు సగటు మానవుడు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల అన్నిరంగాలలో అధిక లాభార్జనకై మనిషి నిండు స్వార్థపరుడై మంచినీళ్ల వ్యాపారం, గుడుల, బడుల వైద్యశాలల, రవాణా, రాజకీయ వ్యాపారం మితిమీరిపోయి, కార్పొరేట్ విషసంస్కృతి మనిషి జీవితాన్ని అడుగడుగున ప్రభావితం చేస్తూ అతలాకుతలం చేయడం జరుగుతుంది. మనిషి స్వేచ్ఛ కార్పొరేట్ వ్యవస్థల కబంధహస్తాల్లో చిక్కుకుపోయింది. ఒక అమానవీయ సమాజం నెలకొంది. బహుళజాతి కంపెనీలు కార్పొరేట్ వ్యవస్థలను పెంచిపోషించి శాశ్వతీకరణ దిశలోరాజకీయ వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకొని పరిపాలన సాగిస్తోంది. ఇప్పుడు కార్పొరేట్ రాజకీయాలు అనగా పెట్టుబడికి పెద్దపీట వేసే ధనవంతుల రాజకీయాలు నడుస్తున్నాయి. కానీ మనకు కావాల్సినవి గుణవంతుల రాజకీయాలు. గుణవంతులు లేని రాజకీయాల వలన సగటు మనిషి సవాలక్ష సమస్యలతో సతమతమవుతున్నాడు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వైద్యశాలలు పేరున విద్య, వైద్య వ్యాపారానికి తెరలేపి సగటు మనిషిని ఆర్థికంగా అణగతొక్కుతూ, దివాలా తీయించి ఆత్మహత్యలకు దారులు వేస్తున్నారు. విద్య, వైద్య వ్యాపారాలతోపాటు స్వార్థం తలకెక్కి మంచినీళ్ల వ్యాపారం, రవాణా వ్యాపారం, సేద్య వ్యాపారం, ఆఖరుకు భక్తినీ వ్యాపారంగా మార్చి విచ్చలవిడి దోపిడీ సంస్కృతికి దారితీసి అన్నదాతల, చేనేత కార్మికుల, విద్యార్థుల ఆత్మహత్యలకు బలవన్మరణాలకు రాచబాట వేశారు. నైతిక విలువలు శూన్యస్థితికి చేరి అయ్యోపాపం అనేవాళ్లు కరవై సమాజమంతా నైతిక సంక్షోభానికి గురైంది. ప్రజలనుద్ధరించడానికై ఎన్నుకోబడుతున్న పాలకులు కార్పొరేట్‌ల బానిసలుగా వ్యవహరిస్తూ ప్రజలకే ఎసరుపెట్టే ప్రజావ్యతిరేక సంస్కరణలను నిర్బంధంగా ప్రవేశపెడుతూ పేద, ధనిక అంతరాలను పెంచి పోషిస్తున్నారు. రాజకీయులు జీతభత్యాలు పెంచుకోవడం నూటికి నూరుశాతం వ్యాపార రాజకీయ సంస్కృతే. ఎన్నికల్లో విపరీతంగా పెట్టుబడి పెడుతూ ధన వ్యామోహాలు, ప్రజాపీడకులు రాజకీయరంగ ప్రవేశం చేయడం సర్వసాధారణమైపోయింది. ప్రజలతో మమేకమై తిరగాల్సిన నాయకమణులు వ్యక్తిగత సెక్యూరిటీ లేక తిరగలేని దుర్మార్గ రాజకీయాలు ప్రజల సొమ్ముతో ప్రజలనే వంచిస్తున్నాయి. అడుగడుగున మనిషి మౌళికావసరాలన్ని వ్యాపారమయమై షైలాక్‌ల సంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వస్తోంది. మిడాస్ లాగా ధనదాహంతో ఎవరికి వారే జీవనానికి కారకుడవుతున్నాడు. వ్యాపార చదువులు మనిషిని మృగంలా మార్చేస్తున్నాయి. ఆటపాటలు లేని చదువులు అన్ని అనర్థాలకు కారణమవుతున్నాయి. అన్ని రంగాలలో యాంత్రికత చోటు చేసుకుని చివరకు మనిషే యంత్రంలాగా పనిచేస్తున్నాడు. సహజ సిద్ధ భావనలన్నీ శుష్కించిపోయి తోటి మనుషులపై చూపాల్సిన కరుణ, జాలి, ప్రేమ, అనురాగం సహకారం భావన అడుగంటిపోయినాయి. ధనవ్యామోహంలోయాంత్రిక జీవనంలో ఆవిరైపోయినాయి. అనేకానేక అవలక్షణాలతోపైకి నీతులు చెప్తూ గోతులు తవ్వేమేడిపండు చందంగా పైన పటారం, లోన లొటారంగా మనిషి జీవితం తయారైంది. ఎవరేమనుకుంటే మనకేంది అనే ధోరణి మనిషి మెదడును ఆవరించింది. వైద్య వ్యాపారం సగటు అమానుషత్వాన్ని వ్యాపార వైద్యంపెంచి పోషిస్తుంది. శవాలను కూడా వదలకుండా లక్షల రూపాయలను లాగేస్తున్న కార్పొరేట్ వైద్యవిధానం నేడు నెలకొన్నా అడిగే నాథుడే లేడు. పాలకులనే విద్యావైద్య వ్యాపారులు శాసిస్తున్న పాలనలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. కార్పొరేట్ పన్నగాలతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయినాయి. పోతూనే ఉన్నాయి. సహజ ఆహారం, సహజ సిద్ధమైన మంచినీళ్లలేని దైన్యస్థితి. అంతా కల్తీ. పండ్లు, ఆకుకూరలు కూరగాయలు, పాలు, ఔషధాలు అన్నీ కల్తే. కల్తీపెరిగిన నుండే కార్పొరేట్ హాస్పిటల్స్ రోగులతో కళకళలాడడం నేటి అభివృద్ధి. పర్యావరణ విధ్వంసం నేటిఅభివృద్ధి. కల్తీ కూడు తిని రోగాలపాలవ్వడమే నేటిఅభివృద్ధి. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, ఆర్థికసరళీకరణ విధానాల వికృత చేష్టలకు మనిషనే వాడు గల్లంతు కావడమే వాళ్ల నిరంతరం ఊదరకొడుతున్న అభివృద్ధి. ధనకేంద్రీకరణ అభివృద్ధి, రైతుల విద్యార్థుల ఆత్మహత్యలు బలవన్మరణాలు అభివృద్ధి ఇంకా అనేక వికృతరూపం దాల్చిన అభివృద్ధి 99.9 శాతాన్నిదోచి 0.1శాతానికి పెట్టడమే గతమూడున్నర దశాబ్దాలఅభివృద్ధి. అన్ని వ్యవస్థల ప్రక్షాళనకై నేటి యువత ఉద్యమించాల్సిన తరుణం ఆసన్నమైంది. రాజకీయ వ్యాపారులను తిరస్కరించి ప్రజాసేవకులకు పెద్దపీట వేసేలా రాబోయే ఎన్నికల్లో ఆలోచించి ఓటువేయాలి ఓటర్లు. నిరాడంబర రాజకీయాలకు పెద్దపీటవేస్తేనే ప్రజల సొమ్ము ప్రజాభివృద్ధికి తోడ్పడుతుంది. అటువైపుగా రాజకీయాలను నడిపించేశక్తి ప్రజలఐకమత్యంతోటే సాధ్యం. ●

# ప్రజావాక్కు



## రేషన్ బియ్యం ఇబ్బందులు

ఆహార భద్రత కార్డులలో చాలాసంవత్సరాల నుంచి అందులో మరణించిన కుటుంబసభ్యుల పేర్లను రేషన్‌కార్డుల్లో తొలగించకపోవడంవల్ల ప్రతినెల అదనంగా బియ్యం పంపిణీ జరుగుతుంది. దీనికి అడ్డుకట్టవేయడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు ఉన్నవారందరు చౌక ధరలకుదుకాణాల్లో వేలిముద్రలువేసి ఈ-కేవైసీ చేయించుకోవాలని చెప్పడంతో ప్రజలందరూ రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. కొన్ని చోట్ల కుటుంబ సభ్యుల వేలిముద్రలు సరిగా పడడం లేదు. అలాగే ఈ నెలచివరి వరకుమాత్రమే గడువు ఉందని ఈలోగా ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని లేకపోతే రేషన్ కార్డుల్లో పేరుఉండదని, తద్వారా బియ్యం రావనే ప్రచారం జరుగుతుండడంతో ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారు. ఆధార్ కార్డుల అప్డేట్ కోసం జనాలు మీ-సేవ కేంద్రాలకు వెళ్తున్నారు. దీన్ని అదునుగా చేసుకొని మీ-సేవ నిర్వాహకులు కొంత మంది ఎక్కువ డబ్బులను వసూలు చేస్తున్నారు.

-కొలిపాక శ్రావణ్, కొండాపూర్

## సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్న దురలవాట్లు!

అతిచిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలోవిచక్షణజ్ఞానం కోల్పోయిచెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు, జననీ జనకులకు పుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమ ధర్మరాజులా మారుతున్న నేటి యువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం. ఏదిఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈ అత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు.

-బి.మధుసూదన రెడ్డి, నంద్యాలజిల్లా

## పెరుగుతున్న నిరుద్యోగం

నిరుద్యోగం అనే పెనుభూతంగా విస్తరిస్తోంది. ప్రజల జీవన విధానం మెరుగుపడిందని కొన్ని ఉదాహరణలు చెప్పి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తాను మద్యం సేవించి నలుగురికి మద్యం ఇవ్వడం అభివృద్ధి అంటా. అలాగే ఖరీదైన వస్తువులు కొని వాడడం కూడా అభివృద్ధి అంటున్నారు. నిరుద్యోగం ఉంటే జీతాలుండవు.

-కె.శశిధర్, విశాఖపట్నం

## ఖరీదైన ప్రజాస్వామ్యం!

ఈ మధ్య ఒక జాతీయ ఆంగ్ల పత్రికలో తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో రెండుప్రధాన పార్టీలు దాదాపు 4,500 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు, ఎక్కువ నియోజకవర్గాల్లో 25కోట్ల కంటే ఎక్కువ పెడుతున్నట్లు, ఇదివరకే ఈ డబ్బంతా అంతటా చేరినట్లు వార్త వచ్చింది. నిజంగా ఇది చాలా దురదృష్టకరం. ప్రజాస్వామ్యం ఇంతఖరీదుకు వచ్చిందా? రాష్ట్ర శాసనసభలోకి వెళ్లేందుకు ఇంతడబ్బా? అభ్యర్థులు ఓట్లు కొంటున్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఓటును అమ్ముకుంటున్నారు. ప్రతిసారి ఖర్చు పెరుగుతుందనే కానీ తగ్గడంలేదు. ఈ డబ్బుతో ఎన్నో అభివృద్ధి పథకాలు చేయవచ్చు కదా. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు నవ్వులపాలు కావడం లేదా? ప్రపంచంలో మన అత్యంత గొప్ప ప్రజాస్వామ్యం? ఇంత ఖరీదైనప్రజాస్వామ్యం ఈ భూగోళంమీద ఎక్కడైనా ఉందా? 4500 కోట్ల రూపాయలకు జిఎస్టీ ఎంతవస్తుంది? ప్రభుత్వం కొంతఆదాయం కోల్పోయినట్లే కదా?

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా

## డబ్బులున్న వారిదే గెలుపు

డబ్బులున్న ధనవంతులేరాజకీయాలలో ఉండగలుగుతున్నారు. వారే పార్టీలు పెట్టగలుగుతున్నారు. అవినీతిపనులు చేసి అక్రమంగా సంపాదించిన ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఎన్నికలలో గెలవగలుగుతున్నారు. అధికారంలోకి రాగలుగుతున్నారు. ఆ తరువాత వీరికి తిరుగు ఉండడంలేదు. ఎంతో మంది ఏకమైనా ఎన్ని పార్టీలు పోటీ చేస్తున్నా గెలుపు వారినే వరిస్తోంది. ఉప ఎన్నికల్లో కూడా వీరిని ఓడించలేకపోతున్నారు. దీంతో వీరు తమకిక ఓటమే లేదని తమని ఎవరూ కదిలించలేరని కొన్ని దశాబ్దాల పాటు అధికారం మాదేనని మంత్రులుగా మేమే ఉంటామని చెప్పుకుంటున్నారు. అయితే మహానేతలే ఎన్నికల్లో ఓటమిపాలై తెరమరుగు అయిన చరిత్ర మనది. భవిష్యత్తులో వీరికీ అలాంటి పరిస్థితే రాక మానదు. ప్రజలు వీరికి ఓటమి రుచి ఎలా ఉంటుందో చూపించక వదలరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఇల్లలకగానే పండుగ కాదు

ప్రతిపక్షాల వారు పాలకులపై కన్నెర్ర చేస్తున్నారు. వారిని ఏదో ఒకటి అంటుంటారు. ప్రతిదాంట్లో వంకలు పెడుతుంటారు. అధికారంలోంచి దింపేయాలని చూస్తుంటారు. తెలుగురాష్ట్రాల్లోనే కాక జాతీయస్థాయిలోను ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు చేస్తున్న పనులుఇవే. ఎన్నికల తరువాత ప్రభుత్వాలు మారి ఈ పార్టీలు అధికారంలోకి వస్తే వారూ ఇలాంటి పనులే చేస్తారు. పాలక పక్షాలను విమర్శలతో ఉక్కిరిబిక్కిరి చేస్తారు. అడుగడుగునా అడ్డుపడతారు.

-బి. శివాని, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# ఆ సైరన్ల శబ్దం ఇంకా చెవుల్లో మార్మోగుతోంది
# ఇజ్రాయెల్ నుంచి భారత్‌కు తొలి బ్యాచ్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఇజ్రాయెల్ సేనలు, హమాస్ ఉగ్రవాదుల మధ్య భీకర పోరు కొనసాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను వెనక్కి తీసుకొచ్చే 'ఆపరేషన్ అజయ్' ప్రారంభమైంది. ఇందులో భాగంగా 200 మందికిపైగా భారతీయుల్ని తీసుకుని టెక్ అవీవ్ నుంచి ప్రత్యేక విమానం శుక్రవారం తెల్లవారుజామున ఢిల్లీ చేరుకుంది. యుద్ధ కల్లోలం నుంచి బయటపడి క్షేమంగా స్వదేశానికి చేరుకోవడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇజ్రాయెల్ నుంచి స్వదేశానికి వచ్చిన భారత పౌరులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్వాగతం పలికారు. వారిని ఆప్యాయంగా హత్తుకున్నారు. తొలి బ్యాచ్‌లో మొత్తం 212 మంది భారతీయునలు వెనక్కి తీసుకున్నారు. వీరిలో కొందరు విద్యార్థులు కూడా ఉన్నారు.' ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్' ఆధారంగా వీరిని స్వదేశానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా యుద్ధం సమయంలో ఎదుర్కొన్న భయానక అనుభవాలను వారు పంచుకున్నారు. 'అక్కడ సాధారణ పరిస్థితులనేవే లేవు. ఆ రోజు ఎయిర్ రెయిడ్ సైరన్ల మోతతో మేం నిద్రలేచాం. ఏం జరుగుతుందో తెలిసేలోపే కొన్ని చోట్ల రాకెట్ల వర్షం కురిసింది. దీంతో ఇజ్రాయెల్ అధికారులు మమ్మల్ని సమీపంలోని షెల్టర్లలోకి వెళ్లమన్నారు. ప్రజలు భయం గుప్పిట్లో బతుకుతున్నారు. మేం బయల్దేరే సమయంలో కూడా సైరన్లు మోగుతూనే ఉన్నాయి. ఆ సైరన్ల మోత ఇంకా మా చెవుల్లో మార్మోగుతూనే ఉంది. ఆ భయానక పరిస్థితులను వర్ణించలేం. మమ్మల్ని క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞులు తెలియచేస్తున్నాం' అని వారు తెలిపారు. భారత రాయబార కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం, ఇజ్రాయెల్‌లో దాదాపు 18వేల మంది భారతీయులున్నారు. వారిలో దాదాపు 14 వేల మంది కేర్‌టేకర్లే. వీరితో పాటు విద్యార్థులు, ఐటి ఉద్యోగులు, వజ్రాల వ్యాపారులు తదితరులున్నారు. వీరిని వెనక్కి తీసుకొచ్చేందుకు భారత్ 'ఆపరేషన్ అజయ్' ప్రారంభించింది. వీరి ప్రయాణ ఖర్చులను కేంద్ర ప్రభుత్వమే భరించనుంది.

# బలమైన అభ్యర్థుల ఎంపికే టార్గెట్‌గా సిఇసి మీటింగ్

**భోపాల్, అక్టోబరు 13:** అసెంబ్లీ ఎన్నికలే టార్గెట్‌గా మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశాన్ని నిర్వహించింది. శుక్రవారంజరిగిన ఈ మీటింగ్‌కి ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యనేతలు అధిర్ రంజన్‌చౌదరి, అంబికాసోనీ, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమల్‌నాథ్ తదితర నేతలు పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తరఫున బరిలో దిగే నాయకులను ఎంపిక చేయడమే టార్గెట్‌గా మీటింగ్ జరిగింది. ఫైనలైజ్ అయిన అభ్యర్థుల లిస్టును త్వరలో ప్రకటించనున్నట్లు పార్టీ నేతలు వెల్లడించారు.




మధ్యప్రదేశ్‌లోని మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 17న అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది. గతవారం సిఇసి సమావేశంలో మధ్యప్రదేశ్‌తో పాటు చత్తీస్‌గఢ్, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ఖరారు చేసేందుకు వీలుగా చర్చలు జరిగాయి. చత్తీస్‌గఢ్‌లో నవంబర్ 7,17 తేదీల్లో రెండో దశల్లో పోలింగ్ జరగనుంది. తెలంగాణలో నవంబర్ 30న పోలింగ్ జరుగుతుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడిస్తారు.

# 24 గంటల్లో గాజాను వీడండి..
# పౌరులకు ఇజ్రాయెల్ ఆదేశాలు

**జెరూసలెం, అక్టోబరు 13:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా కనిపించట్లేదు. తమ దేశంలో హమాస్ మిలిటెంట్లు సృష్టించిన మారణకాండకు ప్రతిగా గాజాపై విరుచుకుపడుతోన్న ఇజ్రాయెల్ సైన్యం, రాబోయే రోజుల్లో వీటిని మరింత తీవ్రం చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంఓలనే ఉత్తర గాజాలో ఉన్న 11 లక్షల మంది పాలస్తీనా పౌరులు 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని వీడాలని ఐడిఎఫ్ ఆదేశాలు జారీచేసింది.



అయితే ఆ ఆదేశాలపై ఐక్యరాజ్య సమితి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పరిణామాలు దారుణమైన మానవతా సంక్షోభాన్ని సృష్టిస్తాయని ఆందోళన వ్యక్తంచేసింది. ఉత్తర గాజాలో హమాస్ ఉగ్రవాదులు టన్నెళ్లలో దాక్కొన్నారని, వారిని పట్టుకునేందుకే ఈ రీలొకేషన్ ఆదేశాలు జారీచేశామని ఐడిఎఫ్ వెల్లడించింది. 'ఉత్తర గాజాలో ఉన్న పౌరులు తమ వ్యక్తిగత భద్రత కోసం తక్షణమే దక్షిణ ప్రాంతానికి తరలిపోవాలి. 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయండి. మిమ్మల్ని కవచాలుగా వాడుకోవాలని హమాస్ ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారు. వారి నుంచి దూరంగా వెళ్లండి రాబోయే రోజుల్లో గాజా నగరంలోని హమాస్ నెట్‌వర్క్‌పై ఐడిఎఫ్ దాడులు పెంచనుంది. అమాయక పౌరులకు ఎలాంటి నష్టం కలగకూడదని మేం కోరుకుంటున్నాం' అని ఐడిఎఫ్ తమ ప్రకటనలో వెల్లడించింది. అటు, ఐక్యరాజ్యసమికి ఇజ్రాయెల్ ఈ సమాచారాన్ని అందించింది. అయితే ఈ ఆదేశాలపై ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తంచేసింది.' ఇలా రీలొకేషన్ జరిగితే అత్యంత దారుణమైన మానవతా సంక్షోభం నెలకొంటుంది. గాజాలో స్కూళ్లు, క్లినిక్‌లు నడుపుతున్న ఐక్యరాజ్యసమితి కేంద్రాలు, సిబ్బంది కూడా అక్కడి నుంచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. ఈ ఆదేశాలను వెనక్కి తీసుకోండి' అని ఐక్యరాజ్యసమితి సూచించింది. ఈ పరిణామాలు చూస్తుంటే గాజాలో ఇజ్రాయెల్ గ్రౌండ్ ఆపరేషన్ చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. తమ దళాలు గాజాలో క్షేత్రస్థాయి యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయని ఇప్పటికే ఐడిఎఫ్ కూడా ప్రకటించింది. అయితే దీనిపై ఇజ్రాయెల్ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.



## బందీలను విడిపించేందుకు ఇజ్రాయెల్ సైన్యం డేరింగ్ ఆపరేషన్

హమాస్ మిలిటెంట్ల దాడి తర్వాత గాజాపై ఇజ్రాయల్ సైన్యం విరుచుకుపడుతోంది. ఇప్పటికే 1,500 మందికిపైగా మిలిటెంట్లను మట్టుబెట్టినట్లు ప్రకటించింది. గాజాకు నీరు, విద్యుత్, ఇంధన సరఫరాలు నిలిపివేసి హమాస్ స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ సైనికులు హమాస్‌తో ఏ విధంగా పోరాటం చేస్తున్నారో తెలిపే విడియోను ఇజ్రాయెల్ ఫ్రంట్ ఫోర్స్ (ఐఎఫ్ఎఫ్) తమ ఎక్స్‌లో షేర్ చేసింది. 'శనివారం ఇజ్రాయెల్‌పై దాడిచేసి 250 మందిని హమాస్ బందీలుగా చేసుకొంది. గాజా సరిహద్దుల్లో వారిని బంధించిందనే సమాచారంతో ఇజ్రాయెల్ రక్షణ దళాలు హమాస్ మిలిటెంట్ స్థావరాలపై దాడి చేసి, బందీలను సురక్షితంగా విడిపించాయి. ఈ దాడిలో 60 మంది ఉగ్రవాదులను ఐడిఎఫ్ మట్టుబెట్టింది. హమాస్ దక్షిణ నేవీ కమాండర్ మహమ్మద్ అబు అలీని మా దళాలు అదుపులోకి తీసుకున్నాయి' అని ట్వీట్‌లో పేర్కొంది. విడియోలో ఐడిఎఫ్ దళాలు ఉగ్రవాదులు నక్కి ఉన్న గదుల్లోకి తూటాల వర్షం కురిపించాయి. అనంతరం వారిని బయటకు రప్పించేందుకు గ్రనేడ్‌తో దాడి చేసి బంధించాయి. దాడిలో పాల్గొన్న ఓ ఇజ్రాయెల్ సైనికుడి బాడీ కెమెరాలో ఈ దృశ్యాలన్నీ రికార్డయ్యాయి. ఈ విడియోను ఇజ్రాయెల్ సైన్యం సామాజిక మాధ్యమాల్లో షేర్ చేయడంతో వైరల్‌గా మారింది. ఇదిలా ఉండగా, హమాస్ చెరలో ఇంకా దాదాపు 150 మంది ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులు బందీలుగా ఉన్నట్లు తెలుస్తోంది. వారిని టన్నెళ్లలో బంధించినట్లు సమాచారం. వారిని విడిపించడం కోసం ఇజ్రాయెల్ సైన్యం గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే గాజాలోని పౌరులకు ఇజ్రాయెల్ సైన్యం తీవ్ర హెచ్చరికలు జారీచేసింది. 24 గంటల్లో ఉత్తర గాజాలో ఉన్న 11 లక్షల మంది పౌరులు ఆ ప్రాంతాన్ని వీడాలని ఐడిఎఫ్ ఆదేశాలు జారీచేసింది. హమాస్ మిలిటెట్లు వారిని కవచాలుగా వాడుకోవాలని ప్రయత్నిస్తున్నారని, రాబోయే రోజుల్లో గాజా నగరంపై ఐడిఎఫ్ దాడులు పెంచనుందని, ఇందులో అమా యకులైన పౌరు లకు నష్టం కలగకూడదని కోరుకుంటున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది.



## ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తతలు ఢిల్లీలో హైఅలర్ట్

ఇజ్రాయెల్-హమాస్ ధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలో సఘ విద్రోహ శక్తులు ఆందోళనలకు పాల్పడే అవకాశాలున్నాయని నిఘా వర్గాల నుంచి సమాచారం రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. దీంతో సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం, యూదుల మతపరమైన ప్రదేశాల వద్ద భారీగా పోలీసులు మోహరించారు. అటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో నివసిస్తున్న ఇజ్రాయెలీ పౌరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాల్లోనూ భద్రతను పెంచారు. ఇజ్రాయెల్ దౌత్యవేత్తలు, సిబ్బంది, పర్యాటకులకు రక్షణ కల్పించాలని మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్, గోవా తదితర రాష్ట్రాల అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో ఇప్పటికే అమెరికా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాల్లో పాలస్తీనీయన్లకు మద్దతుగా ఆందోళనలు చోటు చేసుకున్నాయి. యూదులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగే ముప్పు పొంచి ఉండడంతో ఆయా దేశాల్లోనూ భద్రతను పెంచారు. తమ దేశంలోకి చొరబడి నరమేధానికి పాల్పడిన హమాస్ ఉగ్రవాదులపై ఇజ్రాయెల్ సైన్యం విరుచుకుపడింది. ఉగ్ర నెట్‌వర్క్‌కు కేంద్రమైన గాజాలో వైమానిక దాడులు కొనసాగిస్తోంది. మరోవైపు ఉగ్రవాదులను సమూలంగా ఏరిపారేసేందుకు గ్రౌండ్ ఆపరేషన్‌కు కూడా సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఉత్తర గాజాలోని పాలస్తీనా పౌరులు 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని వీడి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీచేసింది.

## ఇజ్రాయెల్ దాడుల్లో 13 మంది బందీలు మృతి:హమాస్

గాజాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో తమ వద్ద ఉన్న 13 మంది బందీలు మృతి చెందినట్లు హమాస్ వెల్లడించింది. ఇజ్రాయెల్ మెరుపు దాడులకు దిగిన హమాస్ మిలిటెంట్లు విదేశీయుల సహా 150 మంది పౌరులను బందీలుగా తరలించుకుపోయిన విషం తెలిసిందే. ఈ క్రమంలోనే వారిని విడిపించుకునే దిశగా ఇజ్రాయెల్ ఇప్పటికే గాజాకు నీరు, విద్యుత్ సరఫరా నిలిపి వేసింది. గాజాపై భీకర వైమానిక దాడులు జరుపుతోంది. అయితే, ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఆయా చోట్ల దాదాపు 13 మంది బందీలు మృతి చెందినట్లు హమాస్ ప్రకటించింది. వారిలో విదేశీలు కూడా ఉన్నట్లు వెల్లడించింది.గత 24 గంటల వ్యవధిలో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు దాడులకు పాల్పడిన అయిదు ప్రాంతాల్లో విదేశీయులతో సహా 13 మంది బందీలు మృతిచెందార్ను అని హమాస్ మిలిటరీ విభాగం వెల్లడించింది. అయిఏత వారి జాతీయతను వెల్లడించలేదు. ఇజ్రాయిఎల్‌సైతం ఈ ప్రకటనపై స్పందించాల్సి ఉంది. ఇదిలాఉండగా బందీలను విడిపించుకునేందుకుగానూ ఇజ్రాయెల్ ప్రస్తుతం గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతోన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఉత్తర గాజలో ఉన్న11 లక్షల మంది పాలస్తీనా పౌరులు 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని వీడాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఆదేశాలను ఐరాస ఖండించింది.



# హాలీవుడ్ హీరో మైఖేల్ డగ్లస్‌కు సత్యజిత్‌రే అవార్డు

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** హాలీవుడ్ నటుడు, నిర్మాత మైఖేల్ డగ్లస్‌కు అరుదైన గౌరవం దక్కింది. సత్యజిత్‌రే జీవిత సాఫల్య పురస్కారానికి ఆయన ఎంపికయ్యారు. 54వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ఈ పురస్కారాన్ని అందచేయనున్నారు. కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్‌సింగ్ థాకూర్ దీనిపై ప్రకటన చేశారు. మైఖేల్ డగ్లస్ భార్య క్యాథరీనా జీటా జోన్స్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. భారత సినీ నిర్మాత శైలేంద్రసింగ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఈ విషయాన్ని పోస్టు చేస్తూ డగ్లస్ ఫ్యామిలీకి కేంద్ర మంత్రి స్వాగతం తెలిపారు. భారతీయ వైవిధ్య సంప్రదాయాన్ని డగ్లస్ ఇష్టపడుతారని మంత్రి పేర్కొన్నారు. 1999లో సత్యజిత్‌రే జీవిత సాఫల్య అవార్డును ఏర్పాటు చేశారు. సినీ రంగంలో అసాధారణ సేవలు అందించిన వారికి ఈ అవార్డును అందచేస్తారు. అద్భుతమైన ప్రతిభ ఉన్న మైఖేల్ డగ్లస్ ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆయనకు ఆస్కార్ అవార్డులు దక్కాయి. అయిదు సార్లు గోల్డెన్ గ్లోబ్ అవార్డులు గెలుచుకున్నాడు. ఒసారి ఎమ్మీ అవార్డు దక్కించుకున్నాడు. వాల్‌స్ట్రీట్, బేసిక్ ఇన్‌స్టింక్ట్, ఫాలింగ్ డౌన్,ద అమెరికన్ ప్రెసిడెంట్, ట్రాఫిక్, బిహేండ్ దక్యాండలెబ్రా చిత్రాల్లో ఆయన నటించారు.

వన్ ఫ్లూ ఓవర్ దకొకూస్ నెస్ట్, ద చైనా సింగ్రోమ్, ద గేమ్ లాంటి చిత్రాలకు నిర్మాతగా చేశారు. కేన్స్‌ఫిల్మ్ ఫెస్టివల్‌లో పామ్‌డియర్ గౌరవ పురస్కారాన్ని అందుకున్నారు.

# తల్లి గర్భాన్ని చీల్చి .. బిడ్డను పొడిచి..
# హమాస్ నరమేధానికి ప్రత్యక్ష సాక్ష్యమిది!

**జెరూసలెం, అక్టోబరు,13:** ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ ఉగ్రవాదులు పాల్పడిన అకృత్యాలు యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. హృదయాలను ద్రవింపజేస్తున్నాయి. తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ దారుణం.. హమాస్ నరమేధానికి ప్రత్యక్ష సాక్ష్యంగా నిలించింది. ఇజ్రాయెల్‌లోని అష్‌దోద్ ప్రాంతానికి చెందిన యోసి లాండ్.. జాకా అనే సంస్థలో వాలంటీర్‌గా పనిచేస్తున్నారు. ప్రమాదాలు, ప్రకృతి విపత్తుల సమయంలో అసహజ మరణాలు సంభవించినప్పుడు ఈ సంస్థలో వాటంటీర్గ ఆపనిచేస్తున్నారు. ప్రమాదాలు, ప్రకృతి విపత్తుల సమయంలో అసహజ మరణాలు సంభవినప్పుడు ఈ సంస్థ అక్కడి మృతదేహాలను సేకరిస్తుంటుంది. గత 33 ఏళ్లుగా ఇదే పని చేస్తున్న యోసి లాండౌ. తాజాగా జరుగుతున్న యుద్ధంలోనూ విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని దశాబ్దాలపాటు భయానక రీతిలో ఛిద్రమైన ఎన్నో శరీరాలను దగ్గర్నుంచి చూసినప్పటికీ తాజాగా మారణహోమంలో శవాల దిబ్బలను చూసి అతని గుండె బద్దలైంది.. హమాస్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఓ గర్భిణి మృతదేహాన్ని చూసి అతడికి కన్నీళ్లు ఆగలేదట. తల్లి పొట్టనుచీల్చి మరీ లోపలున్న బిడ్డనుచంపడం చూసి తీవ్ర ఉద్వేగానికి లోనయ్యారట..! ఒళ్లు గగుర్పొడిచే ఆ భయానక ఘటనలను అతడు ఓ అంతర్జాతీయ మీడియాకు వివరించారు.' శనివారం ఉదయం నేను సైరన్ల శబ్దాలు విని ఉలిక్కిపడి లేచా. ఉలికనఇకపడి లేచా. రాకెట్ దాడులు జరుగుతున్నట్లు హెచ్చరికలు రావడంతో క్షణాల్లోనే షెల్టర్లలోకి వెళ్లిపోయాం. అప్పటికే ప్రధాన భూభాగంలోకి హమాస్ మిలిటెట్లు చొచ్చుకొచ్చారని మాకు తెలిసింది. ఈ దాడి జరిగాక మే మృతదేహాలను సేకరించేందుకు మా బృందంతో కలిసి గాజా సరిహద్దుకు బయల్దేరాం. దారిలో మేం చూసిన దృశ్యాలు ఒళ్లు గగుర్పాటుకు గురిచేశాయి.సరిహద్దు సమీప ప్రాంతంలో కార్లు ఎన్నో బొర్లాపడి ఉన్నాయి. ఎన్నోశవాలు చెల్లాచెదరుగా పడి ఉన్నాయి. ఇన్నేళ్లుగా ఇలాంటి దారుణాన్ని చూడలేదు. ఒక రోడ్డుపై ఉన్న మృతదేహాలను సేకరించేందుకు వెళ్లా ఆరోడ్డుదాటాలంటే 15 నిమిషాల సమయం పడుతుంది. కానీ ప్రతి మృదేహాన్ని బ్యాకుల్లోపెడుతూ మేం ఆ రోడ్డు దాటటానికి 11 గంట సమయం పట్టిందేంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అక్కడి నుంచి కిబ్బుట్‌లో బీరీ ప్రాంతానికిచేరా ఇది గాజాకు కేవలం 5కి.మీ. దూరంలో ఉంటుంది. అక్కడ మొదట ఒక ఇంట్లో ఓ మహిళ మృతదేహాన్ని చూగగానే నాకూ,మా బృందానిక సహనం కోల్పోయాము. ఆమె పొట్టను చీల్చి అందులో బిడ్డ ఉంది. ఇంకా బొడ్డుతాడు తెగని బిడ్డను పొడిచి చంపారని కన్నీటిపర్యంతరమయ్యారు. కొందరు పౌరులను వెనక్కికట్టి వారిని హింసించి చంపిన ఆనవాళ్లున్నాయని లాండౌ తెలిపారు. కొందరు యువతలపై లైంగి తాడులలకు పాల్పడ్డారని పేర్కొన్నారు.100 పైగా ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కొల్పోయారు. ఈప్రాంతానికి సమీపంలోని సూపర్‌నోవా మ్యూజిక్ ఫెష్టివల్‌పై హమాస్ జరిపిన మారణహోమంలో270 మంది ప్రాణాలు కొల్పోయారు.




# నైజీరియా వైమానిక దాడుల్లో 100 మందికిపైగా బందిపోట్లు మృతి

**కానో, నైజీరియా, అక్టోబరు 13:** నైజీరియా వాయువ్య ప్రాంతంలో బందిపోటు మిలిషియా సమూహంపై ఆ దేశ సైనిక జెట్ విమానాలు వైమానిక దాడులు జరిపగా దాదాపు 100 మంది సాయుధులను కాల్చి చంపాయని రెండు సైనిక దళాలు, స్థానికులు తెలిపారు. దేశంలోని వాయువ్య ప్రాంతంలోని జంఫారా స్టేట్‌లో మంగళవారం బాంబుదాడులు జరిగినట్టు నైజీరియా వైమానిక దళం ధ్రువీకరించిందని, అయితే కచ్చితంగా ఎంతమంది చనిపోయారనే విషయమై తాను స్పష్టం చేయలేనని వైమానికదళ అధికార ప్రతినిధి తెలిపారు. చాలా యేళ్ల నుంచి వాయువ్య, సెంట్రల్ నైజీరియర్ రాష్ట్రాల ప్రజలను స్థానికంగా బందీపోట్లు వ్యవహరించే గూండాలు గ్రామాలపై దాడులకు తెగబడి గ్రామస్థులను చంపడమో, అపహరించుకుపోవడం ద్వారా బెదిరించి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఇటీవలి సంవత్సరాల్లో ఈ గూండాలు కాలేజీలు, పాఠశాలల నుంచి కిడ్నాప్‌లకు పాల్పడుతున్నారు. అపహరించి తెచ్చిన విద్యార్థులను దాచిపెట్టేందుకు ఈ బందీపోట్లు, గూండాలు జంఫారా, కట్సినా, కదునా, నైజేల్ రాష్ట్రాల్లోని విశాలమైన అటవీ ప్రాంతాలను ఎంచుకుంటున్నారు.

కాగా, ఈ వైమానిక దాడుల్లో పాల్గొన్న సైనికాధికారుల్లో ఒకరు మాట్లాడుతూ.. యుద్ధ విమానాలతో నిర్వహించిన ఈ వైమానిక దాడుల్లో వంద మందికిపైగా బందిపోట్లు మృతి చెంది ఉంటారని, అంతకు రెండు రెట్లు తీవ్రంగా గాయపడి ఉంటారని అన్నారు. సమయానికి తమకు నిఘా విభాగం నుంచి అందిన కచ్చితమైన సమాచారం మేరకు బందిపోట్ల కదలికలపై నిర్ధారణ చేసుకున్నాకే ఫైటర్ జెట్‌లతో వైమానిక దాడులు జరిపామని ఆయన అన్నారు.

# ప్రాణ ప్రతిష్ఠ రోజు అయోధ్యకు రావొద్దు
## విజ్ఞప్తి చేసిన శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు

**ఉత్తరప్రదేశ్ , అక్టోబరు,13:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో జనవరి 22న జరిగే రామ మందిరం ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి గవర్నర్లు, ముఖ్యమంత్రులు విదేశీ రాయబారులు హాజరు కావద్దని శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు విజ్ఞప్తి చేసింది. ఆయోధ్యలో వారందరికీ తాము తగిన ఏర్పాట్లు చేసే అవకాశం లేనందునే ఇలా కోరుతున్నామని వివరించింది. స్థానిక అధికార యంత్రాంగం కూడా ప్రొటోకాల్ పాటించే పరిస్థితి లేదని ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. జనవరి26తరువాత దేశం నుంచే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామభక్తులను ఆయోధ్యకు ఆహ్వానిస్తున్నామన్నారు. వారంతా రామ్‌లాలాకు పూజలు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. శీతాకాలంలో వచ్చే ఇబ్బందులను దక్షిణ భారత యాత్రికులు పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.



దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులను వివిధ సమయాల్లో ఆహ్వానించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు చంపత్ రాయ్ వెల్లడించారు. అలా వచ్చివారికి వసతి, ఆహార సదుపాయాలు ఏర్పాట్లు చేస్తామన్నారు.

# ఇజ్రాయెల్-హమాస్ యుద్ధవేళ.. ఫ్రాన్స్ స్కూల్‌లో ఉగ్రదాడి

**పారిస్, అక్టోబరు,13:** హమాస్ ఉగ్రసంస్థను లక్ష్యంగా చేసుకుని గాజాలో ఇజ్రాయెల్ బాంబులతో విరుచుకుపడుతోంది. అయతే ఈ దాడులను వ్యతిరేకిస్తూ పాస్తీనాకు మద్దతుగా పలు దేశాల్లో ఆందోళనలు జరుగుతున్నా. దీంతో ఇతర దేశాల్లోయాదులపై దాడులు జరగొచ్చనే అనుమానాలు వ్యక్తంమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫ్రాన్స్‌లోని స్కూల్‌లో దుండగుడు కత్తితో దాడి చేయడం కలకలం రేపింది. ఉగ్రఘటన అయి ఉండొచ్చని పోలీసుల అనుమానిస్తున్నారు. ఉత్తర ఫ్రాన్స్‌లోని ఆరాస్ నగరంలోని ఓ స్కూల్‌లో శుక్రవారం ఓ దుండగుడు దాడికి పాల్పడ్డారు. పాఠశాలలోని చొరబడి కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశాడు. ఈ ఘటనలో ఓ టీచర్ ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు గాయపడ్డారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని దుండగుడిని అరెస్టు చేశారు.నిందితుడు ఆ స్కూల్లో పాత విద్యార్థి అయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అతడి దాడిలో ఫ్రెంచ్ లాంగ్వేజ్ భోధించే టీచర్ మృతి చెందగా.. మరో ఇద్దరు ఉపాధ్యాయులు గాయపడ్డారు. ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు అతడి సోదరుడిని కూడా అరెస్టు చేశారు. దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఉగ్రవ్యతిరేకంగానే ఈ దాడికి జరిగిందా? అనే దానిపై స్పష్టత లేదు. ఇటీవల పాలస్తీనాకు మద్దతుగా ఫ్రాన్స్‌లో ఆందోళనలు జరిగాయి. దీంతో అప్రమత్తమైన మేక్రాన్ సర్కారు. ఈ ర్యాలీలపై నిషేదం విధించింది. అయినప్పటికీ కొందరు నిరసన కారులు గురువారం ఆందోళనలు చేపట్టడంతో పోలీసులు వారిపై బాష్పవాయువు ప్రయోగించి చెదరగొట్టారు. కాగా గతవారం ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన మారణహోమంలో 13 మంది ఫ్రెంచ్ దేశస్తులు ప్రాణాలు కోల్పోయారు. దాడిజరిగిన నాటి నుంచి 17 మంది ఫ్రాన్స్ పౌరుల ఆచూకి గల్లంతైంది.



# ఆ వంద లాకర్లలో 500కోట్ల రూ. 50కిలోల బంగారం
## బిజెపి ఎంపి సంచలన ఆరోపణ

**జైపూర్, అక్టోబరు,13:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ రాజ్య సభ కిరోడి లాల్ మీనా సంచనల వ్యాఖ్యలు చేశారు. జైపూర్‌లో ఉన్న ఓ భవం లోని 100 ప్రైవేటు లాకర్లలో రూ.500 కోట్ల నల్లధనంతోపాటు 50కిలోలో బంగారాన్ని దాచి వుంచారని ఆరోపించారు. పోలీసులు వచ్చి వాటిని తెరవలాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే ఆ లాకర్లు ఎవరికి చెందినవని వివరాలు మాత్రం ఆయన బయట పెట్టలేదు. పోలీసులు వచ్చి లాకర్లను తెరిచేవరకు తాను అక్కడే కూర్చొని ఉంటానన్నారు. మరోవైపు నవంబర్‌లో జరగనున్న రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కిరోడిలాల్ మీనా సవాయి మాతోపుర్ నుంచి బరిలో ఉన్నారు. ఈ లాకర్లు తెరవనివ్వరన్నారు. జైపూర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా పై విధంగా వ్యాఖ్యలు చేశారు.

# యుద్ధం మరింత విస్తరించే అవకాశం

**జెరూసలెం అక్టోబరు,13:** హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై లెబనాన్, సిరియావైపుల నుంచి కూడా దాడులు ప్రారంభమయ్యాయి. అయితే, ఈ దాడులకు ఇజ్రాయెల్ ధీటుగా బదిలిస్తోంది. ఈ క్రమంలో ఇజ్రెల్ హమాస్ యుద్ధంపై ఇరాన్ సంచనల వ్యాఖ్యలు చేసింది. గాజాపై ఇన్రజాయెల్ దాడులు కొనసాగితే ఈ యుద్ధం మరింత విస్తరించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇప్పటికే ఆ సంకేతాలు కనిపిస్తున్నాయిన లెబనాన్ సిరియావైపు నుంచి జరుగుతున్న దాడులను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తల నేపథ్యంలో గురువారం ఇరాన్ విదేశాంగ మంతరి హుస్సేన్ అమీరబ్దుల్లాహియాన్ లెబనాన్ రాజధాని బీరుట్‌లో హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ లెబనాన్ నేతలను కలిశారు. అనంతరం మీడియా మాట్లాడుతూ.. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధ నేరాలు ఇదే రీతిలోకొనసాగితే యుద్ధం మరింత విస్తరించే అవకాశం ఉంది.

# దేశంలో కరోనా తాజా కేసులు - 37, మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 37 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,510కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,124మంది కోలుకోగా 349మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,037కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,764కి చేరగా,80,23,107మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.

# రాజకీయ కోణంతోనే జాతీయ విద్యావిధానంపై వ్యతిరేకత



విద్యార్థులకు పట్టాలను అందజేస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్
- 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యం: యుజిసి చైర్మన్ జగదీశ్‌కుమార్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), అక్టోబరు 13, ప్రభాతవార్త:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవ వేడుకలను గచ్చిబౌలిలోని బ్రహ్మ కుమారీస్ శాంతిసరోవర్‌లో గల గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ చైర్మన్ జగదీష్ కుమార్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం వివిధ కోర్సులు పూర్తి చేసిన 1,745మంది విద్యా ర్థులకు పట్టాలను అందజేశారు. ఇందులో 294మంది పిహెచ్‌డి పట్టాలను అందుకున్నారు. పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 166మంది విద్యార్థులకు వివిధ రంగాల మెడల్స్‌ను అందజేశారు. 2022వ సంవత్సరానికి బోధనలో ఉత్తమంగా రాణించిన యూనివర్సిటీ పరిధిలోని 5గురు యువ ప్రొఫెసర్లకు ఛాన్సలర్ అవార్డులను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఏ రంగంలో ఆసక్తి ఉందో గుర్తించి, ఆయా రంగాల్లో అగ్రగామిగా ఎదిగేందుకు కష్టపడి, ఇష్టపడి పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానంతో మన విద్యా వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దుకునే అవకాశం ఏర్పడిందన్నారు. కొత్త విద్యా విధానంతో విద్యార్థులను అట్టడుగు స్థాయి నుంచి ప్రపంచ స్థాయి వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు మార్గం ఏర్పడుతుందని తెలిపారు. జాతీయ విద్యా విధానాన్ని కొంతమంది రాజకీయ కారణాలతోనే వ్యతిరేకిస్తున్నారని గవర్నర్ పేర్కొన్నారు. ఏషియన్ గేమ్స్‌లో 127 పతకాలను సాధించిన మన దేశ క్రీడాకారులు చైనా దేశంలో మన జాతీయ పతాకాన్ని 127సార్లు ఎగురవేశారన్నారు. యుజిసి చైర్మన్ జగదీష్‌కుమార్ మాట్లాడుతూ మన దేశంలోని ఈ తరం వారు ఎంతో అదృష్టవంతులని, గతకొన్ని సంవత్సరాలుగా దేశం ఎన్నో మైలురాళ్లను సాధించిందన్నారు. చంద్రుడి సౌత్‌పోల్ మీద మన విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా అడుగుపెట్టిందని, సోలార్ మిషన్ సైతం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఏషియన్ గేమ్స్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యధిక పథకాలను భారత క్రీడాకారులు సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచారన్నారు. భారత ఏకానమీ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, పునరుత్పాదక శక్తిలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతుందన్నారు. 2030 నాటికి భారత్ 3వ అతిపెద్ద డ్రోన్ హబ్‌గా నిలువబోతుందని, 40శాతం ఆన్‌లైన్ లావాదేవీలు భారత్‌లోనే జరుగుతున్నాయని తాజాగా నిర్వహించిన జి20 సమ్మిట్ ప్రకటించడం సంతోషకరమన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యమని, ఇందుకోసం యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. నేటి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాతావరణ మార్పులు, కాలుష్యం మీద నేటి యువత దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. మహిళా సాధికారతతోనే ఏ దేశమైనా అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. దేశంలోని 65శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని, వారికి సరైన విద్యా వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఏ రంగంలోనైనా మార్పులు ఫలితాలు చూపించేందుకు కొంత సమయం పడుతుందని, జాతీయ విద్యా విధానంతో మన మూలాలను రక్షించుకుంటూ అంతర్జాతీయ స్థాయిలో రాణించే విధంగా విద్యార్థులను తయారు చేయవచ్చని అన్నారు. జాతీయ విద్యా విధానాన్ని కొన్ని కారణాలతో కొన్ని రాష్ట్రాలు అమలు చేయకపోతే భవిష్యత్తులో తమ విద్యార్థులకు తీరని నష్టం చేకూర్చిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సియు రిజిస్ట్రార్ దినేష్ నిగమ్, వివిధ డిపార్టుమెంట్ల డీన్‌లు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివ్వంపేటలో కల్తీకల్లు తాగి పలువురికి అస్వస్థత

**శివ్వంపేట, అక్టోబరు 13, ప్రభాతవార్త:** అక్టోబరు 1వ తేదీ నుండి గ్రామాల్లో నూతనంగా ఏర్పడిన కల్లు దుకాణాల్లో కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నప్పటికీ మండల కేంద్రమైన శివ్వంపేటలోని కల్లు దుకాణంలో కల్తీ కల్లు అమ్మకాలు జోరుగా సాగిస్తున్నారని గ్రామస్థులు కల్లు దుకాణం వద్ద గత వారం రోజుల క్రితం ఆందోళన చేపట్టగా అప్పటి నుండి శివ్వంపేట గ్రామ స్థులందరం కల్లు తాగడం మానేశామని గ్రామస్థులు శుక్రవారం తెలిపారు. గ్రామస్థులు కల్లు తాగడం లేదని దుకాణం నిర్వాహకులు అమ్మకానికి కలి పిన కల్తీకల్లును అలాగే ఉంచి నాలుగైదు రోజుల తరువాత బుధవారం నుండి కల్లు అమ్మకాలు కొనసాగించారని గ్రామస్థులు తెలిపారు. బస్టాండ్ సమీపంలో ఉన్న కల్లు దుకాణంలో కల్లు విక్రయాలు లేక నిల్వ ఉంచిన కల్లును పారబోయకుండా గ్రామస్థులకు ఆ కల్లునే అమ్మారు. దాంతో గురువారం రాత్రి ఆ కల్లు దుకాణంలో కల్తీకల్లు తాగిన శివ్వంపేటకు చెందిన జోగిని నర్సింలు, దొడ్ల నర్సింలు అస్వస్థతకు గురైనట్లు గ్రామస్థులు తెలిపారు. జోగిని నర్సింలు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో హైదరా బాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ నర్సింలు చికిత్స అంది స్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఎక్సైజ్ అధికారులు మండల వ్యాప్తంగా జరుగుతున్న కల్తీకల్లు విక్రయాలపై చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# రేవంత్‌రెడ్డిపై పరువునష్టం కేసు కొట్టివేత

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డిపై మై హోం రామేశ్వరావు వేసిన పరువు నష్ఠం కేసును హైకోర్టు శుక్రవారం కొట్టి వేసింది. 2014లో మైహోం రామేశ్వరావు భూఆక్రమణలపై ఆధారాలతో సహా పత్రిక సమావేశంలో వివరించారు. మైహోం రామేశ్వర్‌రావు రేవంత్‌రెడ్డిపై రూ .90 కోట్లకు పరువు నష్టం కోరుతూ హైకోర్టులో దావా వేశారు. రేవంత్ కౌంటర్ కేసు నమోదు చేశారు. ఇంతకాలం కేసు పరిశీలించిన హైకోర్టు కేసు నిరాధారమైనదని కొట్టివేసింది.

# హామీలను తుంగలో తొక్కిన బిఆర్ఎస్, బిజెపి

## కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో ఏ అంశాలు పొందుపరిచిందో వాటిని తూచా తప్పకుండా అమలు చేస్తుందని బిఆర్ఎస్ బిజెపి మాత్రం వారిచ్చిన హామిలు తుంగలో తొక్కుతాయని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ మారోసారి మేనిఫెస్టో పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రం లో ధరణి వ్యవస్థ అస్తవ్యస్థగా మారింది రెవెన్యూశాఖను ప్రక్షాళన చేస్తామని కొదండరెడ్డి తెలిపారు. కేంద్రం మూడు నల్ల చట్టాలు చేసి రైతులను అణిచివేస్తున్నది. రైతుకు మేలుచేసేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని ఆయన అన్నారు.మీడియా కమిటీ చైర్మన్ కుసుమ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి అబద్దాలు ఆడుతూ కాలం వెళ్ళదీస్తుందని ఆరోపించారు. కెసిఆర్ మోసంను ప్రజలు ఇక సహించరు కాంగ్రెస్ గెలుస్తుంది. ఏఐసిసి ప్రతినిధి దోలిశర్మ మాట్లాడుతూ తెలంగాణల మహిళలకు రక్షణలేదు. తెలంగాణలో బిఆర్ఎస్ మోడల్ ఫెయిల్‌అయింది. కర్నాటకలో మహిళ అభ్యున్నతికి కాంగ్రెస్ కృషిచేస్తున్నది. 500 రూపాయలకు సిలెండర్ ఇస్తున్నది. చత్తీస్‌ఘడ్‌లో రైతులకు న్యాయం చేస్తున్నది. ఏఐసిసి మీడియా పరిశీలకులు మాట్లాడుతూ తెలంగాణ ఆదా యం కెసిఆర్ జేబులకు వెళుతున్నది. తెలంగాణ ప్రజల హక్కులను కెసి ఆర్ కుటుంబం కాలరాస్తున్నది. ఎఐసిసి మీడియా పరిశీలకులు అలీ మహాది మాట్లాడుతూ తెలంగాణ అవినీతిలో నెంబర్ వన్ స్థానంలో వుంది. కెసిఆర్ అవినీతితో ప్రజలు విసిగి పోయారని అన్నారు.

# భద్రత, సమయపాలనతోనే ప్రయాణికులకు మెరుగైన సేవలు

## ద.మ.రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రైళ్లను సురక్షితంగా నడిపేందుకు భద్రతా విధానాలను కచ్చితంగా పాటించాలని ద.మ.రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ అన్నారు. భద్రత, సమయపాలతో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శుక్రవారం భద్రత, సమయపాలన, సరుకు రవాణా పనితీరుపై జీఎం సమీక్ష నిర్వహించారు. అలాగే విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ అంకిత భావంతో విధులు నిర్వర్తించిన 12 మంది ఉద్యోగులకు మ్యాన్ ఆఫ్ ద మంత్ అవార్డులను వర్చువల్‌గా అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ అవార్డులు భద్రతా విధానాలను అనుసరించడంలో ఇతర ఉద్యోగులను ప్రేరేపిస్తాయన్నారు. అలాగే రైళ్లను సురక్షితంగా నడిపేందుకు రైల్వేలకు కూడా ఎంతగానో సహాయ పడుతుందని పేర్కొన్నారు.
రైలు భద్రత కార్యకలాపాల్లో నిమగ్న మైన సిబ్బందికి ఎప్పటికప్పుడు కౌన్సెలింగ్ సెషన్‌తో పాటు సురక్షితమైన, సత్వర పని పద్ధతులను పాటించాలన్నారు. రైళ్ల సురక్షితంగా నడిపేందుకు అధికారులు తనిఖీలు ముమ్మరం చేయడంపై దృష్టి సారిం చాలని సూచించారు. పని ప్రదేశాల్లో భద్రతా అవసరాలకు అనుగుణంగా ఉండేలా తరచుగా క్షేత్ర స్థాయి తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సిమెంట్, ఆహార ధాన్యాలు, బొగ్గు ఇతర వస్తువుల లోడింగ్‌పై వివరణాత్మక సమీక్షను నిర్వహించిన జీఎం కాలానుగుణ డిమాండ్‌ల దృష్ట్యా బొగ్గు, ఆహార ధాన్యాలు, ఎరువులకు సంబంధించిన లోడింగ్ కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికా రులను ఆదేశించారు. డివిజన్ల వారీగా రైలు కార్యకలాపాల సమయపాలన, గణాంకాలపై కూడా పరిశీలించిన ఆయన ట్రాఫిక్ బ్లాక్‌లు, సాంకేతిక యంత్రాల వైఫల్యాలు మొదలైన సమయంలో మానవ శక్తిని సరైన రీతిలో వినియోగించడానికి సమయపాలనను మెరుగుపరచాలనీ, అలాగే, క్రియాశీల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు సూచించారు.



శుక్రవారం హుస్నాబాద్‌లో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

# మత రాజకీయాల బిజెపి, కెసిఆర్ ఏకపక్ష ధోరణులకు కాలం చెల్లింది

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఏకపక్ష ధోరణికి, కేంద్రంలో మత రాజకీయాలు చేస్తున్న బిజెపి పార్టీలకు ఇక కాలం చెల్లిందని సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అములు భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిజెపి ,బిఆర్ఎస్ ప్రభుత్వాలను ఓడించాలనే లక్ష్యంగా తమతో కలిసొచ్చే పార్టీలతో ఏకమై ముందుకు సాగుతామన్నారు.
మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ రైతాంగానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో తాను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు 2007 సంవత్సరంలో 13వందల కోట్ల కేటాయింపుతో గౌరవెల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసానని,ప్రత్యేక తెలంగాణ ఏర్పాడిన తర్వాత అయినా ప్రాజెక్టు పూర్థయి ఈ ప్రాంత రైతులు బాగుపడతారనుకుంటే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి సైత పదేళ్లు గడుసున్నా ముఖ్యమంత్రి ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ఏర్పాడిన తర్వాత మొదటి సారి ఈ ప్రాంతానికి వచ్చిన సీఎం కెసిఆర్ కుర్చీ వేసుకుని ప్రాజెక్టును పూర్తి చేపిస్తానని చెప్పి ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేఉయలేదో ఈ ప్రాంత రైతాంగానికి సమాదానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎన్ని ఆశీర్వాద సభలు పెట్టినా వచ్చే ఎన్నికల్లో ఆయన ఏకపక్ష ధోరణికి కాలం చెల్లకతప్పదన్నారు.కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద పవన్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్,ఎడల వనేష్,జాగీర్ సత్యనారాయణ, కొయ్యడ సృజన్‌కుమార్, కొమ్ముల భాస్కర్, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కుర్చీపై ఆశలేదు.. ఎమ్మెల్యేగా పోటీ చేయను

## ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బరిలో దిగుతా : మాజీ ఎంపి విహెచ్



**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభావార్త:** వచ్చేఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని మాజీ ఎంపి.వి.హనుమంతరావు ధీమా వ్యక్తం చేశారు. తనకు సిఎం కుర్చీపై ఆశలేదు. ఎమ్మెల్యేగా పోటీ చేయన న్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజవకర్గం నుంచి పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం బాగ్అంబర్‌పేట్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విహెచ్ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గం ప్రజలు ఎంపిగా పోటీ చేయాలని కోరుతున్నారని, అందుకే వచ్చే ఎన్నికల్లో తాను బరిలోకి దిగుతున్నట్లు తెలిపారు. బిసిలకు 33శాతం టికెట్‌లు కేటాయిం చాలని ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానానికి విన్నవించానని అన్నారు. బిసిలను విస్మరిస్తే వారు పార్టీకి దూరమయ్యే అవ కాశం ఉందన్నారు. అంబర్‌పేట్ నియోజకవర్గం నుంచి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్ పేరును ప్రతిపాదించానని, ఆయనకే టికెట్ వస్తుందని ముందుండి గెలుపించు కుంటానన్నారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని కర్ణాటక ఫలితాలే తెలంగాణలో పునరావృతం అవుతాయని స్పష్టం చేశారు.

# పూల పండుగకు ముస్తాబైన తెలంగాణ

## నేటి నుంచి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబురం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** పూల పండుగకు తెలంగాణ ముస్తాబైంది. పూలనే ప్రకృతిగా కొలుస్తూ తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు ఆడంబరంగా జరుపుకునే బతుకమ్మ పండుగ శనివారం ప్రారంభం కానుంది. చిన్నా పెద్దా అంతా కలసి బతుకమ్మను పేర్చి ఆట పాటలతో సందడి చేసే అందమైన పండుగ రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా సాగనుంది. శనివారం మహాలయ అమావాస్య నాడు ఎంగిలి పూలతో ప్రారంభమై...సద్దుల బతుకమ్మతో ముగియనుంది. బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణలోని పల్లెలు మొదలు నగరాల దాకా సంబరాలు అంబరాన్ని అంటుతాయి. అత్తారింటికి వెళ్లిన ఆడపడచులు పుట్టింటికి వచ్చి స్వయానా బతుకమ్మను పేర్చడం తెలంగాణ సంప్రదాయం. పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ అందమైన రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మ చుట్టూ లయబద్ధంగా ఆడతారు. ఈ పాటల సందర్భంగా ఆడపడచులు తమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, అన్నదమ్ముల మధ్య ఆప్యాయత వంటి ఎన్నెన్నో అంశాలను వివరిస్తారు. తమ ఇంటి ఆడపడచులు బతుకమ్మను పేర్చేందుకు పురుషులు ఉదయాన్నే గ్రామాల్లోకి వెళ్లి తంగేడు, మందారం, బంతి, సీతాజడలు, తామర పూలతో పాటు ఇంకా ఎన్నో పూలను తెస్తే మహిళలు అందంగా బతుకమ్మలను పేరుస్తారు. తొమ్మిది రోజుల పాటు సాగే సంబురాలలో భాగంగా బతుకమ్మకు ఒక్కో రోజు ఒక్కో నైవేద్యం సమర్పిస్తారు. తొమ్మిది రోజులు మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసలు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, బెల్లం, పాలతో చేసిన ప్రసాదాలను నైవేద్యంగా సమర్పిస్తారు. బతుకమ్మ సంబురాలలో చివరిదైనన సద్దుల బతుకమ్మ రోజు పెరుగన్నం, పులిహోర, కొబ్బరన్నం, నువ్వులన్నం చేస్తారు. ఇక, బతుకమ్మ పండుగలో భాగంగా ఆరో రోజు ఎలాంటి నైవేద్యాలు ఉండవు. ఆ రోజు బతుకమ్మ అలుగుతుందనీ, అందుకే ఆ రోజు బతుకమ్మను చేయరని పెద్దలు చెబుతుంటారు.



తొమ్మిది రోజుల పాటు అనందోత్సాహాలతో జరుపుకునే బతుకమ్మ పండగను ఒక్కోరోజు ఒక్కో పేరుతో పిలుస్తారు. తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు వాన బయ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్లబియ్యం బతుకమ్మగా పూజిస్తారు. ఆరో రోజున అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మగా పిలుస్తారు. ఇక చివరి రోజైన ఆశ్వయుజ అష్టమి నాడు సద్దుల బతుకమ్మగా పూజించి గౌరమ్మను పాటలతో భక్తి శ్రద్ధలతో సాగనంపడంతో తొమ్మిది రోజుల సంబురాలు ముగుస్తాయి.

# పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), అక్టోబరు 13, ప్రభాతవార్త:** బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరి పిల్లలకు విషమిచ్చి ఆపై ఓ తల్లి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బోరబండ డివిజన్ పరిధిలోని రాజ్‌నగర్‌లో సంచలనంగా మారింది. హైదరాబాద్‌కు చెందిన జ్యోతి, విజయ్ అనే దంపతులకు ఇద్దరు పిల్లలు. జ్యోతి బంజారాహిల్స్‌లోని ఓ ప్రభుత్వ పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తోంది కొద్ది రోజుల వరకు ఎంతో అన్యోన్యంగా సాగిన వారి జీవి తంలో కలహాలు మొదలయ్యాయి. ప్రతిరోజు ఏదోఒక గొడవతో భార్య భర్తలు తీవ్రమనస్తాపానికి గుయ్యేవారు. ఇద్దరు భార్యభర్తలు అప్పటి వరకు బాగానే ఉన్నా ఏమైందో ఏమోకాని భర్త బయటకు వెళ్లడం గమనించి తన ఇద్దరు పిల్లలు అర్జున్(4), ఆదిత్య(2)లకు విషమిచ్చి చంపింది.

ఆపై తానూ కూడా ఉరివేసుకుని ప్రాణాలు కోల్పోయింది. అప్పుడే ఇంటికి వచ్చిన భర్త విజయ్ భార్య జ్యోతిని చూసి షాక్ అయ్యాడు. ఇద్దరు పిల్లలు కూడా విగత జీవులుగా కనిపించటంతో భర్త విజయ్ కూడా ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అయితే అక్కడే ఉన్న స్థానికులు విజయ్‌ని కాపాడారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దీంతో ఆప్రాంతంలో విషాదచాయలు అలుముకున్నాయి. చిన్నపిల్లలను కూడా జ్యోతి విషమిచ్చి చంపేంతగా వీరిద్దరి మధ్య గొడవ ఏం జరిగిందని పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతదేహాలనను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# అధికారంలోకి వస్తుందంటూ కాంగ్రెస్‌ను అమ్మకానికి పెట్టారు!

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ మొట్టమొదటి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య శుక్రవారం పార్టీ ప్రాథమిక సభ్యత్వంకు రాజీనామా చేశారు. అవమానాలు ఎన్నో ఎదుర్కొన్నా ఇక భరించలేకపోతున్నా అంటూ భావోద్వేగంతో విలేకరులకు రాజీనామా లేఖను

- ‘అవమానాలు ఎన్నో ఎదుర్కొన్నా.. ఇక భరించలేకపోతున్నా’
- భావోద్వేగంతో పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్‌కు రాజీనామా

విడుదల చేశారు. అభ్యర్థుల ఎంపికలో అవకతవకలు జరుగుతున్నట్లు ఆరోపిస్తూ ఆయన పార్టీని వీడారు. కాంగ్రెస్‌పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పరిణామాలను అంశాలను చర్చించేందుకు అధినాయకత్వం అవకాశం ఇవ్వడంలేదని మండిపడ్డారు. కాంగ్రెస్‌లో రాజకీయాలు వ్యాపార వ్యవహారాలుగా మారడంతో తెలంగాణ సమాజంలో కాంగ్రెస్ పరువు పోతుందని ఆవేదన చెందారు. బిసిలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ అధిష్ఠానంకు పంపిన రాజీనామా లేఖలో అంశాలు ఇలా వున్నాయి...‘ం కొందరు నేతల వైఖరితో కాంగ్రెస్ పరువు మట్టిలో కలుస్తోంది. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అమలు చేయడం లేదు. అవమానాలు ఎదుర్కొని పార్టీలో ఉండలేను. సీనియర్లకు కూడా అదిష్ఠానం అపాయింట్ మెంట్ ఇవ్వడంలేదు. నెలల తరబడి అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానించారు. అభ్యర్థుల ఎంపికలో అనేక అవకతవకలు జరుగుతున్నాయనని ప్రచారం జరుగుతోన్నది. పార్టీలో జరుగుతున్న పరిణామాలు ఆ ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి. నాలాంటి సీనియర్ నాయకుడు పార్టీ అంశాలు చర్చించాలంటే నెలల తరబడి అపాయింట్‌మెంట్ కోసం వేచి చూడటం దుర దృష్టకరం. నేను ఢిల్లీకి వచ్చి 10 రోజులైనా ఏఐ సిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ కలుద్దామంటే ఒక్క నిమిషం సమయం ఇవ్వలేదు. బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలని సీట్లు కేయటాయించాలని కోరేందుకు ఢిల్లీకి వెళ్తే సమయం ఇవ్వకపోవడం చాలా అవమానం . 2001లో తెలంగాణ కోసం 44 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేసి పంపితే వారిలో మొదటి సంతకం పెట్టింది నేనే . తెలంగాణ కోసం మొదటి నుంచి నా వంతు చిత్తశుద్దితో పనిచేశాను రాష్ట్రంలో 18ఏళ్ళు మంత్రిగా అనేకశాఖలు నిర్వహించాను పార్టీ కోసం 45 ఏళ్ళు కష్టపడ్డాను. నేను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను అందులో మూడు సార్లు వరుసగా గెలిచాను అని అన్నారు. కాంగ్రెస్‌లో సగటు బిసి నేతలు ద్వితీయశ్రేణి పౌరులుగా బతుకుతున్నారు. కొంతమంది కాంగ్రెస్‌ను వ్యాపారసంస్థగా మార్చివేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చెబుతూనే పార్టీని అమ్మకానికి పెట్టి ఒక వ్యాపార వస్తువుగా మార్చినారు.కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేని వ్యక్తులకు పార్టీ పగ్గాలు అప్పగిస్తే ఇలాగే వుంటుంది అని పొన్నల అగ్రహం వ్యక్తం చేశారు. ఇన్నాళ్ళు తనకు అన్ని విధాలుగా సహకరించచిన ప్రతి వ్యక్తికి పొన్నాల లక్ష్మయ్య ధన్యవాదాలు తెలిపారు. 1983 నుంచి 2023 వరకు మూడు సార్లు మాత్రే కాంగ్రెస్ అధకారంలోకి వచ్చింది . 1989లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో 2004,2009లో వైఎస్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినా తెలంగాణలో 50శాతం సీట్లు కాంగ్రెస్‌కు రాలేదన్న నగ్నసత్యం గుర్తించాలి. తగిన చర్యలు తీసుకోవాలని చెప్పితే వినేవారు లేరు. ప్రజల మద్దతు కూడగట్టడంలో ఎక్కడ లోపం వుందో గమనించి చెప్పుదామంటే ఎవ్వరు కూడా వినలేదు. పదవుల కోసం తాను రాజీనామా చేయలేదన్నారు.



# తెలుగు సాహిత్యంలో ఉత్తమ గ్రంథాలకు తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారాలు

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ గ్రంథాలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2021 సంవత్సరానికిగాను సాహితీ పురస్కారాలను ప్రకటించింది. పద్యకవితా ప్రక్రియలో డా. మాడుగుల అనిల్‌కుమార్–శ్రీ గిరిజా కళ్యాణం; వచన కవితా ప్రక్రియలో తండా హరీష్‌గౌడ్–ఇన్‌బాక్స్; బాలసాహిత్యంలో మాచిరాజు కామేశ్వరరావు–పాపిష్టి డబ్బు; కథానికా ప్రక్రియలో అల్లాడి శ్రీనివాస్–ఎడారిపూలు; నవలా ప్రక్రియలో అట్టాడ అప్పలనాయుడు–బహుళ; సాహిత్య విమర్శ ప్రక్రియలో కె.పి. అశోక్ కుమార్–తెలుగు నవల ప్రయోగ వైవిధ్యం; నాటకం ప్రక్రియలో ఎస్.డి.వి. అజీజ్–తురేబాజ్‌ఖాన్; అనువా సాహిత్య ప్రక్రియలో స్వర్ణ కిలారి।లిప్తకాలపు స్వప్నం; వచన రచన విభాగంలో కోడం పవన్ కుమార్–కరోనా ఎట్‌దరేట్ లాక్‌డౌన్360; రచయిత్రి ఉత్తమ గ్రంథం విభాగంలో విజయభండారు –గణిక గ్రంథాలు సాహితీ పురస్కారానికి ఎంపికయ్యాయని, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పబ్లిక్ గార్డెన్స్ పక్కన, నాంపల్లి ప్రాంగణం, హైదరాబాద్‌లో త్వరలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో ఈ పురస్కారాలను ప్రదానం చేస్తామని విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు తెలిపారు.

పురస్కారంతో పాటు ఒకొక్కక్కరికి 20,116 రూపాయల నగదు అందజేసి ఘనంగా సత్కరిస్తామని, సాధారణ పాఠకుల నుండి కవులు, రచయితలు, విమర్శకులు, నాటకకర్తల నుండి సూచనలు స్వీకరించి 2018, 2019, 2020 సంవత్సరాల్లో వెలువడ్డ పుస్తకాలను సేకరించి న్యాయనిర్ణేతలతో వివిధ దశల్లో పురస్కారాల ఎంపికను నిర్వహించడం జరిగిందని ఆయన వివరించారు.

# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాల్సిందే

## ● బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధర్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య వివాదం నేపథ్యంలో హమాస్ ముష్కరులు పాశవికంగా దాడులు చేయడం దిగ్భ్రాంతి కలిగించిందని, ఉగ్రవాదాన్ని వేళ్లతో సహా పెకిలించాల్సిన అవసరం ఉందని బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధర్‌రావు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కేవలం మతం ఆధారంగా హింసను ప్రేరేపించిన దుర్ఘటనపై ప్రపంచంలోని మానవాళి దిగ్భ్రాంతిచెందిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి భారతదేశ దృక్పథాన్ని స్పష్టం చేశారని, టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండించారన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలతో నష్టపోయి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న దేశం భారత్ అన్నారు. ప్రపంచశాంతికి భంగం కలిగించేలా జరుగుతున్న పరిణామాలతో భారత్ ఇజ్రాయిల్‌కు రక్షణ కల్పించేలా అండగా నిలిచిందన్నారు.

భారత ప్రధాని ప్రపంచానికి దిక్సూచిలా నిలుస్తూ ఇజ్రాయిల్‌కు మద్దతు తెలిపారు. తెలంగాణ ఉగ్రవాద పీడిత ప్రాంతం, అనేక ఘర్షణలతో నష్టపోయిన ప్రాంతం అన్నారు. తెలంగాణ ఉగ్రవాద పీడిత ప్రాంతం, అనేక ఘర్షణలతో నష్టపోయిన ప్రాంతం అన్నారు. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ప్రభుత్వాల వైఖరి స్పష్టం చేయాలన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలే బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ముఖ్యం అన్నారు. కాంగ్రెస్ హమాస్ దాడులను ఖండిస్తూనే, ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉగ్రవాదంపై ఎంఐఎం, కాంగ్రెస్ ప్రకటన ఒకే విధంగా ఉన్నాయన్నారు.

తెలంగాణ ఎన్నికల్లో కర్ణాటక నుంచి డబ్బులు విచ్చలవిడిగా వస్తుంద న్నారు. ఎన్నికల కమిషన్ దీనిపై దృష్టిపెట్టాల న్నారు. తెలంగాణలో రానున్న ఎన్నికల్లో వేల కోట్లకుపైగా ఖర్చు పెట్టేందుకు కాంగ్రెస్ సమాయత్తమైందన్నారు. ఇస్లామిక్ తీవ్రవాదం, మావోయిస్టులకు వ్యతిరేకంగా బిజెపి అనేక పోరాటాలు చేసిందన్నారు. బిజెపి చేస్తున్నది ఉగ్రవాద వ్యతిరేక పోరాటమే గానీ ముస్లింలకు కాదన్నారు. ప్రపంచంలో జరుగుతున్న ఉగ్రవాద చర్యలకు వ్యతిరేకంగా భారత్ పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ, కార్యదర్శి డా.ప్రకాష్‌రెడ్డి, సీనియర్ నాయకులు కపిలవాయి రవీందర్ పాల్గొన్నారు.


శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మురళీధర్‌రావు

## చంద్రబాబు ఆరోగ్యంపై లోకేశ్ ట్వీట్ బాధ కలిగించింది: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** టిడిపి అధినేత చంద్రబాబు ఆరోగ్యంపై నారా లోకేశ్ చేసిన ట్వీట్ బాధ కలిగించిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. 'కుమారుడిగా తండ్రి ఆరోగ్యంపై ఆందోళన ఎలా ఉంటుందో నాకు తెలుసు. కెసిఆర్ నిరాహార దీక్ష సమయంలో నాకు ఆందోళన కలిగింది' అని గుర్తు చేశారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉండాలనే ఇక్కడ ఆందోళనలు వద్దంటున్నామని కెటిఆర్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం జైలులో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు ప్రాణాలకు ముప్పు ఉందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ఆందోళన వ్యక్తం చేస్తూ శుక్రవారం ఉదయం ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబుపై స్టెరాయిడ్లు ప్రయోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ప్రభుత్వ వైద్యులు,జైలు యంత్రాంగం వాస్తవాలు దాస్తున్నారని మండిపడ్డారు.

## నేటి నుంచి పాలిటెక్నిక్ కాలేజీలకు దసరా సెలవులు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటి(శనివారం) నుంచి పాలిటెక్నిక్ కాలేజీలకు దసరా సెలవులు కొనసాగనున్నాయి. ఈ నెల 14 నుంచి 24 వరకు దసరా సెలవులను ఇవ్వనున్నారు.ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సాంకేతిక విద్య శాఖ కమిషనర్ జారీ చేశారు. రాష్ట్రంలోని నప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలకు 14 నుంచి 24 వరకు దసరా సెలవులు కొనసాగనున్నాయి. 25న కాలేజీల పునః ప్రారంభం కానున్నాయి. దసరా సెలవుల సమయంలో ఏ యాజమాన్యం కూడా కాలేజీలను కొనసాగించడం కానీ.. క్లాసులను నిర్వహించకూడదని సూచించారు. రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ కాలేజీలతోపాటు యూనివర్సిటీలకు కూడా ఈ నెల 19 నుంచి 26 వరకు దసరా సెలవులను ప్రకటించారు.

## నేడు ఆర్ఓలు, నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాలో నియమించిన ఆర్ఓలు, నోడల్ అధికారులు, నియోజకవర్గాల వారీగా పోలింగ్ సిబ్బందికి రానున్న ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు డా.మర్రిచెన్నారెడ్డి మానవనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల 14వ తేదిన ఉదయం 8.30గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో నామినేషన్ సందర్భంగా ఆర్ఓల పాత్ర, పాటించాల్సిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అనుమతులు ఇతర అంశాలు, ప్రత్యేక అధికారి విధులు, బాధ్యతలు, నోడల్ అధికారుల విధులపై ఒక రోజు శిక్షణ కార్యాక్రమంలో వివరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఈఓ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి, నోడల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కార్యాలయంలో శుక్రవారం శిక్షణ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ సందర్భంగా ప్రతి అంశాలను క్షుణ్ణంగా అర్థమయ్యే విధంగా వివరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆసక్తిగా విని అర్థం చేసుకుని ఎన్నికల కోసం సిద్ధంగా ఉండే విధంగా క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించే విధంగా తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శంకరయ్య, డిప్యూటీ కలెక్టర్లు విజయలక్ష్మి, మ్యాన్ పవర్ నోడల్ అధికారి వెంకటరెడ్డి, పిడి విజయలక్ష్మి, ఎలక్ట్రికల్ ఈఈ మమతలు పాల్గొన్నారు.

## వైఎస్ విజయమ్మకు తప్పిన ప్రమాదం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తల్లి వైఎస్ విజయలక్ష్మికి ప్రమాదం తప్పింది. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఆమె కారులతో ఒంగోలుకు బయలుదేరారు. మార్గ మధ్యంలో సంతమాగులూరు వద్ద ఆమె ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. కారు డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేయడంతో వేనుక వేగంగా వస్తున్న కాన్వాయ్‌లోకి కార్లు ఒకదానికొకటి ఢీ కొట్టాయి. ఈ ప్రమాదంలో ఆమె ప్రయాణిస్తున్న కారు వెనుక భాగం దెబ్బతిన్నది. అయితే ఈ ఘటనలో విజయమ్మకు, కారులో ప్రయాణిస్తున్న ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. అనంతరం అదే కారులో ఆమె ఒంగోలుకు చేరుకున్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న కుమారుడు వైఎస్ జగన్, కూతురు షర్మిల ఆమెకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు.

## బిగ్ సి దసరా ధమాకా ఆఫర్స్

### సంస్థ సిఎండి బాలుచౌదరి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** మొబైల్స్ రిటైల్ విక్రయాల్లో గత 21 ఏళ్లుగా చరిత్ర సృష్టిస్తున్న బిగ్ సి సంస్థ దసరా ధమాకా ఆఫర్స్‌ను ప్రకటిం చింది. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో 250కు పైగా స్టోర్లతో మొబైల్ విక్రయాల్లో దూసుకు పోతోంది. ఈ మేరకు దీనికి సంబంధించి శుక్రవారం ఒక ప్రకటనలో దసరా సందర్భంగా వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నట్లు బిగ్ సి సంస్థ ఫౌండర్, సిఎండి ఎం బాలుచౌదరి వివరించారు. ప్రతీ స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై 10 వేల రూపాయల వరకూ క్యాష్ బ్యాక్‌తో పాటు, 4 వేల రూపాయల విలువ గల కచ్చితమైన బహుమతి ఇవ్వబడుతుందన్నారు.




అంతేకాకుండా ప్రతీ మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్‌టాప్ కొనుగోలుపై స్మార్ట్ వాచ్, 5 శాతం ఇన్స్‌టెంట్ డిస్కౌంట్, లాయల్టీ పాయింట్స్, వారంటీ లాంటి ఎన్నో ఆఫర్లు కలవని తెలిపారు. బజాజ్ ఫైనాన్స్ ద్వారా మొబైల్స్ కొనుగోలుపై 9 వేల రూపాయల క్యాష్ బ్యాక్, ప్రతీ మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్‌టాప్ కొనుగోలుపై ఎస్‌బిఐ ద్వారా 3 వేల రూపాయల వరకూ డిస్కౌంట్, ఐసిఐసిఐ ద్వారా 5 శాతం క్యాష్ బ్యాక్, ఎంపిక చేయబడిన మొబైల్స్ కొనుగోలుపై 5 వేల రూపాయల విలువగల ఫైర్ బోల్ట్ స్మార్ట్ వాచ్‌ను కేవలం రూ. 299లకు, ప్రతీ స్మార్ట్ టీవీ కొనుగోలుపై ఒక కచ్చితమైన బహుమతితోపాటు, 14,999 రూపాయల విలువల గల 100 వాట్ బోట్ స్పీకర్‌ను కేవలం 5,699 రూపాయలకు, ఐఫక్షన్ మొబైల్స్ కొనుగోలుపై 4 వేల రూపాయల వరకూ క్యాష్ బ్యాక్, 9,999 రూపాయల విలువ గల ఫైర్ బోల్ట్ స్మార్ట్‌వాచ్ జోడీ ఆఫర్ కేవలం 1,999 రూపాయలకు, బ్రాండెడ్ వస్తువులపై 51 శాతం డిస్కౌంట్, ఆన్‌లైన్ కన్నా తక్కువ ధరలకే ఎక్కువ ఆఫర్లు ఇస్తున్నట్లు వివరించారు. అలాగే ఏటీఎం కార్డుపై ఎలాంటి వడ్డీ, డౌన్ పేమెంట్ లేకుండా మొబైల్, స్మార్ట్ టీవీ, ల్యాప్‌టాప్, ఎయిర్ కండీషనర్లు కొనుగోలుచేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని అందచేస్తున్నామని, ఈ ఆఫర్లను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బతుకమ్మ పండుగ ప్రారంభం సందర్భంగా ఆడబిడ్డలందరికీ కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** బతుకమ్మ పండుగ ప్రారంభం (ఎంగిలిపూల బతుకమ్మ)(అక్టోబర్ 14) సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ,తెలంగాణ ఆత్మగౌరవానికి,ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని సిఎం కెసిఆర్ అన్నారు. బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా జరుపుకుంటూ,తెలంగాణ సంస్కృతి సాంప్రదయాలను రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా గౌరవిస్తుందని అన్నారు.

ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై,ఉత్సవాల ముగింపు రోజైన సద్దుల బతుకమ్మ దాకా తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలంతా ఆటపాటలతో కోలాట చప్పట్లతో కలిసికట్టుగా జరుపుకునే బతుకమ్మ సంబురాలతో,తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక పండుగ శోభ సంతరించుకుంటుందని సిఎం అన్నారు.

ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతుందని సిఎం తెలిపారు.మహిళా సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు మహిళా సాధికారతను పెంపొందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచాయని సిఎం అన్నారు. తెలంగాణ ప్రజలందరి బతుకుల్లో వెలుగులు నింపుతూ,మరింతగా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని ప్రకృతి మాతను సిఎం కెసిఆర్ ప్రార్థించారు.

## ఎన్నికలకు సంబంధించిన అనుమతులకు సువిధ యాప్

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ నవంబరు 3 నుంచి మొదలవుతుంది. ఈ నామినేషన్ ప్రక్రియలో గుర్తింపు పొందిన, గుర్తింపు పొందని రిజిస్ట్రేషన్ చేసుకున్న పార్టీల నుంచి అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థుల కోసం సులభమైన పద్దతిలో అనుమతులను జారీ చేయుటకు సువిధ యాప్ సింగిల్ విండో పద్దతిలో అనుమతులు ఇవ్వనున్నారు.

సువిధ ఆన్‌లైన్ ద్వారా భౌతికంగా గానీ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చును. వివిధ అనుమతులు అనగా మీటింగ్, ర్యాగింగ్‌లు, వాహనాలు, తాత్కాలిక ఎలక్షన్ ఆఫీస్, లౌడ్ స్పీకర్, హెలికాప్టర్, హెలిప్యాడ్ అనుమతి కోసం సులభతరంగా ఒకే చోట అనుమతులు కల్పించేందుకు ఎన్నికల కమిషన్ వెసులుబాటు కల్పించింది. ఇంతకు ముందు ఒక్కక్క అనుమతికి ఒక్కోక్క కార్యాలయానికి వెళ్లి అనుమతులు పొందేవారు. దీని ద్వారా ప్రచార సమయంలో ప్రచారానికి వెళ్లకుండా అనుమతుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే చోట పోటీ చేసే అభ్యర్థి స్వయంగా సువిధ యాప్ ద్వారా అన్ని రకాల అనుమతులు పొందే వెసులు బాటు కల్పించింది.

అంతేకాకుండా నామినేషన్‌ను సుదూరంగా కాకుండా నామినేషన్‌లను వేసే ప్రదేశంలో ఆర్ఓ కార్యాలయం వద్దనే అనుమతి తీసుకోచ్చు. ఈ క్రమంలో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ షెడ్యూల్ వచ్చిన వెనువెంటనే జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో అనుమతుల కోసం ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశ్యంతో సువిధ్ కౌంటర్‌ను ప్రారంభించారు.

ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి నేతృత్వంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఉన్న విజిలెన్స్ ఆఫీసులో ప్రారంభించిన 24గంటల పాటు పనిచేసే విధంగా షిఫ్ట్ సిస్టంలో ఇబ్బందిని, అధికారులను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా నామినేషన్లు షురూ చేసిన సందర్భంగా ఆర్ఓ కార్యాలయం వద్ద నియోజకవర్గం నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న ఏఎస్‌పి స్థాయి అధికారికి హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా నియమించనున్నారు. వీరి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎలాంటి శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా అనుమతులు పారదర్శకంగా జారీ చేస్తారు.

## అధికార పార్టీకి తొత్తులుగా సిద్దిపేట జిల్లా పోలీసులు

### రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు రఘునందన్‌రావు ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఫిర్యాదు చేశారు. శుక్రవారం బిఆర్‌కెఆర్ భవన్‌లో ఉన్న ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ తాను అధికార పార్టీ నేతలపై ఫిర్యాదు చేస్తే బిఆర్ఎస్‌వి ద్వారా బిజెపి నేతలపై అక్రమ కేసులు పెట్టే కుట్ర చేస్తున్నారన్నారు. తాను రాత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని, బిఆర్ఎస్‌వి ద్వారా మాపై ఎస్సీ, ఎస్టీ అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. సిద్దిపేటసిపి శ్వేత, ఏసిపిపై ఫిర్యాదు చేశామన్నారు. అవినీతి కేసులో ఉనన ప్రభుత్వ అధికారి హరీష్‌రావు ఓఎస్‌టి ఎవై గిరి ఎన్నికల ఉలన్లంఘనలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ వాహనంలో వచ్చి డబ్బులు ఎవై గిరి పంచుతున్నారు. సిద్దిపేట కలెక్టర్ ఆఫీసులో కళ్యాణలక్ష్మి చెక్‌లు పంచుతూ డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. సిద్దిపేట జిల్లాకు చెందిన నలుగులు అధికారులపై ఫిర్యాదు చేశామని, ఉప ఎన్నికల్లో తనను ఎంతో టార్చర్ చేశారని, ఈ విషయం అందరికి తెలుసునన్నారు.

## మంత్రి వేముల మాతృమూర్తి మంజులమ్మ భౌతికకాయానికి ముఖ్యమంత్రి కెసిఆర్ నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 13:** రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి వేముల మంజులమ్మ(77) కన్నుమూశారు. మంజులమ్మ భౌతిక కాయానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నివాళులర్పించారు. నిజామాబాద్ జిల్లా వేల్పూరులో మంత్రి నివాసానికి వెళ్లి వేముల మంజులమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మంత్రి వేములను,ఆయన కుటుంబ సభ్యులను సిఎం పరామర్శించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ వెంట స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా,మంజులమ్మ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు సిఎం కెసిఆర్ శుక్రవారం ఉదయం ప్రగతి భవన్ నుంచి వేల్పూర్‌కు చేరుకున్నారు. కెసిఆర్ తర్వాత బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ మంత్రి ప్రశాంత్‌రెడ్డి నివాసానికి వచ్చి పరామర్శించారు.


శుక్రవారం నిజామాబాద్ జిల్లా వేల్పూరులో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ భౌతికకాయం వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్ నివాళులర్పిస్తున్న దృశ్యం

## రాజేశ్వర్‌రెడ్డి పత్రాలను ఫోరెన్సిక్ లేబోరేటరీకి పంపాలి : హైకోర్టు

### ● ఎమ్మెల్సీ దండే విఠల్ ఎన్నిక వివాదం కీలక మలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 13:** ఎమ్మెల్సీ దండే విఠల్ ఎన్నిక వివాదం హైకోర్టులో కీలక మలుపు తిరిగింది. పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి నామినేషన్ ఉపసంహారణ పత్రాలపై సంతకాలను తేల్చేందుకు కేంద్ర ఫోరెన్సిక్ సైన్స్ లేబోరేటరీకి పంపించాలని హైకోర్టు ఆదేశించింది. ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా 2022లో దండే విఠల్ ఎన్నికయ్యారు. అయితే, తాను నావమినేషన్ ఉపసంహారించుకోలేదని, తన సంతకాలు ఫోర్టరీ చేశారని పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి 2022లోనే హైకోర్టును ఆశ్రయించారు. దండే విఠల్ ఎన్నిక చెల్లదని ప్రకటించాలని రాజేశ్వర్‌రెడ్డి కోరారు. ఫోర్టరీ పత్రాలను తేల్చేందుకు పత్రాలను కేంద్ర ఫోరెన్సిక్ లేబొరేటరికీ పంపించాలని కోరారు. రాజేశ్వర్‌రెడ్డి పిటీషన్ కొట్టివేయాలని విఠల్ తరపు న్యాయవాది వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రాజేశ్వర్‌రెడ్డి నామినేషన్, ఉపసంహారణ పత్రంతో పాటు హైకోర్టులో వేసిన అఫిడవిట్,వకాలత్‌ను రామంతపూర్ సీఎఫ్ఎస్ఎల్‌కు పంపించాలని జ్యూడిషియల్ రిజిస్ట్రార్‌ను హైకోర్టు ఆదేశించింది. రాజేశ్వర్‌రెడ్డి సంతకాలను నిర్ధారించాలని సిఎఫ్ఎస్ఎల్‌ను కోరాలని,దానికయ్యే ఖర్చును పిటీషనర్ రాజేశ్వర్‌రెడ్డి భరించాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## పోటీ పరీక్షల వాయిదాకు సిఎం కెసిఆరే కారణం

### ఎన్నికలపై ఉన్న శ్రద్ధ.. పరీక్షల నిర్వహణపై లేదు

### ఎఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోటీ పరీక్షలు వాయిదా పడటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు కారణమని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) విమర్శించింది. ఎన్నికల సన్నద్ధంపై ఉన్న శ్రద్ధ, పరీక్షల నిర్వహణపై లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ల లక్ష్మణ్ మండిపడ్డారు. కేసీఆర్ రాష్ట్రంలోని నిరుద్యోగులతో చెలగాటం ఆడారని విమర్శించారు. అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎన్నికల కోడ్ ఉంటుందని తెలిసిన కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగ నియామకాల పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వ్యవహరించడం వల్లే పరీక్షల్లో తప్పులు, లీకేజీలు జరిగాయన్నారు. గ్రూప్-1 రెండు సార్లు రద్దు కావడం. గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడటానికి కేసీఆరే కారణమని అన్నారు. మొదటిసారే పరీక్షలను సక్రమంగా నిర్వహించి ఉంటే వాయిదా పడేవి కావన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే ఉద్యోగాల నియామకాల పరీక్షలు నిర్వ హించాలనే శ్రద్ధ లేదని వారు మండిపడ్డారు.


సీజ్ చేసిన డబ్బుతో పోలీసులు

## కొండమల్లేపల్లిలో కోటి 50 లక్షల నగదు పట్టివేత

**కొండమల్లేపల్లి, అక్టోబరు 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పోలీసుల తనిఖీల్లో కోటి 50 లక్షలు సీజ్ చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో గల స్థానిక పోలీస్ స్టేషన్ చెక్ పాయింట్ వద్ద హైదరాబాదులో గల బి.ఎన్.రెడ్డికి చెందిన కన్నెకంటి వెంకటనారాయణ, మూరుకొండ శ్రీనివాసరావు ద్విచక్ర వాహనంపై స్థానిక హైదరాబాదు రోడ్‌లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు నుండి కోటి 50 లక్షలు డ్రా చేసుకోని చింతపల్లి మండలం నసర్లపల్లిలో గల వెంకటేశ్వర కాటన్ మిల్లుకి వెళ్తుండగా స్థానిక పోలీస్ స్టేషన్ చెక్ పాయింట్ వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ మరియు పోలీస్ సిబ్బంది పట్టుకోని సీజ్ చేశారు. ఈ డబ్బులకు సరైన పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. అలాగే పెళ్లిపాకుల గ్రామానికి చెందిన పేర్ల హైమావతి బ్యాంకులో గోల్డ్ లోన్ తీసుకోని తన భర్తతో పాటు కలిసి బైక్‌పై హైదరాబాద్‌కు వెళ్తుండగా తన వద్ద ఉన్న రూ.94,500 నగదు పోలీస్‌స్టేషన్ చెక్ పాయింట్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. దీంతో పాటు హైదరాబాద్ నుండి కొండమల్లేపల్లికి వస్తున్న వికాస్ గంగోపాధ్యాయ వద్ద ఉన్న రూ.84,500 నగదును పట్టుకోని సీజ్ చేశారు. ఈ తనిఖీలలో ఆర్‌డిఓ శ్రీరాములు, ఎఫ్ఎస్‌టి టీం ఇన్‌చార్జి ఎంపిఓ వెంకన్న, తహసీల్దార్ దివ్యరెడ్డి, సిఐ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐ వీరబాబు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవుని మాన్యాలకు దిక్కెవరు?

>> దళిత, ఆదివాసీ, బీసీ కులాల కైలు రైతులు ధూపదీప నైవేద్యాల కింద 33 శాతం ఆదాయాన్ని ఆయా దేవాలయాలకు ఇవ్వాల్సి ఉంటుంది. లీజు గడువు పూర్తయిన తరువాత సంబంధిత భూములను స్వాధీనం చేసుకోవాల్సి ఉన్నప్పటికీ కౌలుదారీ చట్టాలు అడ్డు వస్తున్నాయని చెబుతూ దేవాదాయ శాఖ అధికారులు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారు. లీజు పేరుతో దేవాలయ భూములను వ్యవసాయ, వాణిజ్య పంటలను సాగు చేస్తున్న కౌలు రైతులు ఎకరాకు రూ.వేలల్లో సంపాదిస్తూ దేవాదాయ శాఖకు మాత్రం నామమాత్రపు కౌలు చెల్లిస్తున్నారు. ఫలితంగా దేవాదాయ శాఖ ఏటా రూ.కోట్లలో ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తున్నది. మరికొన్ని సందర్భాల్లో కౌలు పేరుతో దేవాలయ భూములను ఆక్రమించుకున్న కౌలుదారులు పాలకులు, అధికారుల అండదండలతో తాము సాగు చేస్తున్న భూమిపై కొంత లీగల్ లిటిగేషన్ సృష్టించి కోర్టుల ద్వారా తామే స్వంతదారులుగా మారిపోతున్న ఘటనలు సైతం ఎన్నో ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఇటీవలి కాలంలో దేవాలయ భూములు ఆక్రమణలకు గురవుతున్న ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర శివార్లలోని దేవాలయాల పరిధిలో వందలాది ఎకరాలు ఉన్నాయి. గత కొన్నేళ్లుగా ఈ భూముల విలువ ఒక్కసారిగా పెరిగి రూ.కోట్లకు చేరుకోవడంతో వాటిని ఆక్రమించుకున్న వ్యక్తులు న్యాయస్థానాలను ఆశ్రయించి ఏదో విధంగా తమ ఆధీనంలోనే ఉంచుకునే విధంగా శాయశక్తులు ఒడ్డుతున్నారు. వీటిలో దేవరయాంజాల్ సీతారామస్వామి దేవాలయ భూముల వివాదం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ దేవాలయ భూమి విస్తీర్ణం 882.36 ఎకరాలు ప్రస్తుతం ప్రముఖ రాజకీయ నాయకుల చేతుల్లో ఉన్నాయి. ఈ భూములను దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకుని వేలం వేసినట్లయితే ప్రభుత్వం నిర్ణయించిన మార్కెట్ రేటు ప్రకారం దేవాదాయ శాఖకు రూ.వందల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. అలాగే, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ బాలాజీ నగర్‌లో వేంకటేశ్వరస్వామి దేవాలయానికి చెందిన రూ.కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతమైంది. ఈ దేవాలయానికి 208 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డులు చెబుతుండగా సర్వే నం.12లోని దాదాపు 5 ఎకరాల దేవాలయ భూమి ఖాళీగా ఉండటంతో దానిని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసి లేఔట్ చేసి ప్లాట్లుగా మార్చి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ దేవాదాయ శాఖ భూములను స్వాధీనం చేసుకోవడంలో ఆ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు, రాష్ట్రంలో అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి గతంలో పలుమార్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఖాళీగా ఉన్న 92 ఈవో పోస్టులను సైతం భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికీ కొన్ని ఆలయ భూములకు పాసు పుస్తకాలు సైతం జారీ అయ్యాయనీ, అవసరమైన పక్షంలో న్యాయస్థానాలను సైతం ఆశ్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే, ఆక్రమణలకు గురైన దేవాలయ భూములు వేలల్లో ఎకరాలు ఉండగా, ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటున్న భూములు ఆ స్థాయిలో ఉండటం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు ఆలయాల పరిధిలోని భూములను రెవెన్యూ శాఖలో నమోదు చేస్తూ పూర్తి స్థాయిలో రికార్డులను నిర్వహించాలనీ, వివిధ ప్రభుత్వ శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటే అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం కష్టమేమీ కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# గోపీచంద్ 32 మిలాన్ షూటింగ్ షెడ్యూల్ కంప్లీట్

మ్యాచోస్టార్ గోపీచంద్ హీరోగా శ్రీనువైట్ల కొత్త దర్శకత్వంలో చిత్రాలయం స్టూడియోస్ ప్రొడక్షన్ నెం1గా హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపొందుతోంది.. మాస్, ఫ్యామిలీస్‌ను సమానంగా మెప్పించే యాక్షన్, కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లను అందించటంలో సిద్ధహస్తుడైన శ్రీను వైట్ల, గోపీచంద్‌ను ఇంతకుముందు చేయని పూర్తివిభ్నిమన పాత్రలో ప్రజెంట్ చేస్తున్నారు. భారీ బడ్జెట్‌తో లావిష్‌గా రూపొందుతునన ఈచిత్రం మిలాన్ షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది..



ఇటలీ, మిలాన్‌లోనికొన్ని అద్భుతమైన లొకేషన్స్‌లో హీరో గోపీచంద్‌తోపాటు ఇతర తారాగణంపై సన్నివేశాలను చిత్రీకరించారు. స్టార్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ నేతృత్వంలో ఓ గ్రాండ్ సాంగ్‌ను కూడ ఈ షెడ్యూల్‌లో పూర్తిచేశారు. సినిమాలో చాలా భాగం విదేశాల్లో కొని అద్భుతమైన లొకేషన్లలో చిత్రీకరించనున్నారు. ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ , ఎగ్జిబిటర్ వేణు దోనేపూడి ఈచిత్రాన్ని చిత్రాలయం స్టూడియోస్‌పై భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.

# తెలంగాణ మంత్రిచే 'కెసిఆర్' మూవీ టైటిల్ రిలీజ్

గ్రీన్ టీ ప్రొడక్షన్స్ ఆద్వర్యంలో విభూది క్రియేషన్స్ పతాకంపై రాకింగ్ రాకేష్ హీరోగా పరిచయం అవుతున్నారు. అంజి ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. తెలంగాణ ప్రాంతం బంజారా (తాండ) నేపథ్యంలో రూపొందుతున్న ఈచిత్రానికి కెసిఆర్ అనేటి పవర్‌ఫుల్ టైటిల్‌ను లాక్ చేశారు.. తెలంగాణ మంత్రి మల్లారెడ్డి చేతులమీదుగా మల్లారెడ్డి యూనివర్సిటీలో 50 అడుగుల కటౌట్‌తో



50వేల మంది స్టూడెంట్స్ సమక్షంలో టైటిల్ లాంచ్ ఈవెంట్ జరిగింది.. తెలంగాణ రాష్ట్ర భాషా , సాంస్కృతిక శాఖ సలహాదారు డాక్టర్ మామిడి హరికృష్ణతోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈచిత్రంలో అనన్య హీరోయిన్‌గా నటిసోత ంది.. సీనియర్ నటుడు తనికెళ్ల భరణి, కృష్ణభగవాన్, ధనరాజ్‌తోపాటు తాగుబోతు రమేష్, రచ్చ రవి, జోర్దార్ సుజాత తదితరులు నటిస్తున్నారు. చరణ్ అర్జున్ సంగీతం అందిస్తున్నారు..

**రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నచిత్రం టైగర్ నాగేశ్వరరావు.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలోమయాంక్ సింఘానియా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈనెల 20న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నటి రేణుదేశాయ్ మీడియాతో మాట్లాడారు.**

**హేమలత లవణం పాత్ర గురించి చెప్పండి?**
హేమలతాలవణం గారిది లార్జర్ దేన్ లైఫ్ పర్సనాలిటీ.. ఆ రోజుల్లోనే చంబల, భుందేల్ ఖండ్ వెళ్లి అక్కడ డెకాయిట్‌లను కలిసి అనేక రిఫార్మ్స్ చేశారు.. అలాగే జోగిని వ్యవస్థపై అంతరానితనంపై పోరాటం చేశారు.. హేమలత లవణంగారు ఈసినిమా ద్వారా యంగర్ జనరేషన్ ఆడియెన్స్‌లో స్ఫూర్తిని నింపుతారు. ఇలాంటిగొప్ప పాత్ర చేయటం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. టైగర్ నాగేశ్వరరావు బిగ్‌మూవీ దర్శకుడు వంశీ ఈసినిమాతో నేషల్‌లెవల్‌కు వెళ్తారు.. ఆభిషేక్ గారి నిర్మాణంలో పనిచేయటం, రవితేజగారితో స్క్రీన్ పంచుకోవటం కూడ గొప్ప గౌరవంగాభావిస్తున్నాను. ఈచిత్రంలో ఈ పాత్రను పొందటం నా అదృష్టంగా భావిస్తున్నా.




**మీ పాత్ర చేయటానికి ఎలా ప్రిపేర్ అయ్యారు?**
ఆవిడ గురించి తెలుసుకోవటానికి కొంత మందిని కలిశాను.. లవణం గారి మేనకోడలు కీర్తిగారిని విజయవాడలో కలిశాను.. ఆవిడ గురించి చలా సమాచారం ఇచ్చారు.. ఈ పాత్ర చేసినపుడు అవన్నీ సభాయపడ్డాయి.. సహజంగా నేను మాట్లాడేటపుడు నా తల ఎక్కువగా కదులుతుంది.. కానీ హేమలత లవణంగారు చాలా స్థిరంగా హుందాగా ఉంటారు.. .అలా స్థిరంగా ఉండే బాడీలాంగ్వేజ్‌పై వర్క్‌చేశాను.. అలాగే తెలుగుని కూడ స్పష్టంగా ప్రిపేర్ అయ్యాను. అమెలా కన్పించానికి చాలా నిజాయితీగా ప్రయత్నించా... ఈ పాత్ర నాకు చాలా తృప్తి నిచ్చింది.
**ఈ పాత్ర మీలో ఎలాంటి మార్పులు తీసుకొచ్చింది?**
చాలా మార్పులు తెచ్చింది.. సామాజికపరంగా ఇప్పటి వరకూ చేసింది...చిన్నపిల్లలు ఎవరూ ఆకలితో వుండకూడదనే నా లక్ష్యం ఎంతవరకూ కుదిరితే అంత ఆ దిశగా పనిచేయాలి
**రవితేజతో వర్క్ ఎలా అన్పించింది?**
రవితేజగారితో పనిచేయటం కచ్చితంగా గొప్ప అనుభూతి,, ఆయన గుఇరంచి ఈసినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లోమరింత చెబుతాను.. దీని కోసం ప్రత్యేకంగా ఒక స్పీచ్ కూడ ప్రిపేర్ అయ్యాను..
**నటనకుచాలా విరామం ఇచ్చారు కదా?**
నాకు నటించాలనే ఉంది... కానీ కథ, పాత్ర , దర్శకుడు, నిర్మాత ఇవన్నీ కలిసి రావాలి... టైగర్ నాగేశ్వరరావుకు మూడు కలిసొచ్చాయి... మంచి పాత్రలు వస్తే తప్పకుండా నటిస్తాను.
**ఈ సినిమా విషయంలో ఇప్పటి వరకు మీరు అందుకున్న బెస్ట్‌కాంప్లిమెంట్?**
ట్రైలర్ చూసిన మా అమ్మాయి ..వయసుకు తగ్గ పాత్ర చేసినందుకు చాలా గర్వంగా ఉందమ్మా... అని చెప్పింది.. ఇది నాకు బిగ్గెస్ట్ కాంప్లిమెంట్‌ప
**అకీరా హీరోగా ఎపుడుపరిచయం అవుతారు?**
హీరోగా చేయాలనే ఆసక్తి అకీరాకు ఈ క్షణం వరకూ లేదు.. అకీరాది చాలా భిన్నమైన వ్యక్తిత్వం ..పియానో నేర్చుకున్నాడు.. అలాగే ఫిల్మ్ ప్రొడక్షన్ గురించి కూడ నేర్చుకున్నాడు.. యోగా, మార్షల్ ఆర్ట్స్, కిక్ బాక్సింగ్..ఇవన్నీ నేర్చుకున్నాడు.. తనకి రైటింగ్ ఇష్టం.. ఒక స్క్రిప్టు తయారు చేశాడు.. అయితే ఇప్పటి వరకు నటుడిని అవుతానని మాత్రం చెప్పలేదు.. తను హీరో అవ్వాలని డిసైడ్ అయితే అందరికంటే ముందు నేనే ప్రకటిస్తా.
**నటన కొనసాగిస్తారా?**
నాకు నటన ఎపుడూ కొనసాగించాలనే ఉంటుంది.. నా వయసుకు తగ్గ పాత్రలు వస్తే తప్పకుండా చేస్తాను.




# 'వృషభ' ముంబైలో కొత్త షెడ్యూల్

టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ మేకా, మోహన్‌లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ 'వృషభ'.. శనయకపూర్, జహ్రాఖాన్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలీఫిల్మ్స్, ఏవీఎస్ స్టూడియోస్ సంయుక్తంగా ఈసినిమాను నిర్మిస్తున్నారు. నంద కిశోర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ వ్యాస్, విశాల్ గుర్నాని , జహి పరేఖ్ మెహతా ,



శ్యామ్‌సుందర్,ఏక్తాకపూర్ ,శోభాకపూర్, వరుణ్ మధూర్, సౌరభ్ మిశ్రా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఏకకాలంలో తెలుగు,మలయాళీ భాషల్లో తెరకెక్కిన ఈమూవీని హిందీ,కన్నడ, తమిళ భాషల్లోకి రిలీజ్ చేయబోతున్నారు. కొత్త షెడ్యూల్ ముంబైలో ప్రారంభమైంది. అక్టోబర్, నవంబర్ మాసాలోల ఈ భారీషెడ్యూల్‌ను చిత్రీకరించేలా మేకర్స్ సన్నాహాలుచేశారు. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దసరా సందర్భంగా ఈమూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్‌చేయబోతున్నట్టు తెలిపారు.

# 'జోరుగా హుషారుగా షికారు పోదమ' నుంచి సాంగ్....



సంతోష్ శోభన్, ఫల్గుణి ఖన్నా హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా షికారు పోదమ. స్టోరీ క్యాబ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్.ఒరిజినల్స్ అసోసియేషన్ విత్ ఎంఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై సుభాష్ చంద్ర దర్శకత్వంలో ప్రవీణ్ నంబారు, సృజన్ ఎరబో లు నిర్మిస్తున్నారు.. శుక్రవారం ఈచిత్రం నుంచి హ్యాపీ జర్నా.. అనే సాంగ్‌ను విడుదల చేశారు.. ర్యాప్ మిక్స్ చేసిన ఈ పాట జీవితం అనే జర్నీ గురించి అందులో ప్రేమ, భావోద్వేగాల గురించి వివరిస్తుంది.. పాట ఆహ్లాదక రంగా మనసుకు హత్తుకునేలా ఉంది. వెంగి రాసిన ఈ పాటను కార్తీక్ ఆలపించారు.. లవ్, ఎమోషన్స్ కలయికలో ప్రేక్షకులను మె ప్పించే గా ఉంటుందన్నారు. ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

# ఆర్జీవీ 'వ్యూహం' ట్రైలర్ లాంచ్

రాజకీయ కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని ప్రజా ఆశీర్వాదంతో సిఎంగా ఎదిగిన జగన్ రాజకీయ జీవితంలో జరిగిన కొన్ని ఘటనలను ప్రతిభింబిస్తూ వ్యూహం సినిమాను ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ రూపొందిస్తున్నారు.. ఈసినిమాను రామదూత క్రియేషన్స్ బ్యానర్‌లో దాసరి కిరణ్‌కుమార్ నిర్మిస్తున్నారు.. ఈసినిమాలో వైఎస్ జగన్ పాత్రలో అజ్మల్ నటిస్తున్నారు. వైఎస్ భారతి ఆపత్రలో మానస నటిస్తోంది.. ఈచిత్రాన్ని నవంబర్10న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు.. ట్రైలర్‌ను శుక్రవారంలాంచ్‌చేశారు. ఈసందర్భంగా రామగోపాల్ వర్మ మాట్లాడారు.. తాను డైరెక్టుచేసిన సినిమాలన్నింటిలో 80శాతం ఏదో ఒక ఇన్సిడెంట్ ఇన్‌స్పిరేషన్ తోనే రూపొందిస్తానని తెలిపారు. పదేళ్ల క్రితం దివంగత సిఎం వైఎస్ఆర్ మృతిచెంది నపుడు జరిగిన యదార్ధ సంఘటలను నాకూ ఈ సినిమా చేసేందుకు సూర్ఫినిచ్చాయన్నారు..వైఎస్ మృతి నుంచి





నేటి వరకు జరిగిన ముఖ్యసంఘటనలు ఉంటాయన్నారు. అయితే అవి ప్రజలందరకీ తెలిసిన విషయాలు కావని అన్నారు. ఇన్‌సైడ్ జరిగిన విషయాలన్నీ చూపిస్తున్నామని తెలిపారు. నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, మేము వంగవీటి అనే సినిమాను రూపొందించినప్పటి నుంచి ఏదైనా గ్రేట్ మూవీ చేయాలని అనుకుంటున్నామని, మేం చేసిన రీసెర్చ్‌లో దేశంలో ఒక సిఎం కుటుంబం నుంచి వచ్చి 9 ఏళ్లు కష్టపడిన వ్యక్తిని చూడలేదని, ఏ సిఎం కొడుకు అన్ని కష్టాలు పడలేదన్నారు. మాకు ఆయన లైఫ్ కంటే ఇంట్రెస్టింగ్ కథ మరేదీ అన్పించలేదన్నారు. వ్యూవహం సినిమాలో ప్రజలకు తెలియని ఎన్నో గొప్ప ఇన్సిడెంట్స్ , విషయాలు ఉంటాయన్నారు. అవన్నీ ప్రజలకు ఒక సినిమా రూపంలో ఆకట్టుకునేలా చూపిస్తే బాగుంటుందని భావించి వ్యూహం మొదలుపెట్టామన్నారు. సమయానుకూలంగా చేస్తేనే ఏపనైనా బాగుంటుందని, ఇది వ్యూహంకు రైట్‌టైమ్ అనుకుంటున్నానని అన్నారు. ఇది జగన్ బయోపిక్ కాదన్నారు. ఆయన రాజకీయ జీవితంలో కొంత పిరియడ్ ఆఫ్ టైమ్ తీసుకుని ఆ టైమ్‌లో జరిగిన సంఘటనలు చూపిస్తున్నామని అన్నారు. కాగా వ్యూహంతోపాటు 'శపథం' అనే మరో సినిమాను కూడ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ, నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ రూపొందిస్తున్నారు. జనవరి 25న రిలీజ్ చేస్తున్నారు.

**నందమూరి బాలకృష్ణ హీరోగా, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌లో రూపొందుతున్న చిత్రం భగవంత్ కేసరి.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించింది. శ్రీలీల కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రం దసరా కానుకగా ఈనెల 19న విడుదల కానుంది. ఈనేపథ్యంలో శ్రీలీల మీడియాతో మాట్లాడారు.**

# పెద్దబాధ్యతగా భావిస్తున్నా



**'భగవంత్ కేసరి' డాటర్ రోల్ చేయటం ఎలా అన్పించింది?**
భగవంత్ కేసరి కథ నాకు చాలా నచ్చిది.. గ్లామర్ రోల్స్ చేయటానికి చాలా సినిమాలు ఉంటాయి.. ఒక ఎమోషనల్ డ్రైవ్, నటనకు ఆస్కారం ఉండే సినిమా ఇది.. నటనని నిరూపించుకునే సినిమాలా అన్పించింది.. ఇపుడు కాకపోతే మరో కొంతకాలం తర్వాత ఇలాంటి పాత్ర చేయ లేను.. ఈ పాత్ర చేయటానికి ఇదే సరైన సమయం. శ్రీలీల అనగానే ప్రేక్షకుల మనసులో డ్యాన్స్ అనే ముద్రపడిపోయిది.. ఇది చాలా పాజిటివ్ అయినప్పటికీ ఒక నటిగా నన్ను నేను నిరూపించు కోవాలని ఉంటుంది.. ఈసినిమాతో నాకు ఆ అవకాశం దొరికిందని అన్పించింది.
**బాలకృష్ణ తొలిసారిగా ఈ చిత్రం షూటింగ్ సెట్‌కు వచ్చినపుడు మీ రియాక్షన్ ఏంటి?**
మొదట షాట్ ట్రైలర్‌లో చూపించిన టైమింగ్ నేను పుష్‌అప్స్ చేయాలి... కానీ చేయలేకపోతుంటాను.. ఆయన పట్టుబట్టి చేయిస్తుంటారు.. షాట్ అయిన తర్వాత నిజంగా నీకు పుష్ అప్స్‌చేయటం రాదా? అని అడిగారు.. డైరెక్టర్‌గారే అలా చేయమన్నారని చెప్పాను. (నవ్వుతూ).. నిజానికి నాలోకొంచెం నెర్వస్ ఫీలింగ్ ఉంది.. ఆయన్ని కలిసినపుడు ఒక భయం ఉంది. అయితే ఆయన్ని కలిసిన మరుక్షణమే ఆ భయం పోయింది.. నిజంగా ఆయనకి యాప్ట్ పేరు పెట్టారు.. ఆయనది పసిమనసు ..చాలాస్వీట్.
**అనిల్ రావిపూడి సినిమాల్లోని హీరోయిన్స్‌కి ఒక ప్రత్యేక స్టైల్ ఉంటుంది. ఇందులో మీ పాత్రకు అలాంటి స్టైల్ ఇచ్చారా?**
ఈసినిమాతో అనిల్ రావిపూడిగారు కూడ ఒక డిఫరెంట్ స్టైల్‌కి వచ్చారు. మీర గమనిస్తే ప్రమోషనల్ మెటీరియల్ అన్నింట్లో ఆ డిఫరెన్స్ కన్పిస్తుంది.. ఇందులో నేను చేసిన విజ్జి పాత్ర కూడ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. విజ్జిపాప భయపడే అమ్మాయి.. అదే సమయంలో చలాకీగా ఉంటుంది.
**కాజల్‌తో వర్క్ గురించి?**
కాజల్‌ఆరు బ్యూటీ విత్ బ్రెయిన్.. అమేజింగ్ యాక్టర్.. చాలా స్వీట్ హార్ట్..ఆమె టైమిర్ అద్భుతం.. చాలా మంచి సలహాలు ఇచ్చారు. లా విషయాలు నేర్పారు.. కాజల్‌గారితో వర్క్‌చేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్. ఆమెతో కాంబినేషన్ సీన్స్ ఉన్నాయి.. ఆమె కామెడీ టైమింగ్ నాకు చాలా నచ్చింది.. ఆమె నుంచి చాలా విషయాలు నేర్చుకోవాలి.
**ఇంత త్వరగా దాదాపుగా డజను సినిమాలకు చేరువైపోయారు? ఎలా అన్పిస్తోంది?**
చాలా ఆనందంగా ఉంది.. దేవుడికి, నాకు మొదట అవకాశం ఇచ్చిన రాఘవేంద్రరావుగారికి, నాపై నమ్మకం ఉంచిన ప్రతి దర్శకుడికి ధన్యవాదాలు.. నిజానికి ఇది పెద్ద బాధ్యతగా భావిస్తున్నాను.

# 'ఉపేంద్రగాడి అడ్డా' సాంగ్ చిత్రీకరణ

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆరోయన్ సుభాస్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచు ్యతరావు నిర్మిస్తున్నచిత్రం ఉపేంద్రగాడి అడ్డా.. ఈచిత్రం టైటిల్‌సాంగ్ చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది.. ఈపాటను హీరో కంచర్ల ఉపేంద్ర, వందమంది జూనియర్ ఆర్టిస్టులు , ఇరవైమంది డ్యాన్సర్లపైన భారీగా చిత్రీకరిస్తున్నారు.. ఊటిలోని అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరించటంతో షూటింగ్ పార్ట్ పూర్తవుతుంది.. ఈవిషయాన్ని నిర్మాత మీడియాకు తెలిపారు. సినీ హీరో కవాలన్న మా అబ్బాయి ఉపేంద్ర ఆసక్తిని గమనించి తనతో ఒకేసారి అయిదు సినిమాలు తీస్తున్నానని అన్నారు. అయిదు సినిమాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈనెల 29 మా అబ్బాయి పుట్టిన రోజు సందర్భంగా ఈసినిమాను బహుమతిగా ఇవ్వాలని అనుకుం టున్నట్టు తెలిపారు కార్యక్రమంలో దర్శకుడు ఆర్యన్ సుభాస్ ఎస్‌కె., హీరో కంచర్ల ఉపేంద్ర తదితరులు మాట్లాడారు.



## వచ్చెను బతుకమ్మ



అప్పుడే వచ్చెను ఉయ్యాలో
బతుకమ్మ పండుగ ఉయ్యాలో
బంగారు నగలు ఉయ్యాలో
బంగారు గాజులు ఉయ్యాలో
గుమ్మడీ పూలు ఉయ్యాలో
గునుగూ పూలు ఉయ్యాలో
వరుస వరుసలతోటి ఉయ్యాలో
వరుసగా పేర్వగా ఉయ్యాలో
అప్పుడే వచ్చిది ఉయ్యాలో
మా ఆడబిడ్డలు ఉయ్యాలో
ఆటలు ఆడంగ ఉయ్యాలో
పాటలు పాడంగ ఉయ్యాలో
పసుపూ కుంకుమలు ఉయ్యాలో
సత్తూ సద్దులు ఉయ్యాలో
గంగశివులతోటి ఉయ్యాలో
మెప్పులు పొందంగ ఉయ్యాలో
ఆటలు ఆడంగ ఉయ్యాలో
బతుకమ్మ పాటలు ఉయ్యాలో
కలకాలం పాడెదము ఉయ్యాలో
బతుకమ్మ ఆటలు ఉయ్యాలో
కలకాలంం ఆడెదము ఉయ్యాలో..

– లక్ష్మీ

## చెలి చిట్కా

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.



# తెలుగు ఆడపడుచుల 'బతుకమ్మ'



**తెలుగువారి సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతి బింబించేటటువంటి మహా పర్వదినం బతుకమ్మ పండుగ. తెలంగాణ ప్రాంతాలలో ఇటు బతకమ్మ పండుగ జరుగుతుంటే, అటు ఆంధ్రప్రాంతలో దసరా ఉత్సావాలు, దేవీశరన్నరాత్రులు ఎంతో ఉత్సాహంగా చేసుకుంటారు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరూ ఇరురాష్ట్రాలను కూడా పెద్ద పండగే విజయ దశమి పర్వదినాలు. బతుకమ్మ అనగానే తెలంగాణ పల్లెలు గుర్తుస్తాయి. ఇది తెలంగాణలోని ఆడపడుచులు వేడుకగా నిర్వహించుకుంటారు.**

సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగ నెలలు. ఈ నెలలలో రెండు పెద్ద పండుగలు జరుపు కుంటారు. ఈ పండుగలకు కనీసం పదిహేనురోజులు అటువైపు, ఇటువైపు అంతా పండుగ సంబరాలు, కుటుంబ కోలాహలాలు, కలయికలతో నిండిపోయుంటుంది. ఈ పండుగలలో ఒకటి బతుకమ్మ పండుగ. మరొకటి దసరా. అయితే బతుకమ్మ పండుగ మాత్రం తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన పండుగ. బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక ప్రతీక పండుగ. రంగురంగుల పూలతో త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలి పువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ ఇలా దేని ప్రత్యేకత దానిదే. తొమ్మిది రోజులపాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణలు మేళవిస్తారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన ఈ పండుగ తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి.

వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకంగా పూలను పేర్చి బతుకవమ్మా, బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో పాటల వెనుక ఉండే మర్మం ఇదే. ఈ పండుగ వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలిరోజుల్లో వస్తుంది. అప్పటికే వర్షాలతో చెరువులన్నీ మంచినీటితో నిండి ఉంటాయి. రకరకాల పువ్వులు రంగురంగులలో ఆరుబయలులో పూసి ఉంటాయి. వీటిలో గునుగుపూలు, తంగేడుపూలు బాగా ఎక్కువగా పూస్తాయి. బంతి, చేమంతి, నందివర్ధనంలాంటి పూలకు కూడా ఇదే సమయం. సీతాఫలాలు కూడా ఈ కాలంలో ఒక పెద్ద ఆకర్షణ. అలాగే జొన్నపంట కోతకు సిద్ధంగా ఉంటుంది. వీటన్నింటి నేపథ్యంలో తెలంగాణ ఆడపడుచులు ప్రకృతిసౌందర్యాన్ని అద్భుతమైన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమతమ అస్థిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరుణంలో బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయింది.



తొమ్మిదిరోజులపాటు సాగే బతుకమ్మకు ప్రతిరోజు ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ అంటారు. మహా అమావాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెద్దల అమావాస్య అంటారు. ఈ రోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. తరువాత రోజు అటుకుల బతుకమ్మ, ఆ తర్వాత ముద్దపప్పు బతుకమ్మ, నానిన బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ ఇలా తొమ్మిది రోజు ఒక్కోరోజు ఒక్కో పేరుతో బతుకమ్మకు నైవేద్యం చేస్తారు. తొమ్మిదోరోజు సద్దుల బతుకమ్మ అంటారు. ఆశ్వయుజ అష్టమినాడు జరిపే బతుకమ్మ పండుగ అదే రోజు దుర్గాష్టమి కూడా జరుపుతారు. ఈ రోజు అయిదురకాల నైవేద్యాలు పెడతారు. తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు. ఈ పండుగ రోజుల్లో ఆడపడుచులు అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూలపండుగ జరుపుకుంటారు. చివరిరోజు చేసే సద్దుల బతుకమ్మ పండుగ అత్యంత మనోహరంగా ఉంటుంది. ఆ రోజు తంగేడు, గునుగు పూలను భారీగా తెచ్చి ఇంటిల్లిపాది కూర్చుని ఆ పూలతో బతుకమ్మను తయారుచేస్తారు. ఇందులో గునుగుపూలు, తంగేడు పూలు ముఖ్యభూమికను పోషిస్తాయి. ఈ పూలను ఒక పళ్లెంలో వలయాకారంగా, రంగులు మార్చుకుంటూ పేరుస్తారు. ముందుగా తంగేడు ఆకులు, పూలు పళ్లెంలో పేర్చుతారు. ఆపై తంగేడు పూలతో కట్టలుగా కట్టిన కట్టలను పేర్చుతారు. మధ్య మధ్యలో ఇతర రకాల పూలను ఉపయోగిస్తారు. ఈ అమరిక ఎంత పెద్దదిగా ఉంటే అంత అందంగా ఉంటుంది. తెల్లని గునుగుపూలను



రంగులతో అద్ది పెడతారు. పేర్చడం అయ్యాక పసుపుతో చేసిన గౌరిని పెడతారు. ఇలా పేర్చిన బతుకమ్మను ఇంట్లో పూజామందిరంలో పెట్టి దీపం, ధూపంతో అలంకరిస్తారు. సాయంకాలం అందరూ తమ తమ బతుకమ్మలతో ఒకచోట చేరి వాటిని మధ్యలో పెట్టి చుట్టూ తిరుగుతూ పాటలతో గౌరీదేవిని కీర్తిస్తారు. ఆ తరువాత నీళ్లలో నిమజ్జనం చేసి పళ్లెంలో తెచ్చిన నీటితో వాయనాలు ఇచ్చిపుచ్చుకుంటారు. నైవేద్యాలను ఒకరికొకరు ఇచ్చుకుని ఇళ్లకు చేరుతారు.

**– బి.మీనాక్షి**

**బతుకమ్మను ఆడేటటువంటి తొమ్మిది రోజులు తొమ్మిది రకాల నైవేద్యాలను సమర్పిస్తారు.**

**1వ రోజు** – నువ్వులు, బయ్యపిండి, చక్కెర, మొక్కజొన్న (ఎంగలిపూల బతుకమ్మ)పండిని కలిపి సత్తుపిండిని నివేదిస్తారు.

**2వరోజు** - నానబియ్యం, బెల్లం, అటుకులు (అటుకుల బతుకమ్మ)

**3రోజు** - శనగపప్పు, బెల్లం, పాలు (ముద్దపప్పు బతుకమ్మ)

**4వరోజు** - నానబియ్యంలో బెల్లం, పాలు కలుపుతారు (నానబియ్య బతుకమ్మ)

**5వ రోజు** – అట్లు (అట్ల బతుకమ్మ )

**6వ రోజు**– అలిగిన బతుకమ్మగాం ఆడరు.

**7వ రోజు** – సకినాల పండిని వేపకాయ పరిమాణంలో చేసి నూనెలో వేయిస్తారు.(వేపకాయ బతుకమ్మ)

**8వ రోజు** – బెల్ల దంచి, నువ్వులు, వెన్న కలుపు తారు, వాటి ముద్దలు చేస్తారు (వెన్నముద్దల బతుకమ్మ)

**9వ రోజు** – దద్దొజనం, చింతపండు పులహోర, నిమ్మకాలో చేసిన పులిహోర, పల్లీలు, నువ్వులా కొబ్బరి, పుట్నాలను పొడి చేసి అన్నంలో కలుపుతారు. (సద్దుల బతుకమ్మ)

ఇవేకాకుండా మలిద ముద్దలను కూడా చేస్తారు. బియ్యం పిండిలో గాని, సజ్జలపిండితోగాని పంచదార లేదా బెల్లం కలిపి రొట్టెలు చేస్తారు. ఇలాంటి వాటితోపాటు పెరుగతోసద్దిచేసి అయిదు లేదా 9 రకాల సద్దులను (నైవేద్యాలను) నివేదన చేస్తారు.

## నూడుల్స్ సూప్



కావలసినవి : నూడుల్స్– 150 గ్రాములు, తరిగిన ఉల్లిపాయలు–పావు కప్పు, బీన్స్–ఐదారు, క్యారెట్–ఒకటి, క్యాబేజీ తురుము–పావు కప్పు, స్ప్రింగ్ ఆనియన్స్–రెండు (గార్నిష్ కోసం), కొత్తిమీర–ఒక కట్ట, స్వీట్ చిల్లీసాస్–మూడు టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి రెబ్బలు–రెండు, సోయాసాస్–రెండు టీస్పూన్లు, నూనె–రెండు టీస్పూన్లు, జీలకర్ర పొడి–అర టీస్పూన్, గరం మసాలా–పావు టీస్పూన్, ఉప్పు–రుచికి తగినంత, కూర గాయల రసం– నాలుగు కప్పులు.

**తయారీ విధానం :** ముందుగా నూడుల్స్‌ని ఉడికించి పక్కన పెట్టుకోవాలి. బీన్స్, క్యారెట్, కొత్తిమీరను తరిగి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై వెడల్పాటి పాన్ పెట్టి నూనెవేసి వేడి అయ్యాక తరిగిన ఉల్లిపాయలు, దంచిన వెల్లుల్లి వేసి వేయించాలి. ఉల్లిపాయలు వేగిన తరువాత కట్‌చేసి పెట్టుకున్న బీన్స్, క్యారెట్, క్యాబేజీ తురుము వేసి తగినంత ఉప్పువేసి కలుపుకోవాలి. కాసేపు ఉడికిన తరువాత గరంమసాల, స్వీట్ చిల్లీసాస్, సోయా సాస్ వేసి కలియబెట్టుకోవాలి. ఇప్పుడు కూరగాయల రసం పోయాలి, చిన్నమంటపై ఐదు నిమిషాలు మరిగించాలి. అవసరమైతే కొన్ని నీళ్లు కలుపుకోవచ్చు. తరువాత తరిగిన కొత్తిమీర వేసి మరో ఐదు నిమిషాలు మరిగించాలి. చివరగా నూడుల్స్ వేసి, జీలకర పొడి వేసి కలియబెట్టుకోవలి. చిన్న మంటపై రెండు, మూడు నిమిషాలు ఉంచి దింపు కోవాలి. స్ప్రింగ్ ఆనియన్స్‌తో గార్నిష్ చేసుకుని సర్వ్ చేసుకోవాలి. ❑

## చెడు కొవ్వును కరిగించేందుకు ..

**ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఉదయం వెళ్తే సాయంత్రం వరకు ఆఫీసులో కుస్తీ పడుతూ పని భారంతో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. ఈ తీరిక లేని జీవితంలో సమయానికి తినక పోవడం, జంక్ ఫుడ్ తినడం లాంటివి చేస్తున్నారు. ఫలితంగా నేటి యువతలో చాలా మంది స్థూలకాయులుగా మారుతున్నారు. మళ్లీ ఆ చెడు కొవ్వును కరిగించేందుకు జిమ్‌లో ఆప సోపాలు పడుతున్నారు. అవును ఇది నిజమే.. తగ్గేందుకు కొన్ని చిట్కాలు..**

▸ **రోజూ వ్యాయామం చేయాలి :** వ్యాయామానికి ఒక్కరోజు కూడా విరామం ఇవ్వకూడదు. ఎందుకంటే చెమట చిందిస్తేనే మీరనుకున్నది సాధించగలరు. క్రమశిక్షణగా జిమ్‌కు వెళ్తూ కసరత్తులు చేయడం ద్వారా క్రమంగా బరువు తగ్గుతారు. మీ మనసులో ఫిట్ నెస్ అనేది ముందు వరుసలో ఉండాలి.

▸ **వారానికి సరిపడా డైట్ ఛార్ట్ పెట్టుకోండి :** సరైన సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలి. పోషకాలుండే ఆహార మేంటో పక్కాగా వారానికి సరిపడా ఛార్జ్‌ను తయారు చేసుకోవాలి. అందుకు సరిపడా ముడి సురుకులను వారానికి సరిపడా తెచ్చుకుంటే మంచిది.



▸ **కోరికలను నియంత్రించు కోండి :** ఆకలిని పూర్తిగా నియంత్రించు కోమని చెప్పం. మీ కిష్టమైన జంక్ ఫుడ్, కొలెస్ట్రాల్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను తినే సమయంలో కొంచెం కోరికలు కంట్రోల్ చేసుకోండి. అన్నిసార్లూ అవే తినే బదులు కొన్నిసార్లు తింటే చాలు అని అనుకొని మిమ్మల్ని మీరు స్థిమితపరచు కోండి.

▸ **మీకు మీరు బహుమతి ఇచ్చుకోండి :** మీరు ఏదైనా కోరుకుంటే దాన్ని మీకు మీరు బహుమతిగా ఇచ్చుకోండి. మీకు నచ్చిన దుస్తులు లేదా ఎక్స్ బాక్స్ మిషన్ను కొనుక్కోండి. అయితే ఈ విధంగా ఎప్పుడు చేయాలంటే మీ శరీరంలో బరువు తగ్గినట్లు మీకు అనిపించిన పుడు మాత్రమే చేయండి. అప్పుడే మీకు ప్రేరణ కలుగుతుంది.

**రాత్రి త్వరగా తినండి:** ఎంతో మంది నిపుణులు మొదటగా చెప్పేది రాత్రుళ్ల త్వరగా తినమని. అంతేకాకుండా త్వరగా నిద్రించాలని కూడా చెబుతారు. అవును డిన్నర్‌ను త్వరగా పూర్తిచేస్తే జీర్ణం త్వరగా అవుతుంది. అంతేకాకుండా రాత్రుళ్ల మంచి నిద్రకూడా పడుతుంది.

▸ **ఉదయాన్నే ఇలా చేయండి :** ఉదయాన్నే చేయాల్సిన మొదటి పని వేడి నీటిలో నిమ్మరసం కలిపి ఆ ద్రావణాన్ని తాగడం అలవర్చుకోండి ఇది జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే కాఫీకి దూరంగా ఉంటే మంచిది. ❑

## దీంతో చర్మం తేమగా..



వయసు పెరుగుతున్న కొద్దీ ముఖంపై ముడతలు, గీతలు ఏర్పడి ముఖం కళ తప్పుతుంది. అలా జరగకుండా ఉండా లంటే రోజూ ఫేస్ సీరమ్ రాసుకోవాలి. అలా చేస్తే చర్మం కాంతిమంతంగా తయారవు తుంది. సరిపోయేంత నిద్ర లేనప్పుడు ముఖం డల్‌గా, అలసి పోయినట్టు కనిపిస్తుంది. అప్పుడు ఫేస్ సీరమ్ (మాయిశ్చరైజర్ కన్నా తేలికగా ఉండే జెల్ లేదా లిక్విడ్) రాసుకుంటే ముఖం కాంతిమంతంగా మారుతుంది. ఫేస్ సీరమ్ చర్మం లోపలి కణాల్లోకి వెళ్లి, చర్మానికి మృదుత్వాన్ని ఇస్తుంది. దీనిలోని రెటినాల్, కాపర్ పెప్టైడ్ ముఖం మీది ముడతలను తగ్గించి, చర్మాన్ని యవ్వనం ఉట్టిపడేలా మారుస్తాయి. ఫేస్ సీరమ్ ప్రధాన ఉపయోగాల్లో ఒకటి చర్మాన్ని తేమగా ఉంచడం. దీనిలోని హాయిలురోనిక్ యాసిడ్ చర్మానికి తేమను అందిస్తుంది. ❑

## నవరాత్రికి ఉపవాసం ..

దేశవ్యాప్తంగా రేపటి నుంచి శరన్నవరాత్రులు ప్రారంభం అవుతాయి. ఈ నేపథ్యంలో ఉపవాసాలు ఉండేవారికి కొన్ని చిట్కాలు. భారతదేశపు అతిపెద్ద పండుగలలో విజయదశమి ఒకటి. విభిన్న ఆచారాలు, సంప్రదాయాలకు నిలయమై భారత్‌లో విజయదశమిని ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పిలిచినా.. నవరాత్రి ప్రత్యేకత మాత్రం చెక్కు చెదరనిది. **ఉపవాసాలు చేయచున్న వారికి కొన్ని సూచనలు:**



ఉపవాసం చేయు నేపథ్యంలో రోగ నిరోధక శక్తిని కాపాడుకోవడం అత్యంత ఆవశ్యకం. అయితే ఉపవాసాలు దగ్గర పడుతుంటంతో ఎలాంటి ఆహారం తీసుకోవాలి.. ఉపవాసాలప్పుడు ఏం తినాలనేదానిపై కచ్చితంగా దృష్టి సారించాలి. తొమ్మిది రోజులపాటు ఆహారం ఏమి తీసుకోకుండా నిష్టగా ఉపవాసం ఉండి.. తర్వాత ఆహారం తీసుకుంటే దానికి మన శరీరం ఎలా సహకరిస్తుందనేది సందేహమే. అయితే కొత్తగా ఉపవాసం చేసేవాల్లు కొన్ని జాగ్రత్తలు తీసుకుని దేవి నవరాత్రులను నిష్టగా పాటించొచ్చు.

▸ కఠినంగా ఉండే ఉపవాసాలు చేయకపోవడమే మంచిది. అంటే కొంతమంది నీల్లుకూడా ముట్టుకోకుండా వ్రతం చేస్తారు. అయితే కొత్తగా చేసే వాళ్లు అలా చేయడం మంచిది కాదు. ఈ సమయంలో దానిని చేయకపోవడమే ఉత్తమం. ఈ. రోగనిరోదక శక్తిని కాపాడుకోవడం ఎంతో అవసరం. అందుకే మన బాడీని డీ హైడ్రేడ్ కాకుండా చూసుకోవాలి. ▸ పొడి గింజలు పోషక విలువలున్న ఆహారం. అవి మన బాడీకి ఎంతో శక్తినిస్తాయి. ఉపవాసం సమయంలో వీటిని తినొచ్చు. రోజూవారి **మీరు తీసుకునే ఆహారంలో..** బాదం, వాల్నట్, ఎండు ద్రాక్ష వంటివి ఉండేలా చూసుకోండి. ▸ వ్రతం చేసే సమయంలో కుట్టు కేరళ, తమిళనాడులో ఫేమస్ వంటకం) సాయిదానాతో చేసిన పదార్థాలను తీసుకోండి. అందులో ఉండే హై క్యాలరీలు మీకు ఆకలి కాకుండా నిలువరిస్తాయి. ▸ ఆకలేస్తుందేమోననే భయంతో అంతా ఒకేసారి తినేయొద్దు. తక్కువ పరిమాణంలో ఎక్కువ సార్లు తినేలా చూసుకోవడం ఉత్తమం.

▸ సహజ పానీయాలు తీసుకోండి. మజ్జిగ, లస్సీ, షెర్బత్ లేదా పండ్ల రసాల వంటివి తీసుకుంటే బాడీ డీ హైడ్రేట్ కాకుండా ఉంటుంది. అంతే గాక వరీరానికి అవసరమయ్యే వక్తి కూడా అందుతుంది. ❑



## జుట్టుకీ, చర్మానికీ, గ్లిజరిన్ !

.వర్షా కాలం లో చర్మ పొడిబారడం, జుట్టు మెరుపును కోల్పోవడం చూస్తుం టాం. ఫలితమే.. యాక్నే, అలర్జీ, ఇన్ఫెక్షన్లు, వీటికి గ్లిజరిన్‌తో పరిష్కారం చెప్పేయొచ్చు..



▸ ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టికి రెండు టేబుల్ స్పూన్ల రోజ్‌వాటర్, అర స్పూను గ్లిజరిన్ కలిపి ముఖానికి పట్టించాలి. 15 నిమిషాల తర్వాత కడిగేయాలి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడంతోపాటు మెరిపిస్తుంది.

▸ అరటిపండు గుజ్జులో స్పూన్ అలొవెరా గుజ్జు, అరచెంచా గ్లిజరిన్, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరిపాలు కలిపి తలకు పట్టించాలి. ఇరవై నిమిషాల తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో కడిగేస్తే సరి. జుట్టును కుదుళ్ల నుంచి చివరి వరకూ తేమనందించి ఆరోగ్యంగా ఉంచుతుంది.

▸ రోజ్‌వాటర్, కొబ్బరినూనె అరకప్పు చొప్పున, అలోవీరా గుజ్జు, బాదం నూనెలను పావు కప్పు చొప్పున తీసుకుని, వీటికి ఒక టేబుల్ స్పూన్ చొప్పున గ్లిజరిన్, ఇ విటమిన్ ఆయిల్ చేరక్చి బాగా కలపాలి. దీన్ని రోజూ రాత్రిపూట మాయిశ్చరైజర్‌గా రాసుకుని చూడండి. చర్మానికి తేమను అందిం చడంతోపాటు యౌవ్వనంగా కనిపించేలానూ చేస్తుంది. ❑

## పిల్లల్లో రేచీకటి

ఆరోగ్య భాగ్యం



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

**అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 30%** మంది పిల్లలు రేచీకటితో బాధపడుతున్నారు. ఇది విటమిన్ 'ఎ' లోపం వల్ల వస్తుంది. దీన్నే నైట్ బ్లైండ్‌నెస్, నిక్టాలోపియా అని అంటారు. ఇండియాలో ప్రతి ముగ్గురిలో ఒకరు విటమిన్ 'ఎ' లోపంతో బాధపడుతున్నారు.

విటమిన్ 'ఎ' ని రెటినాల్ అంటారు. ఇది కంటి ఆరోగ్యానికి ఇమ్యూనిటీకి, మెటబాలిజమ్‌కి, కణాల వృద్ధికి, చర్మానికి, ఇన్ఫెక్షన్స్ రాకుండా కాపాడుతుంది. విటమిన్ 'ఎ' ఎక్కువగా లివర్, పాలు, గ్రుడ్లు, చేపనూనె, మాంసం, క్యారట్స్, గుమ్మడి, చిలగడ దుంపలు, మామిడి, క్యాబేజీ వంటి కూరగాయలు, పాలకూర సోయా, బచ్చలి వంటి ఆకుకూరలు, ఛీజ్, ఆరెంజ్ వంటి పండ్లలో ఉంటుంది.

**కారణాలు :** తల్లిపాలు త్రాగే పిల్లల్లో విటమిన్ 'ఎ' లోపం ఏర్పడుతుంది. అలాగే అన్నంలో కూడా విటమిన్ 'ఎ' తక్కువగా ఉండడం వల్ల ఊడా విటమిన్ లోపం వస్తుంది. పేదరికం వల్ల పోషకాహారలోపం ఏర్పడురతుంది. దగ్గరి దృష్టి లోపం (మయోపియా' ఉన్నవారిలో, సలియాక్ డిసీజ్, క్రోన్స్ డిసీజ్, గియార్డి యాసిస్, సిస్టిక్ ఫైబ్రోసిస్, లివర్ సిర్రోసిస్ వంటి వ్యాధులున్నప్పుడు, ప్రెగ్నెన్సీలో విటమిన్ 'ఎ' లోపం ఉన్నప్పుడు, రెటినైటిస్ పిగ్మెంటోసా, యుషర్స్ సిండ్రోమ్ వంటి జెనిటిక్ వ్యాధులున్నప్పుడు పుట్టుకతో విటమిన్ 'ఎ' లోపం వల్ల రేచీకటి వస్తుంది.



**ఇది రెండు రకాలు వస్తుంది.** మైల్డ్ రకం: ఆహారంలో విటమిన్ 'ఎ' లోపంచడం వల్ల వస్తుంది. విటమిన్ 'ఎ' ని ఆహారంలో తీసుకుంటే తగ్గిపోతుంది.

**తీవ్ర రకం :** జెనిటిక్ జీర్ణకోశ లోపాల వల్ల పుట్టుకతో కాని, పుట్టిన 5 సంవత్సరాల లోపు వస్తే ఆహారంతో పాటు మందులు, కంటి అద్దాలు, ఆపరేషన్ ద్వారా కొంత వరకు నయం చేయవచ్చు.

**వ్యాధి లక్షణాలు :** కండ్లు పొడారిపోయి ఏడ్చినా కన్నీళ్ళు రాకపోవడం, చూపు మసకగా ఉండడం, రాత్రిళ్ళు చూపు కన్పించకపోవడం, కంటిలో త్రికోణాకృతిలో గుండ్రటి తెల్లటి బీటాట్ మచ్చలు ఏర్పరడం, కార్నియల్ జిరోసిస్, కెరటోమలేషియా కళ్లను నిరంతరం రుద్దడం, కాంతికి ఎక్కువ సున్నితత్వాన్ని ప్రదర్శించడం, కళ్ళు ఎర్ర బడడం, నీరు కారడం, కనుగ్రుడ్డు అసాధారణ కదలికలు, జుట్టు రాలడం, ఎదుగుదల లోపం జుట్టుపొడిబారి ఉండడం, చర్మం పొడారిపోయి గుల్లలు గుల్లలుగా ఉండడం (జిరోప్తాల్మియా) దురదలు, గాయాలు త్వరగా మానకపోవడం, మొటిమలు వంటి గుల్లలు రావడం, గొంతు,ఛాతీ ఇన్ఫెక్షన్స్ తరుచురావడం, గ్యాస్ట్రో ఎంటిరైటిస్ వల్ల విరేచనాలు, అరుగుదల లోపం వంటి వ్యాధి లక్షణాలు కల్గుతాయి.

**రిస్క్ :** నెలలు నిండకుండా, బరువు తక్కువగా ఉన్న పిల్లలు, డయాబెటిస్, పుట్టుకతో లోపాలున్నవారిలో, దృష్టిలోపాలున్నవారిలో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** గొంతు శ్వాసకోశ, చర్మం వ్యాధులు, తరుచు ఇన్ఫెక్షన్స్ రావడం, విరేచనాలు, రోగ నిరోధక శక్తి తగ్గడం, అంధ్యతం, కార్నియల్ అల్సర్‌వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. ❑

# నేడే దాయాదుల సమరం



**అహ్మదాబాద్ నరేంద్రమోడీ స్టేడియంలో ఇండియా -పాకిస్థాన్ మ్యాచ్**

**మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభం**

**మ్యాచ్ వీక్షించనున్న కేంద్రహోం మంత్రి అమిత్‌షా, పలువురు ప్రముఖులు**

**అహ్మదాబాద్:** వన్డేప్రకంచకప్ 2023లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడేందుకు టీంఇండియా సిద్ధమైంది. ఈమేగా టోర్నిలో భాగంగా శనివారం అహ్మదాబాద్ వేదికగా భారత్ -పాకిస్థాన్ అమీ తుమీ తేల్చుకోనున్నాయి. మధ్నాహ్నం 2గంటలకు ప్రారంభమయ్యే మ్యూచ్‌కోసం నరేంద్రమోదీ స్టేడియంలో ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. మ్యాచ్ టికెట్లు ఇప్పటికే పూర్తిగా అమ్ముడు పోయాయి. దీంతో ఈహైవోల్టేజ్ మ్యాచ్‌కోసం అభిమానులు ఎంతో అతృతంగా ఎదురుచూస్తు న్నారు. ఇప్పటికే అహ్మదాబాద్ చేరుకున్న ఇరు జట్లు తమ ప్రాక్టీసు ముమ్మరం చేశాయి. కాగా వన్డే వరల్డ్‌కప్ చరిత్రలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా భారత జట్టు పాకిస్థాన్ చేతిలో ఓటమి చెందలేదు. ప్రపంచకప్‌లో ఇప్పటివరకు ఇరుజట్లు 7సార్లు ముఖాముఖి తలపడగా టీంఇండియానే 7సార్లు విజయం సాధించింది. ఇప్పుడు ఎనిమిదోసారి కూడా పాకిస్తాన్‌ను చిత్తు చేయాలని భారతజట్టు వ్యూహాలు రచిస్తుంది.

**మ్యాచ్ తిలకించన్ను అమిత్‌షా ..పలువురు ప్రముఖులు**


శనివారం అహ్మదాబాద్ నరేంద్రమోడీ స్టేడియంలో జరిగే ఇండియా -పాకిస్థాన్ మ్యాచ్‌కు కేంద్రహోం శాఖ మంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. దీంతో స్టేడియం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మ్యాచ్ ఆరంభానికి ముందు జరిగే వేడుకలకు తన కుటుంబసభ్యులతో కలిసి హాజరవుతారని తెలుస్తుంది. అలాగే అమిత్‌షా కొడుకు జైషా కూడా బిసిసిఐ కార్యదర్శి హోదాలో ఇందులో పాల్గొంటారు. మ్యాచ్ ప్రారంభం సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో సూపర్‌స్టార్ రజినీకాంత్, అమితాబచ్చన్, బ్యాటింగ్ లెజెండ్ సచిన్ టెండుల్కర్‌లు పాల్గొనున్నారు.



# న్యూజిలాండ్ హాట్రిక్ విజయం

## బంగ్లాదేశ్‌పై 8 వికేట్ల తేడాతో గెలుపు

**చెన్నై:** వన్డేవరల్డ్‌కప్‌లో న్యూజిలాండ్ హ్యాట్రిక్ విజయం సాధించింది. ఆరంభ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌ను మట్టికరిపించిన కివీస్ ..రెండో మ్యాచ్‌లో నెదర్లాండ్‌ను చిత్తు చేసింది. తాజాగా బంగ్లాదేశ్‌తో శుక్రవారం నాటి మ్యాచ్‌లో 8వికేట్ల తేడాతో విజయభేరి మోగించింది. బంగ్లాదేశ్ విధించిన 246 పరుగుల లక్ష్యాన్ని రెండు వికెట్లు కోల్పోయి 42,5 ఓవర్లలో ఛేదించింది. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 245 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యచేధనలో కివీస్ బ్యాట్స్‌మెన్ మొదట్లోనే రవీంద్ర (9), నిరాశపరచగా, తర్వాత డెవాన్ కాన్వే (45) పర్వాలేదనిపించారు. ఇక కేన్ విలియమ్స్ (78), మిచెల్ (89) పరుగులతో కివీస్ విజయతీరాలకు చేర్చారు. బంగ్లా బౌలర్లు షకీబ్ అల్ హాసన్, ముస్తాఫిజుర్ రెహమాన్ తలా ఓవికెట్ తీశారు.



ఉప్పల్ స్టేడియం వద్ద నామినేషన్‌పత్రాలతో జగన్మోహన్‌రావు ప్యానెల్

## హెచ్‌సిఎ ఎన్నికల్లో జగన్మోహాన్‌రావు

# అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు

### మాజీ క్రికెట్ నోయల్ డేవిడ్ సహా వివాదరహితులతో ప్యానెల్

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) ఎన్నికల్లో అధ్యక్షుడిగా పోటీ చేసేందుకు అర్శనపల్లి జగన్మోహన్‌రావు, అతడి ప్యానెల్ సభ్యులు నామినేషన్ దాఖలుచేశారు. శుక్రవారం ఉదయం ఉప్పల్ స్టేడియంలో నామినేషన్లు సమర్పించిన అనంతరం జగన్మోహన్‌రావు తమప్యానెల్‌పేరును ప్రకటించారు. యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సిఎ ప్యానెల్‌నుంచి అధ్యక్షుడిగా జగన్మోహన్‌రావు, ఉపాధ్యక్షుడిగా పి.శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.హరినారాయణ, సహాయ కార్యదర్శిగా నోయల్‌డేవిస్ (మాజీక్రికెటర్), కోశాధికారిగా సి.జె.శ్రీనివాస్, కౌన్సిలర్‌గా అన్సర్‌ఖాన్ పోటీ చేస్తున్నారు.

**క్రికెట్ అభివృద్ధికోసం ..**

జాతీయ హ్యాండ్‌బాల్ సంఘంలో గ్రూపురాజకీయాలకు, అక్రమాలు, అవినీతికి స్వస్తి చెప్పి తన నాయకత్వ లక్షణాలతో ఆక్రీడావృద్ధికి కృషి చేసిన జగన్మోహన్‌రావు ఇప్పుడు క్రికెట్ పురోగతి కోసం హెచ్‌ఎసిఏ ఎన్నికల సంగ్రామంలో బరిలోకి దిగారు. వివాదాలు ,కోర్టు కేసులతో హెచ్‌సిఏ పరువు మసుకబారుతుండటంతో అసోసియేషన్‌ను గాడిన పెట్టేందుకు దేశ క్రీడారంగంలో ఇప్పటికే తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న జగన్మోహన్‌రావును బిఆర్‌ఎస్ ముఖ్యనేతలే బరిలో దింపినట్లు తెలుస్తుంది.

# ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు చోటు

## ఆమోదం తెలిపిన అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ

**న్యూఢిల్లీ :** ఎట్టకేలకు క్రికెట్‌ను ఒలింపిక్స్‌లో చూసే అవకాశం దక్కింది. అయితే వచ్చే ఏడాది (పారిస్) ఒలిపింక్స్‌లో కాకుండా ..లాస్ ఏంజెలెస్ వేదికగా జరగనున్న 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను కూడా చేరుస్తూ అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ(ఐఒసి), నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఆసియా క్రీడల్లో క్రికెట్ విజయవంతం కావడం..చాలా ఏళ్లుగా మెగా ఈవెంట్‌లోనూ ఈక్రీడను చేర్చాలనే డిమాండ్ల నేపథ్యంలో ఐవోసి కమిటీ తాజాగా దీనికి ఆమోద ముద్ర వేసింది.

ఐవోసి ఆమోద ముద్ర వేసిన నిర్ణయాలను ఒలింపిక్ ప్రోగ్రామ్ కమిషన్ (ఓపిసి) సమీక్షించి ఓటింగ్ ద్వారా అధికారికంగా క్రికెట్‌లో చేర్చుతుంది. ఇప్పటికే వరల్డ్‌కప్, ఆసియా కప్, దీంతో ఛాంపియన్స్‌ట్రోఫీ వంటి టోర్నిలను వీక్షించే అభిమానులకు ఒలింపిక్స్ రూపంలో మరో మెగా సంబరం ఆస్వాధించే అవకాశం కలిగినట్లవుతుంది. అయితే టీ20ఫార్మాట్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌తోపాటు బేస్‌బాల్, ఫ్లాగ్‌పుట్‌బాల్, లాక్రోసి, స్క్వాష్ క్రీడలకు కూడా చోటు కల్పించేందుకు ఆమోదం తెలిపినట్లు ఐవోసీ ట్వీట్ చేసింది.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.